Published from Ananthapuramu

PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANANTHAPURAMU

సంపుటి:04 | సంచిక:71 | బుధవారం | సెప్టెంబరు 23, 2026 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.04 | Issue No.71 | Wednesday | 23 September 2026 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# కృష్ణాజలాలతో కుప్పం ప్రాంతం

# సస్యశ్యామలం..!



- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- హంద్రీ-నీవా సుజల స్రవంతి నుండి కుప్పం బ్రాంచి కెనాల్‌కు చేరిన కృష్ణాజలాలకు జల హారతి
- కుప్పం నియోజకవర్గంలోని ప్రతి చెరువుకూ నీరందిస్తాం

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం:
కుప్పం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా హంద్రీ–నీవా సుజల స్రవంతి రెండో దశలో కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా కృష్ణాజలాలను మరింత విస్తృతంగా వినియోగించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హంద్రీ–నీవా కుప్పం బ్రాంచి కెనాల్‌కు కృష్ణాజలాలు చేరిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జల హారతి ఇచ్చి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

2 లో



# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు

- వీకెండ్ ఎకానమీ పెంచేలా చర్యలు చేపట్టాలి
- అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పట్టణాభివృద్ధి శాఖను తీర్చిదిద్దాలి
- పట్టణ స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రంలోని మున్సిపాల్టీలు-కార్పొరేషన్లలో రూ.11,359 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం
- కుప్పం నుంచి వర్చువల్ గా అభివృద్ధి పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి



ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం:-
పట్టణాలే అభివృద్ధి కేంద్రాలుగా మారుతున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా ప్రతినిధులు.. అధికారులు ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల రూపురేఖలు మార్చేలా రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు.

2 లో



# బంగాళాఖాతంలో వాయుగుండం

- విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష
- భారీ -అతి భారీ వర్షసూచన - ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రభావిత జిల్లాల్లో SDRF బృందాలు సిద్ధం
- అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు 112, 1070, 1800 425 0101

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-
పశ్చిమమధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలోని వాయుగుండం నేపథ్యంలో రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బంగాళాఖాతంలో నెలకొన్న పరిస్థితులను, వాయు గుండం కదలికలను ఆమె ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మత్స్యకారులు ఎట్టిపరిస్థితుల్లోనూ వేటకు వెళ్లరాదని, తమ బోట్లు, వలలను సురక్షిత ప్రాంతాల్లో జాగ్రత్త పరుచుకోవాలని కోరారు.విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వాయుగుండం తీవ్రతను హోంమంత్రికి వివరిస్తూ, ఇది ప్రస్తుతం గోపాల్‌పూర్ (ఒడిశా)కు 180 కిమీ, కళింగపట్నానికి 180 కిమీ, విశాఖపట్నానికి 270 కిమీ దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. ఈ వాయుగుండం రేపు రాత్రి లేదా ఎల్లుండి తెల్లవారుజాము సమయంలో విశాఖపట్నం - గోపాల్‌పూర్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. వాయుగుండం ప్రభావంతో రేపు, ఎల్లుండి కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత సూచించారు.

2లో



# ఎక్కడున్నా వదలను

- గురువులపైనే దాడిచేస్తారా కోపం ఉంటే తేల్చుకుందాం...రా...
- టీచర్ల జోలికొస్తే సహించేది లేదు!
- డేట్, టైమ్ ఫిక్స్ చేయి...డిఎస్సీతోపాటు ఎపిపిఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దాం నీతి,నిజాయితీలతో బతికిన కుటుంబం మాది...
- చంద్రబాబుపై ఒక్కటైనా నిరూపించగలిగారా?
- ప్రతిపక్షంలో ఉన్నపుడే భయపడలేదు... ఇప్పుడు భయపడతామా జగన్?!
- రాప్తాడు నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,రాప్తాడు:
శాప్ కార్యాలయం వద్ద విద్యనేర్పే గురువులపై గొడ్డలిపార్టీ రౌడీమూకలు విచక్షణారహితంగా గుడ్లతో దాడిచే శారు. ఈ దాడిలో పాల్గొన్న రౌడీ బ్యాచ్ లో ఏ ఒక్కరినీ వదలిపెట్టం. ఎపిలోనే కాదు, అండమాన్ లో ఉన్నా, ఆస్ట్రేలి యా వెళ్లినా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ స్పష్టం చేశారు. రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమన్వయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ టెన్త్ క్లాస్ తప్పాడు. అందువల్లే టీచర్లపై కక్ష పెంచుకున్నాడు. నిన్న ఉపాధ్యాయులపై రౌడీమూకలను ఉసిగొల్పాడు. ప్రతిపక్షంలో ఉన్నపుడే మేం భయపడలేదు, ఇప్పుడు భయపడతామా? నీతి, నిజాయితీగా బతికిన కుటుంబం మాది. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53రోజులు జైలులో పెట్టారు, ఒక్కటైనా నిరూపించ గలిగారా? ఆయనపై పెట్టిన ఒక్క కేసుకూడా నిలబడలేదు. నాపై కోపం ఉంటే నేరుగా రా... టైమ్, డేట్ ఫిక్స్ చెయ్యి, తేల్చుకుందాం. కల్తీ మద్యం, ఎపిపిఎస్సీపై కూడా చర్చిద్దాం. నాపై కోపం ఉంటే నాతో తేల్చుకో. అంతేగానీ ఉపాధ్యాయుల జోలికొస్తే సహించేది లేదని లోకేష్ హెచ్చరించారు.

**అబద్దానికి ప్యాంటు,షర్టు వేస్తే జగన్!**

అబద్దానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్. నిజం చెబితే తల వెయ్యి ఒక్కలు అవుతుందని ఆయనకు శాపం ఉంది. అందుకే ఎప్పుడూ నిజాలు మాట్లాడదు. అయిదేళ్లు ఒక్క డిఎస్సీ ప్రకటించలేదు, ఒక్క జాబ్ క్యాలెండర్ లేదు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చి ఏ ఒక్క హామీని జగన్ నెరవేర్చలేదు. బాబు గారు తొలి సంతకం డిఎస్సీ పైనే చేశారు. దానిని ముందుకు సాగనీయకుండా చేసేం దుకు వైసిపి నాయకులు 300 కేసులు వేశారు. ఎక్కడా కోర్టు తప్పుపట్టలేదు. 150రోజుల్లో 16వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. వారం దరికీ అమరావతిలో అపాయింట్ మెంట్ లెటర్ ఇచ్చాం. ఏడాది తర్వాత ఇప్పుడు వచ్చి అవినీతి జరిగింది అంటున్నారు.

మిగతా 2లో

# కళాకారులు, సాంకేతిక నిపుణుల ప్రతిభకు నంది అవార్డులు

- తెలుగు సినీ, టీవీ రంగానికి నంది అవార్డుల పునరుద్ధరణ
- డిసెంబర్‌లోగా నంది అవార్డుల ప్రదానం
- సినీ, టెలివిజన్ రంగానికి గౌరవం.. నంది అవార్డుల ప్రకటన
- నంది అవార్డులపై ఎఫ్‌డీసీ చైర్మన్ పి. భరత్ భూషణ్ కీలక ప్రకటన

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పి. భరత్ భూషణ్, ఎండీ కె. విశ్వనాథన్ లు నంది అవార్డులకు సంబం ధించిన అంశాలపై సంయుక్తంగా పాత్రికేయుల సమావేశాన్ని శనివారం విజయవాడ లోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లోని ఎన్‌టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ మొదటి అంతస్తులోని ఏపీఎస్‌ఆర్టీసీ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పి. భరత్ భూషణ్ మాట్లాడుతూ... గతంలో ప్రకటించిన 2012 నుంచి 2016 వరకు నంది ఫిల్మ్ మరియు టీవీ అవార్డులను అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ముఖ్య మంత్రి చంద్ర బాబు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టేందుకు చర్యలు చేపడుతోందన్నారు. అదే విధంగా 2017 నుంచి 2024 వరకు సంవత్సరానికి 4 అవార్డుల చొప్పున (2 ప్రొడక్షన్, 2 స్పెషల్ జ్యూరీ) ఫిల్మ్ అండ్ టీవీ అవార్డులను అందించేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. 2025 సంవత్సరానికి నంది ఫిల్మ్ మరియు టీవీ అవార్డులను కూడా అందించనున్నట్లు నిర్ణయించారన్నారు. నంది ఫిల్మ్ మరియు జాతీయ చలనచిత్ర (నేషనల్ ఫిల్మ్) అవా ర్డులను అమరావతి లేదా విజయవాడ వేదికగా అందించాలని నిర్ణయించారన్నారు. నంది టీవీ అవార్డులను తిరుపతి వేదికగా అందించాలని నిర్ణయించారన్నారు. ఈ అవార్డులన్నింటినీ డిసెంబర్ 2026 లోగా అందించాలని ప్రభు త్వం నిర్ణయించిందన్నారు.



# పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ



- నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న పవన్
- చేబ్రోలులోని శ్రీ సీతారామ స్వామి వారిని దర్శించుకున్న పవన్ కల్యాణ్
- కొత్తగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను పరిశీలించిన పవన్

నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ
కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండేవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్‌ఆర్ బీహెచ్‌ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. పిఠాపురం పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ.34 కోట్లతో దేవాలయాల పునరుద్ధరణ, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులు పవన్ కల్యాణ్‌కు నాగలిని కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాభూమి

బుధవారం ,సెప్టెంబరు 23, 2026

2


# సంపాదకీయం

## జనాభా తక్కువ.. స్టేడియం సీట్లు ఎక్కువ!





### ఇండియా వర్సెస్ జపాన్ మ్యాచ్ వేళ మైండ్ బ్లోయింగ్ ఫ్యాక్ట్!

క్రికెట్ అంటే భారత్‌లో కేవలం ఒక ఆట మాత్రమే కాదు.. అదొక పండుగ.. ఒక ఆరాధన. మన దేశంలో క్రికెట్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీమిండి యా ఏ దేశంలో పర్యటించినా లేదా ఏ జట్టుతో తలపడినా అక్కడి వాతావరణం క్రికెట్ మయంగా మారిపోతుంది. ప్రస్తుతం భారత్ , జపాన్ మధ్య జరుగుతున్న ఏకైక టీ20 మ్యాచ్ సందర్భంగా ఒక అత్యంత ఆసక్తికరమైన గణాంకం వెలుగులోకి వచ్చింది. ఇది వింటే ప్రతి భారతీయ క్రికెట్ అభిమాని ఆశ్చర్యపోవడమే కాకుండా గర్వపడటం ఖాయం. జపాన్‌లోని ఒక నగరంలోని మొత్తం జనాభా కంటే మన భారతదేశంలో ఉన్న ఒకే ఒక్క క్రికెట్ స్టేడియం సీటింగ్ సామర్థ్యమే చాలా ఎక్కువ కావడం ఇప్పుడు క్రీడా లోకంలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ ఆసక్తికరమైన పోలిక వెనుక ఉన్న అసలు వివరాల్లోకి వెళ్తే టీమిండియా, జపాన్ మధ్య ఏకైక టీ20 మ్యాచ్ జపాన్‌లోని టోచిగి ప్రిఫెక్చర్‌లో ఉన్న 'సానో' నగరంలోని సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతోంది. జపాన్‌లో క్రికెట్‌కు అంతగా ఆదరణ లేకపోయినప్పటికీ భారత జట్టు అక్కడ అడుగుపెట్టడంతో ఈ మ్యాచ్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలోనే మ్యాచ్ జరుగుతున్న సానో నగర జనాభా లెక్కలు బయటకు వచ్చాయి. తాజా గణాంకాల ప్రకారం సానో నగరం మొత్తం జనాభా కేవలం ఒక లక్షా పదకొండు వేల తొంబై ఏడు (1,11,097) మాత్రమే. అంటే ఆ నగరం నలుమూలలా నివసించే మనుషులందరినీ కలిపినా సుమారు 1.11 లక్షల మంది మాత్రమే ఉంటారు. ప్రకృతి అందాలకు, చారిత్రక ప్రాధాన్యతకు పేరుగాంచిన ఈ చిన్న నగరంలో క్రికెట్ సందడి కొత్త వాతావరణాన్ని తీసుకొచ్చింది.

అయితే ఈ నగర జనాభాను భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్‌లో ఉన్న నరేంద్ర మోదీ స్టేడియం సీటింగ్ సామర్థ్యంతో పోల్చినప్పుడు మైండ్ బ్లోయింగ్ నిజం బయటపడింది. ప్రపంచంలోనే అత్యంత పెద్ద క్రికెట్ మైదానంగా రికార్డులకెక్కిన నరేంద్ర మోదీ స్టేడియం కెపాసిటీ ఏకంగా ఒక లక్షా ముప్పై రెండు వేలు (1,32,000). అంటే సానో నగరం మొత్తం జనాభా ఎంత ఉందో, అంతకంటే చాలా ఎక్కువ మంది ప్రేక్షకులు ఒక్క నరేంద్ర మోదీ స్టేడియంలో కూర్చుని ఒకేసారి క్రికెట్ మ్యాచ్‌ను తిలకించవచ్చు. సానో నగరం నలుమూలలా ఉన్న పౌరులందరినీ తీసుకొచ్చి మోదీ స్టేడియంలో కూర్చోబెట్టినా కూడా ఇంకా ఇరవై వేల తొమ్మిది వందల మూడు (20,903) సీట్లు ఖాళీగానే ఉండిపోతాయి. శాతాల పరంగా లెక్కించి చూస్తే ఆ నగరం మొత్తం జనాభా కంటే ఈ ఒక్క స్టేడియం సామర్థ్యమే దాదాపు 18.8 శాతం అధికంగా ఉండటం విశేషం.ఒకవైపు కేవలం 1.11 లక్షల మంది నివసించే ఒక అందమైన జపాన్ నగరం మరొకవైపు ఒక్క మ్యాచ్ కోసమే 1.32 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వగల భారతీయ మైదానం. ఈ రెండు గణాంకాలను పక్కపక్కన పెట్టి చూస్తే భారతదేశంలో క్రికెట్ క్రీడకు ఉన్న అపారమైన ఆదరణ, ఇక్కడ అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఎంత భారీ స్థాయిలో ఉన్నాయో స్పష్టమవుతోంది. ప్రస్తుతం జపాన్‌లో క్రికెట్ ఇంకా ఎదుగుతున్న దశలోనే ఉన్నప్పటికీ భారత జట్టు పర్యటన అక్కడ క్రీడాభిమానులలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఏది ఏమైనప్పటికీ ఒక నగరం జనాభాను మించిపోయేలా మన దేశంలో ఒక క్రికెట్ స్టేడియం సామర్థ్యం ఉందనే ఈ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతూ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

## బంగాళాఖాతంలో వాయుగుండం

ముఖ్యంగా ఉత్తరాం ధ్ర ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండా లని, రానున్న మూడు రోజులు అత్యంత కీలకమైనందున ప్రభావిత జిల్లాల యంత్రాంగం హై అలెర్ట్‌లో ఉండాలని ఆదేశించారు. ముందస్తు సహాయక చర్యల కోసం ప్రభావిత జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్ (SDRF), ఎన్డీఆర్ఎఫ్(NDRF) బృందాలను సిద్ధంగా ఉంచాలని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.వాయుగుండం తీవ్రతపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపించాలని, విపత్తుల నిర్వహణ సంస్థ మరియు ఆర్‌టీజీఎస్ (RTGS) అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ టోల్ ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101 లను సంప్రదించాలని హోంమంత్రి అనిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పొంగిపొర్లుతున్న వాగులు, కాజ్‌వేల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించాలని ఆదేశించారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు చెట్లు, హోర్డింగ్‌లు, పాతబడిన ఇళ్ల వద్ద ఉండకూడదని హెచ్చరించారు.

# కృష్ణాజలాలతో కుప్పం ప్రాంతం సస్యశ్యామలం..!

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కృష్ణమ్మకు పసుపు కుంకుమ పూలు సరే సమర్పించి కొబ్బరి కాయకొట్టి కుప్పం ప్రాంతాన్ని సస్య శ్యామలం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. కుప్పం ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కృష్ణాజలాల రాకతో సాగు, తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడిందని ఆయన తెలిపారు. కుప్పం అభి వృద్ధిలో నీటి వనరుల పెంపునకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, నీరు అందుబా టులో ఉంటే వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతాయని సీఎం వివరించారు.గత ఏడాది కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా కృష్ణాజలాలను తీసుకువచ్చి 133 చెరువులను నింపగలిగామని, ఇప్పుడు నియోజకవర్గంలోని సాధ్యమైన ప్రతి చిన్న నీటివనరును కృష్ణాజలాలతో నింపి కుప్పాన్ని మరింత సస్యశ్యామ లం చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నట్లు ఆయన పేర్కొన్నారు. హంద్రీ-నీవా కుప్పం బ్రాంచి కెనాల్ పుంగనూరు బ్రాంచి కెనాల్‌లో 207.800 కిలోమీటర్ వద్ద ప్రారంభమై 131.200 కిలోమీటర్ల మేర కొనసాగుతూ కుప్పం సమీపంలోని పరమసముద్రం చెరువు వద్ద ముగుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎత్తిపోతలతో పాటు గురుత్వాకర్షణ ఆధారంగా పనిచేసే ఈ కాలువలో మూడు ఎత్తిపోతల కేంద్రాలు ఉన్నా యని, కాలువ ద్వారా నీటిని తరలించేందుకు 48 నీటి విడుదల మార్గాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.కుప్పం బ్రాంచి కెనాల్‌ను తొలుత పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చిన్న నీటిపారుదల చెరువులకు నీరందించడంతో పాటు 6,300 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించే విధంగా రూపొందించినట్లు సీఎం తెలిపారు. కాలువలోని ప్రారంభ భాగంలో 216 క్యూసెక్కులు, మూడో ఎత్తిపోతల కేంద్రం తర్వాత చివరి వరకు 161 క్యూసె క్కుల నీటిని తరలించే సామర్థ్యం ఉందన్నారు.2025-26 నీటి నియంత్రణ సంవత్సరంలో ఆగస్టు 21న పుంగనూరు బ్రాంచి కెనాల్ నుంచి కుప్పం బ్రాంచి కెనాల ్‌లోకి నీరు చేరిందని, ఆగస్టు 25న 131.200 కిలోమీటర్ల దూరంలోని పరమసముద్రం చెరువు వరకు కృష్ణాజలాలు చేరాయని ముఖ్యమంత్రి తెలిపారు. గత వాటర్ సీజన్‌లో లక్ష్యంగా నిర్దేశించిన 110 చెరువులకు మించి 133 చెరువులను పూర్తిగా నింపి 759.21 మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని అందించామని, దీనివల్ల 6,965 ఎకరాల ఆయకట్టు ప్రయోజనం పొందిందని వివరించా రు. మరో 29 చిన్న నీటిపారుదల చెరువులకు 46.15 మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని పాక్షికంగా అందించినట్లు తెలిపారు.చెరువులు నిండడంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా మెరుగుపడిందని, దాని ఫలితంగా సాగు కార్యకలాపాలు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలోని రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు గ్రామాల తాగునీటి అవసరాలను కూడా తీర్చేలా హంద్రీ-నీవా నీటిని సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.కుప్పం నియోజకవర్గంలోని సాధ్యమైన అన్ని చిన్న నీటిపారుదల చెరువు లను కుప్పం బ్రాంచి కెనాల్ నీటితో నిం పాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు కుప్పం, శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం నాలుగు మండలాల్లో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో సర్వే పూర్తయిందని, కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక కూడా సిద్ధమైందని వివరించారు. మొత్తం రూ.439. 6 40 కోట్ల అంచనా వ్యయంతో రూపొం దించిన ఈ ప్రణాళిక ద్వారా నాలుగు మండలాల్లో 418 చిన్న నీటిపారుదల చెరువులకు కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా నీటిని దించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గుడుపల్లె మండలంలో 96 చెరువులకు రూ.207.140 కోట్లతో నీరందించే పనులతో పాటు పారిశ్రామిక ప్రాంత అవసరాల కోసం 200 మిలియన్ క్యూబిక్ అడుగుల నిల్వ సామర్థ్యం తో కలివానక రిజర్వాయర్‌ను ప్రతిపాదించినట్లు చెప్పారు.రామకుప్పం మండలంలో 128 చెరువులకు రూ.101. 830 కోట్లతో, శాంతిపురం మండలంలో 87 చెరువులకు రూ.78 కోట్లతో, కుప్పం మండలంలో 107 చెరువులకు రూ.63.570 కోట్లతో నీరందించే లా ప్రణాళిక రూపొందించినట్లు ముఖ్య మంత్రి వివరిం చారు.కుప్పం నియోజకవర్గాన్ని కేవలం ఒక నియోజకవర్గంగా కాకుం డా సమగ్రంగా అభివృద్ధి చెందిన ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయం, పరిశ్ర మలు, మౌలిక వసతులు, ఉపాధి అవకా శాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తూ కుప్పాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్న ట్లు ఆయన పేర్కొన్నారు. కృష్ణాజలాలు కుప్పం నేలను తడపడం ద్వారా రైతులకు భరోసా, గ్రామాలకు తాగునీటి భద్రత, భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని సీఎం అన్నారు.ఈ సందర్భంగా గుండిశెట్టిపల్లె కేబిసి వద్దా పండుగ వాతావ రణం సంతరించుకుంది. కృష్ణమ్మకు జలహా రతి ఇచ్చే కార్యక్రమాన్ని తిలకించేందుకు కుప్పం నియోజకవర్గ ప్రజలు, రథులు, మహి ళలు అశేషంగా తరలివచ్చారు. గ్రామీణ సాంస్కృతిక కార్యక్రమాలతో.. ఆ ప్రాంతం లో ఉత్సవ వాతావరణం నెలకొంది. ఆఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు, శాసనమండలి సభ్యులు డా. కంచర్ల శ్రీకాంత్, డా. వి.ఎం. థామస్, చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, శాసనమండలి సభ్యులు కృష్ణ రాఘవ జయేంద్ర భరత్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డా. సిసానిపాయి సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జి. శ్రీనివాసులు, కుప్పం మున్సిపల్ చైర్మన్ వి. పిళ్లారాత్, కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.అలాగే చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తిరుభూషణ్‌కుమార్, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, జలవనరుల శాఖ సీఈ ఎం.ఎల్.ఎస్. వీరప్రసాద్, ఎస్.సి. విఠల్ ప్రసాద్, ఎస్.సి. మురళీకుమార్ లతో పాటు ఇతర అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇంత భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించామన్నారు. రెండేళ్లుగా సంక్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాలు ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్లుగా మారేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పట్టణాల్లో లివబిలిటీ మెరుగు పడటంతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అభివృద్ధి చేయాలని చెప్పారు. పట్టణాల్లో వీకెండ్ ఎకానమీ విపరీతంగా పెరుగుతుందని సీఎం వివరించారు. ప్రజలు తమకు వచ్చే ఆదాయంలో 61 శాతం డబ్బును వారాంతాల్లో ఖర్చు పెడుతున్నారని... అలాగే రవాణా నిమిత్తం 71 శాతం ఖర్చు పెడుతున్నారని వెల్లడించారు. దీనిపై అధికారులు.. ప్రజా ప్రతినిధులు మరింత అధ్యయనం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా వారాంతా ల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గృహవసతి, రవాణా వంటి అవసరాలపై పట్టణ ప్రజలు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న నేపథ్యంలో టిడ్కో ఇళ్లతో పాటు స్త్రీశక్తి వంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-అర్బన్ డెవలప్మెంట్ విభాగం... అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

### టిడ్కో గృహాలు... ఇంటింటికి తాగు నీరు

2027 నాటికి రాష్ట్రంలోని టిడ్కో గృహాల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని సీఎం ప్రక టించారు. విశాఖ నగరంలో 28,500 కుటుంబాలకు ఇప్పటికే ఇళ్ల పట్టాలు ఇచ్చామని, అభ్యంతరాలు లేని ప్రాంతాల్లో మరిన్ని పట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు 24 గంటలూ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్‌ను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. భవన నిర్మాణ అనుమతులను వేగంగా మంజూరు చేస్తున్నామని, పట్టణాభివృద్ధిలో పలు సంస్కరణలు చేపట్టామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాల ద్వారా పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 143 లక్షల టన్నుల చెత్తను తొలగించామని, ప్రస్తుతం రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో నాలుగు ప్లాంట్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ఘన వ్యర్థాలను రీసైక్లింగ్ విధానంలో శాస్త్రీయంగా నిర్వహిస్తూ మున్సిపాలిటీల్లో మురుగునీరు, చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

### పట్టణ స్థానిక సంస్థలపై ఆర్థిక భారం లేకుండా హైబ్రిడ్ యాన్యుటీ పద్ధతుల్లో అభివృద్ధి పనులు

ప్రస్తుతం ప్రారంభించిన పనులతో కలిపి పట్టణ ప్రాంతాల్లో రూ.50 వేల కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఇవన్నీ పూర్తయితే రాష్ట్ర పట్టణ ప్రాంతాల దశ, దిశ మారుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.22,330 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని, మరో ఆరు నెలల్లో రూ.17 వేల కోట్ల పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో తొలిసారిగా పట్టణాభివృద్ధి పనులు చేపడుతున్నామని సీఎం తెలిపారు. పట్టణ స్థానిక సంస్థలపై ఆర్థిక భారం పడకుండా ఈ విధానంలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. 123 మున్సిపాలిటీల పరిధిలో రూ.7,469 కోట్లతో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.3,890 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా రూ.4,656 కోట్లతో రహదారులు, రూ.88 కోట్లతో సెంట్రల్ మీడియన్లు, రూ.247 కోట్లతో వీధి దీపాలు, రూ.509 కోట్లతో పార్కుల అభివృద్ధి చేపట్టనున్నారు. మొత్తం సుమారు 2,165 కిలోమీటర్ల రహదారులు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజీ పనులు చేపట్టనున్నారు. 2047 నాటికి ప్రతి మున్సిపాలిటీని స్వర్ణ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుంచి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొనగా... కుప్పంలో జరిగిన కార్యక్రమంలో పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టణ స్థానిక సంస్థలకు చెందిన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎక్కడున్నా వదలను

### స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం గెలవాలి

గత సార్వత్రిక ఎన్నికల్లో 94శాతం సీట్లతో ఘనవిజయం సాధించాం. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో నూటికి నూరుశాతం గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలదే. వచ్చేనెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కేడర్ సిద్ధంకావాలి. రెండున్నరేళ్ల తర్వాత ప్రజల వద్దకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలపై ప్రజల్లో చైతన్యం తేవాలి. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైంది. చిన్నచిన్న విభేదా లను పక్కన పట్టి ముందుకెళదాం. విజ యం కోసం కలసికట్టుగా ముందుకు సాగుదాం. అన్నిస్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలిపించేందుకు కార్యకర్తలంతా కార్యోన్ముఖులు కావాలి. ఢిల్లీనుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం ఉండటం వల్ల మనం కోరిన అన్ని కోర్కెలు ప్రధాని తీరుస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కలసికట్టుగా ముందుకెళ్లాలి. నోక్రాస్ ఫైర్, నో మిస్ ఫైర్, నో విడాకులు. మనది ఒక పెద్ద కుటుంబం. కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయి. కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందాం.

### గొడ్డలి పార్టీ అనుబంధ విభాగాలు వేరు!

మనకు తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయి. వైసిపి వాళ్లకు కూడా కొన్ని విభాగాలు ఉన్నాయి. అవి గొడ్డలి, గంజాయి, హిట్ అండ్ రన్, మహిళలను అవమానించడం, టీచర్లపై దాడిచేయడం వంటివి వారి విభాగాలు. మనపార్టీలో పరిటాల శ్రీరామ్ లాంటి అద్భుతమైన యువ నాయకత్వం ఉంది. ప్రజలకు సేవే చేసే నాయకత్వం మనది. వారి పార్టీలో హిట్ అండ్ రన్ లో జైలుకెళ్లిన వాడొకడు, భూకబ్జాలు, నకిలీ పత్రాలు సృష్టించిన వాడు మరొకడు, వరకట్నం కోసం భార్యను వేధించేవాడొకడు ఉన్నారు. గొడ్డలి పార్టీ నాయకత్వానికి, టిడిపి లీడర్ షిప్ కి తేడా ప్రజలు గమనించాలి. చంద్రబాబు మాకు ఓర్పు నేర్పడం వల్లే ఓపిగ్గా ఉన్నాం. లేకపోతే వైసిపి నాయకుల కథ మరోలా ఉండేది. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణ వల్లే నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజాసేవలో ముందుకు సాగుతున్నాం. మరో వందేళ్లు ప్రజలకుసేవ చేసేలా పార్టీని పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

### రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు అవసరం

రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. అహంకారం, ఇగొ వద్దు. 1985 తర్వాత గెలవని నియోజకవర్గంలో 2019లో తొలి సారి ఓడిపోయా. అయిదేళ్లు కష్టపడి ప్రజల తో మమేకమై, వారి మనసు గెలుచుకున్నా. రాష్ట్ర చరిత్రలో మూడవ అత్యధిక మెజారిటీతో గెలిచా. సంక్షేమం, అభివృద్ధితోపాటు ప్రజల మనసు గెలిస్తేనే ఎన్నికల్లో విజయం సాధించగలం. ఏవైనా సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకోండి. మీరిచ్చిన ఫీడ్ బ్యాక్ వల్లే కొత్త పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రజల్లో చైతన్యం తెస్తే మళ్లీ భారీ మెజారిటీతో గెలుస్తాం. వరుసగా ఒకే ప్రభుత్వం రావడం వల్లే ఒరిస్సా, గుజరాత్ లో అభివృద్ధి చెందాయి. రాష్ట్రంలో ఒకసారి మాత్రమే, అది కూడా చంద్రబాబు గారివల్లే వరుసగా టిడిపి గెలిచింది. ప్రతిరూపాయి ఆదాయంలో 94పైసలు జీతాలకే సరిపో తోంది. ఆదాయాన్ని పెంచడంతోపాటు పెద్దఎ త్తున సంక్షేమాన్ని అందిస్తున్నాం. వృద్ధు లకు 4వేల పెన్షన్, స్త్రీశక్తి, దీపం, నేతన్నల సేవలో, ఆటోవాల సేవలో తదితర పథకాలు అందిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం.

### సేవాభావం అనంతపురం బ్లడ్ లోనే ఉంది

మెడపై కత్తిపెట్టినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలు టిడిపికే సొంతం. రాప్తాడుకు వచ్చినపుడు నాకు ఘనస్వాగతం పలికిన టిడిపి కార్యకర్తలకు పేరుపేరునా నమస్కారాలు. కళల కాణాచి లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం కొలువై ఉన్న నేల ఉమ్మడి అనంతపురం జిల్లా. లవ్ ఆల్ సర్వ్ ఆల్ అన్న సత్యసాయి జన్మించిన నేల అనంతపురం. నేను ఒకేసారి ఆయనను కలిశాను. దశాబ్ధాల తర్వాత కూడా బాబా ఏ ఆలోచనతో సంస్థను స్థాపించారో ఇటీవల అక్కడ అదే క్రమశిక్షణ, పట్టుదల చూశా. ప్రజలకోసం దశాబ్ధాల క్రితం స్థాపితమైన ఆర్ డిటి అనంతపురానికి అద్భుతమైన సేవలందిస్తోంది. సేవ మన బ్లడ్ లోనే ఉంది. అందుకే అన్న ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారు. హిందూపూర్ ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రిని చేశారు. హరికృష్ణ, బాల మామయ్యలను శాసనసభకు పంపిన ఘనత అనంతపురం జిల్లాదే.

### పరిటాల కుటుంబంతో దశాబ్ధాల అనుబంధం

పరిటాల కుటుంబంతో మా కుటుంబ అనుబంధం దశా బ్ధాల నాటిది. అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడాలన్నది ఇరు కుటుంబాల ధ్యేయం. మహిళల జోలికొస్తే తోలు తీయాలన్న లక్ష్యంతో పనిచేశాం. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారు పరిటాల శ్రీరాములయ్య. ఫ్యాక్షన్ కు ఫుల్ స్టాప్ పెట్టారు పరిటాల రవీంద్ర. తనకు ప్రమాదం ఉందని తెలిసినా కార్యకర్తలను వెంటాడి చంపితే అండగా వెళ్లి, ప్రాణాలను కోల్పోయారు. కాంగ్రెస్, వైసిపిల హయాంలో ఉమ్మడి అనంతపురంలో 164మంది కార్యకర్తలను కోల్పోయాం. చంద్రబాబు గారు కార్యకర్తలు ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలు ఏర్పాటుచేశారు. ప్రతివారం ఎన్టీఆర్ మోడల్ స్కూలుకు వెళ్లి పిల్లల్లో ధైర్యం నింపారు. వారిని ప్రయోజకులను చేసిన ఘనత చంద్రబాబుది.

### అవినీతిలో "తోపు" కేడర్ ను ఇబ్బందిపెట్టాడు!

2019 నుంచి 24వరకు రాప్తాడులో ఒక గొడ్డలిపార్టీ దొంగ... అవినీతిలో తోపు టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టాడు. తప్పుడు కేసులు బనాయించాడు. ఒక్కసారి నిర్ణయం తీసుకుంటే తగ్గేది లేదు, కార్యకర్తలు ఎదురొడ్డి పోరాడారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడలేదు. నాపై 23కేసులు పెట్టారు. పోరాటం మన బ్లడ్ లో ఉంది. రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది తెలుగుదేశం. వైసిపి హయాంలో ఒక్క అభివృద్ధి లేదు. ఒకవైపు దాడులు, మరో వైపు అవినీతి రాజ్యమేలాయి. ప్రజల ఆశీర్వాదంతో తిరిగి సునీతమ్మను గెలిపించిన ఘనత రాప్తాడు ప్రజలది. మనమంతా ప్రజలకు అండగా నిలబడాలి. కలసికట్టుగా పోరాడాలి. జాకీ లాంటి సంస్థలను గత ప్రభుత్వంలో తరిమేశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టారు. పార్టీ కేడర్ పై పెట్టిన దొంగ కేసులు తొలగించే బాధ్యత నాది. ఇప్పటికే 80శాతం తప్పుడు కేసులు తొలగించాం. కొన్ని కోర్టువరకు వెళ్లాయి. న్యాయనిపుణుల సహకారంతో ఎన్నికల్లోపు ఆ కేసులు కూడా తీయించే బాధ్యత నాది.

### కార్తకర్తే అధినేత నినాదం ఆచరణలో చూపుతున్నాం!

ఇటీవల కేంద్ర కార్యాలయంలో జరిగిన లీడర్ షిప్ కాంక్లేవ్ లో ప్రతి సమావేశంలో జై కార్యకర్త అనాలని పిలుపునిచ్చాం. 2025 కడప మహానాడులో కార్యకర్తే అధినేత నినాదాన్ని తీసుకోవడమేగాక, ఆచరణలో అమలుచేస్తున్నాం. నేను, బాబు గారు ఏ కార్యక్రమానికి వెళ్లినా కార్యకర్తను కలిశాకే వెళ్తున్నాం. తోట చంద్రయ్య, అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ మనకు స్ఫూర్తి ప్రదాతలు. మెడపై కత్తి పెట్టి వారి నాయకుడికి జై కొట్టమంటే చంద్రయ్య జై చంద్రబాబు అని ప్రాణాలొదిలారు. చట్టాన్ని సవరించి, చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తెచ్చాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నాం. కార్యకర్తల ఆరోగ్యం చూసుకునే బాధ్యత నాది. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు రక్తపరీక్షలు చేయిస్తే 75శాతం మందికి ఆరోగ్యం సరిగాలేదు. అందరూ పరీక్షలు చేయించుకోండి. ఆరోగ్యం బాగుంటే కుటుంబసభ్యులు బాగుంటారు, పార్టీ బాగుంటుంది. ఆరోగ్య సమస్యలున్న వారికి మందులు కూడా ఉచితంగా అందిస్తాం.

కష్టపడి పనిచేస్తే పదవులు వెదుక్కుంటూ వస్తాయి పార్టీలో సంస్కరణల కోసం నేను పార్టీలో అంతర్గతంగా పోరాటం చేశా. జిల్లా నుంచి పార్లమెంటు పార్టీ వ్యవస్థ కోసం మూడు పొలిట్ బ్యూరో సమావేశాల్లో నా వాదన విన్పించా. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం. పనిచేసే వారిని గుర్తిస్తాం. అందుకే మై టిడిపి యాప్ తెచ్చాం. మీరు చేస్తున్న ప్రతి కార్యక్రమం అప్‌డేట్ చేయండి. రాష్ట్రవ్యాప్తంగా 45రోజుల్లో డోర్ టు డోర్ చేసిన ఘనత మన పార్టీది. మీరు ప్రజల చుట్టూ తిరగండి, పదవులు మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తాయి. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి. కార్యకర్తలంతా గుర్తుపెట్టుకోవాలి. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నాం. 10వేల పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. ఫైటర్ జెట్ నుంచి రాయల్ ఎన్ ఫీల్డ్ వరకు ఎన్నో పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. నిజం గడప దాటేసరికి అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుంది, మనం చేసిన అభివృద్ధి, సంక్షేమంతోపాటు గొడ్డలిపార్టీ తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉంది. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి ప్రోగ్రామ్ చేయండి, మిమ్మల్ని వెదికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. వడ్డెర సామాజికవర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీని చేశాం. ఆమె అడగకపోయినా వెదికి బాబుగారు పదవి ఇచ్చారు. మండలపార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇన్చార్జి ని పొలిట్ బ్యూరో సభ్యులను చేశాం. మీరు చేసే కార్యక్రమాలు పార్టీకి తెలియజేయండి. మిమ్మల్ని గుర్తించే బాధ్యత మాది.

### అప్పర్ పెన్నార్ నిర్వాసితులకు పరిహారం అందిస్తాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల వారీగా ఒక్కొక్కటిగా పూర్తిచేస్తూ వెళ్తున్నాం. వెలుగొండ నిర్వాసితులకు 800 కోట్లు చెల్లించడమేగాక ఆ ప్రాజెక్టును పూర్తిచేసి, 7 టిఎంసిల నీరు అందించిన ఘనత మన ప్రభుత్వానిది. ఒక్కొక్కటిగా అన్ని ప్రాజెక్టులూ పూర్తిచేస్తాం. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తాం. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తాం. మన ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాలి. పెట్టుబడులు తేవడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉంది. విద్యాశాఖకు సంబంధించి సునీతమ్మ చేసిన అభ్యర్థనలను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఎస్.సవిత, హిందూపూర్ ఎంపి బికె పార్థసారధి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరాం, హిందూపురం పార్లమెంటు పార్టీ ప్రెసిడెంట్ ఎంఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి హనుమప్ప, జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, జిల్లాపార్టీ ఎన్నికల పరిశీలకులు ఏరాసు ప్రతాపరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ పద్మలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రతిభకు ప్రాంతీయ పట్టం




❖ అక్టోబర్ 16న విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సు ❖ ప్రధాన సదస్సుకు ముందుగా పెట్టుబడులకు అనువైన వాతావరణం ❖ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అద్భుత అవకాశం ❖ అన్ని విధాల సహాయసహకారాలు అందించేందుకు సిద్ధం ❖ ఎంవోయూలతో ఎంఎస్ఎంఈలకు పెద్దఎత్తున అందనున్న ప్రోత్సాహం ❖ 8 జిల్లాల కలెక్టర్ల సన్నద్ధత సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర @ 2047 ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు జరగనున్న నేపథ్యంలో దీనికి ముందు విశాఖ పట్నం, కాకినాడ, అమరావతి అనంతపురం, తిరుపతి ప్రాంతీయ సదస్సులు జరగనున్నాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. అక్టోబర్ 16న విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సు జరగనుందని.. ఈ సదస్సు విజయానికి ఎనిమిది జిల్లాల కలెక్టర్లు, అధికారుల సమష్టి కృషి, సమన్వయంతో కృషిచేయనున్నట్లు వెల్లడించారు.మంగళవారం అమరావతి ప్రాంతీయ సదస్సు సన్నద్ధత సమావేశం వర్చువల్‌గా జరగ్గా.. ఈ వీసీకి జిల్లా కలెక్టర్, అమరావతి ప్రాంతీయ సదస్సు మెంబర్ కన్వీనర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్ నుంచి హాజరయ్యారు. అదేవిధంగా గుంటూరు కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, పల్నాడు కలెక్టర్ డా. కృతికా శుక్లా, మార్కాపురం కలెక్టర్ ఎం.విజయ సునీత, ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు, ఏలూరు కలెక్టర్ కె.వెట్రిసెల్వి, బాపట్ల కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్, కృష్ణా కలెక్టర్ డి.కె.బాలాజీ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అమరావతి ప్రాంతీయ సదస్సుకు ఆయా జిల్లాల నుంచి చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. జిల్లాల ప్రత్యేకతలు, విశిష్ట వనరులు, అవకాశాలకు అనుగుణంగా పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం, స్థానిక పరిశ్రమల ప్రోత్సాహం, విద్యా–పరిశ్రమల అనుసంధానంపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సును పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ప్రాంతీయ సదస్సులతో వ్యూహాత్మక ప్రయోజనాలు:విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ముందుగా ప్రాంతీయ సదస్సులను నిర్వహించడం ద్వారా పలు వ్యూహాత్మక ప్రయోజనాలను సాధించవచ్చని.. ప్రాంతాల వారీగా ఉన్న ప్రత్యేక పారిశ్రామిక సామర్థ్యాలను వెలికితీయడం, సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడం, అనుబంధ పరిశ్రమలు–రంగాల అభివృద్ధికి ఊతమివ్వడంతో పాటు పెట్టుబడులను వివిధ ప్రాంతాలకు విస్తరించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఎంఎస్ఎంఈలు, స్థానిక పరిశ్రమలను పెట్టుబడిదారులతో అనుసంధానం చేయడం, స్థానిక భాగస్వామ్య వర్గాల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, విద్యాసంస్థలతో పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలను ప్రాంతీయ సదస్సుల ద్వారా సాధించవచ్చన్నారు. పరిశ్రమలకు అవసరమైన భూములతో పాటు పారిశ్రామిక విధానాల ద్వారా అవసరమైన చేయూత అందించనున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతలు, ఇండస్ట్రీ 4.0, డీప్ టెక్, స్టార్టప్ ఎంటర్‌ప్రైజెస్ వంటివాటిని కూడా పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. ప్రధాన సదస్సుకు ముందుగానే పెట్టుబడులు, పరిశ్రమలు, భాగస్వామ్యాలపై అనుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు వేదిక అయిన అమరావతి ప్రాంతీయ సదస్సులో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున భాగస్వాములై, అత్యధిక ఎంవోయూలకు కేరాఫ్‌గా నిలిచేలా విజయవంతం చేయాలన్నారు. వివరాలకు 91549 70454 (కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం/ఇన్వెస్టర్స్ డెస్క్) నంబరులో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఎనిమిది జిల్లాల పరిశ్రమలు, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.



# పెడన పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**పెడన పట్టణ అభివృద్ధికి రూ.12 కోట్లతో పనులకు శంకుస్థాపన**

ప్రజాభూమి ప్రతినిధి,పెడన:

పెడన పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రూ.11,359 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం కడపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా పెడన పురపాలక సంఘ పరిధిలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) కింద మంజూరైన రూ.12 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు పెడన పట్టణం బ్రహ్మపురం రోడ్డులోని దేవాంగ కళ్యాణ మండపంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్‌తో కలిసి వర్చువల్‌గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెడన పట్టణ పరిధిలో ఒకేసారి సుమారు రూ.12 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం పట్టణ అభివృద్ధిలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు.

రోడ్డు విస్తరణ, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణం తదితర మౌలిక వసతుల పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.పట్టణాన్ని అభివృద్ధి చేయడం ప్రభుత్వం, మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులు సమకూర్చి రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వసతులు కల్పించగలదని, అయితే వాటిని పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనా ఉంటుందన్నారు. సింగపూర్ నగరం పరిశుభ్రత, క్రమశిక్షణతో అభివృద్ధి చెందిన తీరును ఉదాహరణగా పేర్కొంటూ ప్రజలు, ప్రభుత్వం కలిసి పనిచేస్తే పట్టణాలను మరింత సుందరంగా తీర్చిదిద్దవచ్చన్నారు.తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం, రోడ్లపై చెత్త వేయకపోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చిన్న చిన్న మార్పులను ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల డ్రైన్లు పూడుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహించడం, దోమలు పెరగడం వంటి సమస్యలు తలెత్తడంతో పాటు కొత్తగా నిర్మించిన రోడ్లు కూడా దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు.రూ.12 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నందున రోడ్లకు అడ్డంగా ఉన్న మెట్లు, ఇతర నిర్మాణాలను తొలగించాల్సి వస్తే ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సీసీ రోడ్లకు అవసరమైన క్యూరింగ్ ప్రక్రియను కాంట్రాక్టర్లు సక్రమంగా చేపడుతున్నారా లేదా ప్రజలు కూడా పర్యవేక్షించాలని సూచిం చారు. రోడ్డు నాణ్యతగా నిర్మించబడి, దీర్ఘకాలం మన్నేలా చేయడంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమన్నారు.పెడన పట్టణానికి నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, అంచనాలు రూపొందించి పనులకు అనుమతులు వచ్చేలా కృషి చేసిన పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ తదితరులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీఓ కే సాంబశివరావు, పబ్లిక్ హెల్త్ డిఈ ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొడ్డు వేణు గోపాల్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సకల అష్టఐశ్వర్యం సిద్ధించాలి

**పిఏసిఎస్ చైర్మన్ సాదం శ్రీనాద్,డైరెక్టర్ పొన్నం శేషగిరిరావు, నిర్వాహకుడు రవికుమార్**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

సకల అష్టఐశ్వర్యం సిద్ధించాలని ఘన నాధునికి పూజలు నిర్వహించడం జరిగిందని పిఏసిఎస్ చైర్మన్సాదం శ్రీనాద్, డైరెక్టర్ పొన్నం శేషగిరి రావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ కండ్రికలో 8వ సంవత్సర శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవములు ఘనంగా కొనసాగుతున్నాయి. వినాయక చవితి నవరాత్రులు 9వ రోజు మంగళవార శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ నిర్వాహకుడు కె. రవికుమార్, వరలక్ష్మి దంపతులు, టీమ్ సభ్యులు కలసి గణపతి విగ్రహానికి పూజలు నిర్వహించారు.శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి చవితి నవరాత్రి ఉత్సవములకు పిఏసిఎస్ చైర్మన్సాదం శ్రీనాద్,డైరెక్టర్ పొన్నం



శేషగిరిరావులు ముఖ్య అతిధి లు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న వితరణ జరిగింది.భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అల్లు మహేష్, పొలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర,తోట సత్యనారాయణ,తోట వెంకట ప్రసాద్,పట్టేంశెట్టి నాగమణి,టి నాగరాజు,సి. జటాధర్,ఇ.హరికృష్ణ రెడ్డి,కె. హర్ష సాయి, కోమరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 26న విజయవాడలో జాబ్ మేళా



❖ 14 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు ❖ 10వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత... ❖ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో సెప్టెంబర్ 26వ తేదీ ఉదయం 9:00 గంటలకు విజయవాడ కేబిన్ కాలేజ్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 14 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనేందుకు 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు అర్హులని అధికారులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.12,000 నుంచి రూ.50,000 వరకు వేతనం, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులు ముందుగా https:// naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో తమ పూర్తి వివరాలతో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్, పాన్ కార్డు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని తెలిపారు. జాబ్ మేళాకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 9700092606, 9700025833, 8712495530 సెల్ నంబర్ల నందు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## వీఆర్ఏల దీక్షలకు జిల్లా కాపునాడు అధ్యక్షుడు భోగాది సంఘీభావం

ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ



సమస్యలు పై పోరాటం చేస్తున్న వీఆర్ఏల డిమాండ్లను తీర్చాలని పివిఆర్ కాపునాడు కృష్ణాజిల్లా అధ్యక్షుడు భోగాది సోమశేఖర్(చిన్నారి) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ నాగాయలంక మండలం వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరాహారదీక్షలు మంగళవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సోమశేఖర్ జిల్లా రైతుకూలీ సంఘం కోశాధికారి తలశిల రఘుశేఖర్ తో కలిసి దీక్షా శిబిరంలో వీఆర్ఏల ను పరామర్శించి సంఘీభావం తెలిపారు.

# శరవేగంగా గోగినేనిపాలెం ప్రధాన రహదారి నిర్మాణం

**సాస్కి నిధులు రూ.2.10కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామ ప్రధాన రహదారి నిర్మాణ పనులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో చురుకుగా జరుగుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు చేసిన రూ.2.10కోట్లు సాస్కి నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు.

కొడాలి- శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి గోగినేనిపాలెం వెళ్లే ప్రధాన రహదారి 3.80 కిలోమీటర్లు నూతన తారు రోడ్డు నిర్మాణం జరుగుతోంది. పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈ సీహెచ్.బ్రహ్మానందబాబు పర్యవేక్షణలో మంగళవారం రోడ్డు నిర్మాణంలో భాగంగా మెటల్ లేయర్ నిర్మాణం చేశారు. త్వరలో తారు లేయర్ నిర్మించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని డీఈఈ సురేష్ బాబు తెలిపారు.



# చరిత్ర పుటల్లో నిలిచిన వీరుడు వడ్డే ఓబన్నకు ఘన నివాళి




**మచిలీపట్నం లో 51 వ డివిజన్ కు 'వడ్డే ఓబన్న కాలనీ'గా నామకరణం చేయడం అభినందనీయం**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధుడు, వీరుడు వడ్డే ఓబన్న పేరును 51 వ డివిజన్ కు 'వడ్డే ఓబన్న కాలనీ'గా ప్రకటించడం చారిత్రక స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించే గొప్ప నిర్ణయమని స్థానికులు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వడ్డే ఓబన్న బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో ధైర్యసాహసాలతో పోరాడిన వీరుడిగా చరిత్రలో గుర్తింపు పొందారు. రేనాటి ప్రాంతంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి ఓబన్న కీలక పాత్ర పోషించినట్లు చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నా యి. ప్రజల హక్కులు, స్వాభిమాన పరిరక్షణ కోసం ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. సామాన్య ప్రజల కోసం పోరాడిన వడ్డే ఓబన్నను స్మరించుకోవడం ద్వారా యువతలో దేశభక్తి, ధైర్యం, సామాజిక బాధ్యత వంటి విలువలు పెంపొందుతాయని అన్నారు. చరిత్రలో



మరుగునపడిన వీరుల త్యాగాలను గుర్తించి వారి పేర్లను ప్రజా ప్రదేశాలకు పెట్టడం ద్వారా వారి సేవలను చిరస్థాయిగా నిలిపే అవ కాశం ఉంటుందని తెలిపారు.

51 వ డివిజన్ పేరు ను 'వడ్డే ఓబన్న కాలనీ'గా ప్రకటించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వడ్డే ఓబన్న స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒ క్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆయన పేరును కాలనీకి పెట్టేందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు స్థానికులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వడ్డే ఓబన్న పేరు కేవలం ఒక కాలనీకి గుర్తింపుగా కాకుండా ధైర్యం, పోరాట స్ఫూర్తి, స్వాభిమానం, త్యాగానికి ప్రతీకగా భవిష్యత్ తరాలకు నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి



బుధవారం 23 సెప్టెంబరు 2026

## ఎస్ఐఆర్‌పై అఖిలపక్షాల ఆగ్రహం

-ఈనెల 25న కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఓటర్ల జాబితా సవరణ పేరుతో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపుపై అఖిలపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం ఏలూరులోని సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ,సాంకేతిక కారణాలను చూపి ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు.ఓటు హక్కును కాపాడేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.సీపీఐ, సీపీఎం,కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తదితర పార్టీల నాయకులు ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి సమగ్రంగా పరిశీలించాలని, తొలగించిన ఓట్లపై స్పష్టత ఇవ్వాలని నాయకులు కోరారు.ఈ సమస్యలపై ఈనెల 25న ఏలూరు జిల్లా కలెక్టర్‌కు అఖిలపక్షాల ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రాలు అందజేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

-తూర్పు లాకుల వద్ద నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన పోలీసు అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఏలూరు పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్,వన్‌టౌన్ సీఐ కె. రామకృష్ణ, టూటౌన్ సీఐ అశోక్ కుమార్,ఎస్సైలు, పోలీసు సిబ్బందితో కలిసి ఏలూరు తూర్పు లాకుల వద్ద నిమజ్జనం జరిగే ప్రధాన ప్రాంతాలను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలు, నీటి ప్రవాహం తదితర అంశాలను అధికారులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిమజ్జనం సమయంలో యువత,భక్తులు అత్యుత్సాహంతో నీటిలోకి వెళ్లకుండా, ప్రమాదకరమైన లోతు ప్రాంతాలకు చేరుకోకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అవసరమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా చర్యలపై పోలీసు అధికారులు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ప్రజలు, ఉత్సవ కమిటీలు పోలీసు శాఖకు సహకరించి నిబంధనలు పాటించాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మద్యం దుకాణాల లైసెన్సుల పునరుద్ధరణకు ఈరోజే తుది గడువు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



మద్యం దుకాణాల లైసెన్సుల పునరుద్ధరణకు ప్రభుత్వం గడువును శుక్రవారం రాత్రి 12 గంట ల వరకు పొడి గించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ. మస్తానయ్య తెలిపారు. నూజి వీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 20 మద్యం దుకాణాలు ఉండగా, ఇప్పటివరకు 19 దుకాణాల లైసెన్సుల పునరు ద్ధరణ పూర్తయిందని, వీటి ద్వారా ప్రభుత్వానికి సుమా రు రూ.8.14 కోట్ల ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. మరో దుకాణానికి లైసెన్స్ పునరుద్ధరణ చేయాల్సి ఉందని, సంబంధిత లైసెన్సుదారు ప్రభుత్వం నిర్దేశించిన తుది గడువులోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

## భూ సరిహద్దుల స్పష్టతకు రీ-సర్వే

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలం మల్లిబోయినపల్లి గ్రామంలో ఆరో విడత రీ-సర్వేలో భాగంగా జరుగుతున్న భూముల సర్వే పనులను ఏలూరు జిల్లా ఉప సంచాలకులు మహమ్మద్ అన్సారీ, నూజివీడు ఉప సర్వే అధికారి రమణ, మండల సర్వేయర్ రామకృష్ణ, గ్రామ సర్వేయర్లు రమ్య, దుర్గ, వీఆర్వో రజిని తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి భూ సమస్యలు, భూము ల సరిహద్దులు, సర్వేకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూముల సరిహ ద్దులను రైతులు స్పష్టంగా చూపించాలని అధికారులు సూచిం చారు. భూమికి సంబంధించిన దారి సమస్యలు, ఇతర వివరాలు భూ రికార్డుల్లో నమోదై ఉంటే, వాటి ఆధారంగా రీ-సర్వేలో నమోదు చేస్తామని తెలిపారు.

## డీజే నిషేధించాలి! పులి శ్రీరాములు డిమాండ్.

ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.



ఏలూరు, వివిధ ఊరేగింపుల్లో,ఉత్సవాలలో వినయేగిస్తున్న డీజే శబ్దాలను నిషేధించాలని కేంద్ర ప్రభుత్వ టిఎసి మాజీ సభ్యులు పులి శ్రీరాములు డిమాండ్ చేశారు.ఆ శబ్దాలు వినే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదముందని పులి శ్రీరాములు ఆందోళన వ్యక్తం చేశారు.ఏలూరు విద్యానగర్ లో నివాసముంటున్న హెడ్ కానిస్టేబుల్ ఆదివారం ఏలూరు లో జరిగిన డిజే శబ్దాలతో కూడిన ఊరేగింపులో విధులు నిర్వహించి సోమవారం తెల్లవారుజామున మృతి చెందారని ఆయన ఆరోపించారు.కానిస్టేబుల్ శ్రీనివాసరావు మరణం పట్ల పులి ప్రగాఢ సంతాపం తెలిపారు.డీజే శబ్దాలవలన పలువురు గుండెదడతో పాటుగా అందొళనకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణం డీజే శబ్దాలను నిషేదించాలని,శబ్ద కాలుష్యం నుండి ప్రజలను కాపాదాలని పులి శ్రీరాములు కోరారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించాలి

### అఖిలభారత రైతు కూలీ సంఘం డిమాండ్

బుట్టాయగూడెం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుట్టాయగూడెంలో మంగళవారం అఖిల భారత రైతు కూలీ సంఘం ర్యాలీ నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ గంగరాజుకు అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కారం రాఘవ మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలో వేడిమి తీవ్రత పెరిగి ఎల్ నీనో ప్రభావం ఏర్పడటం వలన వర్షాలు కురవకపోవటం కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని అన్నారు. వర్షాభావం వల్ల వ్యసాయ పనులు లేక వ్యవసాయ కూలీలు, చిన్న సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు . పంటలు సాగు చేయాలంటే, వర్షాలు పడకపోవడం, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోవటం వీటికి తోడు నిత్యావసర వస్తువుల ధరలు కూడా రోజు రోజుకు పెరుగుతున్నందున ప్రజలు తీవ్ర కరువును ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలందరికీ వెంటనే ఉపాధి హామీ పనులు




120 రోజులు కాకుండా నిత్యం పని కల్పించి, రోజు కూలీ రూ. 700/- లకు పెంచి ఇవ్వాలని కోరారు.కరువు కారణంగా తల్లిదండ్రులు ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నందున, విద్యార్థుల ఫీజులను తక్షణమే రద్దు చేయాలని లేదా ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు.రైతులు తీసుకున్న అన్ని రకాల బ్యాంక్ వ్యవసాయ రుణాలను వెంటనే రీ-షెడ్యూల్ చేసి, కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, నాయకులు, టి. బాబురావు ఎస్ రామ్మోహన్, బన్నే వినోద్, న్యాయవాది శ్యాంబాబు, పాయం నూకరాజు, కచ్చుల పోతిరెడ్డి, కాగడ కన్నారావు, ధర్మల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన పోలీసు అధికారులు.

ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఉత్సవ కమిటీ సభ్యులకు కీలక సూచనలు

ఏలూరు పట్టణంలో వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరిగేలా పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది.దీనిలో భాగంగా ఏలూరు డిఎస్పి డి. శ్రావణ్ కుమార్, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ ఇతర ఎస్సైలు, పోలీసు సిబ్బందితో కలిసి ఏలూరు తూర్పు లాకుల వద్ద వినాయక నిమజ్జనం జరుగుతున్న ప్రధాన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.



**లోతుకు వెళ్లకుండా నిమజ్జనం పూర్తి చేయాలి**

నిమజ్జన సమయంలో యువకులు, భక్తులు ఎవరూ నీటి ప్రవాహంలోకి లేదా ప్రమాదకరమైన లోతు ప్రాంతాలకు వెళ్లకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఉత్సవ కమిటీ సభ్యులు కూడా ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చిన్న పిల్లల భద్రతపై జాగ్రత్తలు నిమజ్జన ప్రాంతాలకు పిల్లలను తీసుకొచ్చే తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, జనసమద్దం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చంటి పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఉత్సవ కమిటీలు , ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పోలీసులు కోరారు.

## రెడ్డి గణపవరంలో ప్రసాద లడ్డూల వేలం, భారీ అన్న సమారాధన.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

మండలంలోని రెడ్డి గణపవరంలో గీతామందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయక చవితి మహోత్సవాలు ముగింపు సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు. భక్తుల సహకారంతో మంగళవారం అన్న సమారాధన అనంతరం స్వామివారి ప్రసాదం లడ్డూలు వేలం జరిపించగా భక్తులు వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారి ప్రసాదం లడ్డూలలో 15న్నర ల లడ్డును కరెడ్లగూడెంకు చెందిన మద్యాన్నపు మణికంఠ రు. 10000కు, 10న్నర లడ్డూను రెడ్డి గణపవరంకు చెందిన గద్దె క్రిష్ణ విజయ్ రు.7200కు, 3లడ్డును తూటుకుంట కాలనికి చెందిన సిరిగిడి సురేష్ రు.3000కు దక్కించుకున్నారు. కాగా వినాయక చవితి ఉత్సవాల అనంతరం స్వామివారి నిమజ్జనం కార్యక్రమం బుధవారం అత్యంత వైభవ వేదంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆటో డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలి

### పెదపాడు ఎస్సై ఆర్ శ్రీను.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.

రోడ్డు ప్రమాదాలను అరికట్టాలనే ప్రధాన ఉద్దేశంతో ఆటో డ్రైవర్లకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పెదపాడు ఎస్ఐ ఆర్ శీను అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆటో డ్రైవర్లకు తగు సూచనలు, సలహాలు అందించారు.ఆటో నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేనివారు వెంటనే పొందాలని హెచ్చరించారు.ఆటోకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్ సి) ఫిట్‌నెస్ సర్టిఫికెట్ (ఎఫ్ సి), పొల్యూషన్ సర్టిఫికెట్లు ఎప్పుడూ వాహనంలోనే అందుబాటులో ఉంచుకోవాలి ఆటో డ్రైవర్లకు తెలియపరిచారు. ప్రతి ఆటోకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉండాలని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు



ఇన్సూరెన్స్ రక్షణగా నిలుస్తుందని డ్రైవర్లకు వివరించారు.ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆటోలో పరిమితికి మించి (ఓవర్ లోడ్) ఎవరినీ ఎక్కించకూడదని స్పష్టం చేశారు.డ్రింక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాల మీదకు తెస్తుందని, మద్యం తాగి వాహనం నడిపితే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.సిగ్నల్స్, స్పీడ్ నిబంధనలు, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి నిబంధనలను ఖచ్చితంగా పాటించి బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు. ప్రయాణికులతో, ముఖ్యంగా మహిళలతో ,పాఠశాల విద్యార్థులతో ఆటో డ్రైవర్లు మర్యాదగా, సురక్షితంగా వ్యవహరించాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని, ప్రయాణికుల భద్రత కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్.ఐ. శ్రీను కోరారు.

# చిత్రలేఖన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు

### సేవ సంకల్ప అభియాన్‌లో భాగంగా బాలికల పాఠశాలలో నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా “25 కోట్ల భారతీయ చిన్నారుల కలలు” అనే అంశంపై స్థానిక బాలికల పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సేవ సంకల్ప అభియాన్ మండల కన్వీనర్ పాలూరి జయప్రకాశ్ నారాయణ (జేపీ) మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమని అన్నారు. విద్యార్థుల చదువుతో పాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం కల్పిస్తూ, నూతన విద్యా విధానం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేలా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పాలూరి సత్యానందం, మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు, సేవ సంకల్ప అభియాన్ కో-కన్వీనర్ కోటిపల్లి




దామోదర్, పేకేటి దివ్య, ప్రధానోపాధ్యాయుడు ఎన్. సత్యనారాయణ, కృష్ణ, తోగరు ఆంజనేయులు, అన్యం సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రేలంగి ఆంజనేయులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చోడపనీడి నాగబాబు, సిద్ధంశెట్టి శంకర్, పాలాటి ఆత్మ కమిటీ డైరెక్టర్ మాధవస్వామి, కిరణ్ నాయుడు, ముకేశ్, అద్దంకి రాజేష్, ఉద్దరాజు ప్రసాద్‌రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కులపై చొపెల్లలో అవగాహన సదస్సు

### 2016 దివ్యాంగుల హక్కుల చట్టం, ప్రభుత్వ పథకాలపై వివరాలు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొపెల్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌరాసంస్థ సీబీఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగుల హక్కుల చట్టం-2016, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా హాజరైన ల్యాంప్ సంస్థ అడ్వకేసీ కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, రైలు--బస్సు ప్రయాణ రాయితీలు, దివ్యాంగుల



కేటగిరీలు, ప్రత్యేక పెన్షన్‌కు అర్హత ప్రమాణాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ హక్కులను తామే పరిరక్షించుకోవాలని సూచించారు. సదరం స్లాట్ బుకింగ్‌కు ముందు ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్ అనుసంధానం చేసుకోవాలని, కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసే విధానాన్ని వివరించారు. అలాగే సదరం సర్టిఫికెట్‌లో బహుళ వికలాంగత్వం నమోదు, రీ-అసెస్‌మెంట్‌కు వెళ్లిన వారికి ఇంకా సర్టిఫికెట్లు అందని సమస్యలు వంటి అంశాలను సమావేశం ద్వారా నమోదు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం దివ్యాంగులతో గ్రామ స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి పాలింగి రాజు, సుమారు 50 మంది దివ్యాంగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ అధికారిని మల్లికా ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పోషణ మాసం దినోత్సవ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి మల్లికా ఆధ్వర్యంలో 9 వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం లలో భాగంగా మండలంలోని శబరికొత్త గూడెం అంగన్వాడీ కేంద్రం లో 9వ జాతీయ మాసం కార్యక్రమం జరిగింది. సెక్టార్ సూపర్ వైజర్ నయనిరాణి ,పోషకాహారం,ప్రేమతో కూడిన సంరక్షణ, అంగన్వాడీ లో గర్భవతి తల్లులు వేడి పదార్థా




లు వేడివేడిగా అన్నం తినాలి, అలాగే స్థానిక ఆహారాలతో కొత్త రుచులు,ఆకుకూరలు, కూరగాయలు అలాగే మునగాకులో మెగ్నీషియం ఐరన్ కాల్షియం మొదలగు విటమిన్స్ మినరల్స్ ఉంటాయని అలాగే గర్భవతి తల్లులకు పోషకాలు మొదలగు అంశాలపై తల్లులకు అవగాహన కల్పించటం జరిగింది. అంగన్వాడీ కార్యకర్తలు సుహాసిని, శారమ్మ మునగ ఆకు తో చపాతీ, ఎగ్ కర్రీ,దోసెలు,వడలు, కారం పొడి మొదలగు వంటలు చేసి గ్రామస్తులకు చేసి చూపించారు క్రొత్త గా నమోదు అయిన నలుగురు గర్భవతులకు పండ్లు, స్వీట్ లు ఇచ్చి గర్భవతి ఆహ్వానం అనే కార్యక్రమం చేయటమైనది. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తల్లులు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు హెల్త్ వర్కర్స్ వారు,స్వర్ణ గ్రామ సెక్రటరీ మహిళా పోలీస్ వారు పాల్గొనడం జరిగింది.

## తుఫాన్ గాలులకు ఇల్లు ధ్వంసం.. వృద్ధుడికి నిలువ నీడ కరువు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామం చిలకంపేటకు చెందిన వృద్ధుడు జల్లు తిరుపతిరావు ఇల్లు ఇటీవల వీచిన తుఫాన్ ఈదురుగాలులకు పూర్తిగా ధ్వంసమైంది. ఆయన నివసిస్తున్న పెంకుటిల్లు పైకప్పు కూలిపోవడంతో ఇల్లు శిథిలమై నివాసానికి పనికిరాకుండా పోయింది. దీంతో ఒక్కసారిగా నిలువ నీడ కోల్పోయిన తిరుపతిరావు నిరాశ్రయుడయ్యాడు. వయోభారం, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆయనకు ఇంటిని మరమ్మతు చేయించుకునే స్థోమత లేకపోవడంతో ప్రస్తుతం అదే ఇంటి వరండాలో ఓ మూలన రేకుల కింద తలదాచుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాడు. వర్షం కురిసిన సమయంలో రేకుల కిందనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వృద్ధుడి దీనస్థితిని చూసి స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, దాతలు, అధికారులు స్పందించి తిరుపతిరావుకు తాత్కాలికంగా నివాస సౌకర్యం కల్పించడంతో పాటు, ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందించాలని కోరుతున్నారు.

## తమిలేరులో ఇద్దరు యువకుల మృతి

### మృతదేహాలకు ఎమ్మెల్యే బడేటి చంటి నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

శనివారపుపేటకు చెందిన ఇద్దరు యువకులు తమిలేరులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ ఘటనతో శనివారపుపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతుల పార్థివదేహాలకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గునిపూడి శ్రీనివాస్, జిల్లా బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ బోర్డు డైరెక్టర్ లంకపల్లి మాణిక్యాలరావు, కో క్లస్టర్ ఇన్‌చార్జి సులేమాన్, డివిజన్ ఇన్‌చార్జులు కడియాల విజయలక్ష్మి, సోమిశెట్టి రాము పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### రావులపాలెంలో ర్యాలీ, మానవహారం, మోకాళ్లపై నిలబడి నిరసన.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల జేఏసీ పిలుపు మేరకు సోమవారం రావులపాలెంలో వీఆర్ఏలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సెప్టెంబర్ 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల వద్ద సహాయ నిరాకరణ ఉద్యమం పేరుతో దీక్షలు కొనసాగిస్తున్న వీఆర్ఏలు, సోమవారం రావులపాలెం తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి, మోకాళ్లపై నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీగా విధులు నిర్వహిస్తున్న వారిని క్రమబద్ధీకరించాలని, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2018లో అప్పటి ప్రభుత్వం వీఆర్ఏల వేతనాలను రూ.6,200 నుంచి రూ.10,500కు పెంచడంతో పాటు డీఏను రూ.100 నుంచి రూ.300కు పెంచిందని తెలిపారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం డీఏ పెంపును అమలు చేయకపోవడంతో పాటు 2018 నుంచి 2022 మధ్యకాలానికి ఒక్కో వీఆర్ఏ నుంచి రూ.10,200 చొప్పున తిరిగి వసూలు చేసిందని ఆరోపించారు. 2018 నుంచి 2026 వరకు నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగినా తమ వేతనాల్లో ఎలాంటి పెరుగుదల లేదని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు.

# గురువులపై వైసీపీ గూండాల దాడులు గర్హనీయం

- జిల్లా తెలుగు యువత అధ్యక్షులు
- టీచర్ల ఆత్మగౌరవాన్ని కాపాడాలి : కొత్తపేట టీడీపీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

గురుదేవోభవ అని గౌరవించాల్సిన ఉపాధ్యాయులపై వైసీపీ మూకలు గూండాల మాదిరిగా దాడులు, అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి తదితరులు అన్నారు. మంగళవారం రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ టీచర్లపై వైసీపీ నాయకులు, కార్యకర్తల దాడులు ఆ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. నిబంధనల ప్రకారం ఉద్యోగాలు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులను అవమానించడం, వారిపై దాడులకు పాల్పడటం సరికాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై అనుచిత ప్రవర్తన, దాడులను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని వారు కోరారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకాడకూడదని, టీచర్ల ఆత్మగౌరవాన్ని కాపాడేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల భద్రతపై ప్రభుత్వం నమ్మకం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్, టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, యూనిట్ ఇన్చార్జి పెచ్చెట్టి చిన్నారావు, కో ఇన్చార్జి గెద్దం శ్రీనివాస్, రావులపాలెం టౌన్ టీడీపీ అధ్యక్షుడు కొవ్వూరి అచ్చిరెడ్డి, వడ్లమూడి రామారావు, బూత్ కన్వీనర్ పసుపులేటి రాధాకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ గుర్రాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### ద్రాక్షారామంలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో 25 ఏళ్లు మోదీ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లా సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, బిజెపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల రహిత యువ భారత్ అవగాన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తని యువత ఎలాంటి దుర్వ్యాసనాలకు బానిస కాకుండా ఉత్తమ మార్గంలో పయనించాలని, వికసిత్ భారత్ కు యువత పాత్ర ప్రధానమైనదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు, ప్రధాన కార్యదర్శి పుల్లెలరామమూర్తి, బి.జె.వై.ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్ తోలేటి సూర్య గంగాధర్, అన్వర్, బిజెపి మండల ఓ.బి.సిఅధ్యక్షులు ఇంధన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ 9వ పోషణ మహోత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని కూటూరు సెక్టార్ పరిధిలోని పీవీటీజీ అడవిలో కొండల పై నివసిస్తున్న గ్రామాలైన గబ్బిలాలగొంది, కారమునకొండ, కోపిరిమెట్ట, కళింగ మిద్ది, చింతగండి గ్రామలలో జాతీయ 9వ పోషణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాధాన్యతపై గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు తదితర పోషకాహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. స్థానికంగా లభించే మునగాకు, ఇతర ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషక విలువలు అందుతాయని తెలిపారు. పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది సూత్రు రమ్య, భీములమ్మ, పోడియం కన్నమ్మ, సున్నం భీమమ్మ, ముల్లి శాంతి, భయం విజయ, పొదుపు సంఘాల మహిళలు, కిశోర బాలికలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మద్యం దుకాణాలు గిరిజనులకే కేటాయించాలి..

ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం



మండలంలోని ఏజెన్సీలో మద్యం దుకాణాల లైసెన్సులు రద్దు చేసి గిరిజనులకే ఇవ్వాలిఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో గిరిజన చట్టాలు, పీసా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ముత్యం దుకాణాల అనుమతులను రద్దు చేసి, చట్టాలకు అనుగుణంగా గిరిజనులకే లైసెన్సులు ఇవ్వాల ని పాయం సీతారామయ్య, డిమాండ్ చేశారు. పీసా కమిటీ లేనప్పుడు కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకోవడానికి వీల్లేదని, రాజ్యాంగం ప్రకారం, పీసా చట్టం, ఆదివాసీ చట్టాలకు అనుగుణంగానే ప్రతి నిర్ణయం, ప్రక్రియ జరగాలని వారు స్పష్టం చేశారు. పీసా గ్రామ సభ నిబంధనలను పాటించకుండా తప్పుడు పద్ధతుల్లో తీర్మానాలు చేసిన వారిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజన హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా నిర్వహించిన గ్రామసభలు, తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న బార్ షాపులపై ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన షాపుల లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# దోమల లార్వాల నివారణకు ఏబేట్ మందు పిచికారీ

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

వట్టిగుడిపాడు ఉప ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మంజులాదేవి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది మురుగు నీటి కాలువలు, నీటి నిల్వల వద్ద ఏబేట్ మందు పిచికారీ చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్రమ్ములు, నీటి తొట్టెలు, ఇతర నీటి నిల్వల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ మంజులాదేవి సూచించారు. నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో దోమల లార్వాల నివారణకు ఏబేట్ మందు పిచికారీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో



బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్త కె. కీర్తి, సహాయక నర్సు గౌతమి, ఆరోగ్య సహాయకుడు మారుతీరావు, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు సమగ్ర సస్యరక్షణ పాటించాలి

ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి

వరి సాగు చేసే రైతులు సమగ్ర నీటి యాజమాన్యం పొలం పరిసరాల విశ్లేషణ సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలనీ మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివశంకర్ మంగళవారం చాట్రాయి లోని రైతులకు తెలియజేశారు. వరిమున తిరిగిన రోజు నుండి పైరు దుబ్బు చేయడం పూర్తి అయ్యేవరకు పొలంలో పలుచగా 2 నుండి 3 సెంటీమీటర్లు నీరు ఉండాలి. నీరు ఎక్కువగా ఉంటే పైరు దుబ్బు చేయదు. చిరు పొట్ట దశ నుండి గింజ గట్టి పడే దశ వరకు 5 సెంటీమీటర్లు నీరు ఉండాలి. రైతులు శత్రు పురుగులు, మిత్ర పురుగులు వివిధ దశలపై గుడ్లు, గొంగల పురుగు, రెక్కల పురుగులుపై అవగాహన కలిగి మిత్ర పురుగులను సంరక్షించుకోవాలనీ అన్నారు. కందిరీగలు సాలపురుగులు, అక్షింతలు పురుగులు, తూనీగలు, నీటినల్లి, కోకోకోల పురుగులు మొదలగునవి అన్నియు పంటకు మిత్ర పురుగులు రైతులు పక్షి స్థావరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా శత్రు పురుగులను పక్షులు తింటాయి. కావున రైతుల కచ్చితంగా పరిసరాలు విశ్లేషణ చేసుకుంటూ ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని వర్షపు నీటిని పొలంలో ఇంకేలా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులు నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలనీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత భవితకు కూటమి ప్రభుత్వం భరోసా: మంత్రి సుభాష్

- ప్రతిభకు పెద్దపీట.. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత.
- భారి పెట్టుబడులతో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు.
- స్థానికంగానే యువతకు ఉద్యోగాలు కల్పించేలా కార్యాచరణ
- 142 మంది పేద విద్యార్థులు దత్తత
- 50 జాబ్‌మేళాలు. 4 వేల మందికి ఉద్యోగ అవకాశాలు
- పలువరు విద్యార్థులతో మంత్రి సుభాష్ ముఖాముఖి.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

యువతే రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభాలని, వారి భవితకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మోడరన్ డిగ్రీ కళాశాల, వీఎస్ఎం డిగ్రీ కళాశాలలను మంత్రి సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించేది నేటి యువతేనని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుని మారుతున్న ఉద్యోగ మార్కెట్‌కు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, పోటీ పరీక్షలు, వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ విధానాలపై పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడి ప్రతిపాదనలు రావడంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశంతో భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఐటీ, ఆధునిక సాంకేతిక రంగాల అభివృద్ధి ద్వారా ఉద్యోగాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే పలు పెట్టుబడి ప్రాజెక్టులు కార్యరూపం దాల్చుతు



న్నాయని తెలిపారు.

**ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత.**

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో పూర్తి పారదర్శకతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిభ, అర్హత, కష్టపడి చదివే విద్యార్థులకు న్యాయమైన అవకాశాలు లభించేలా నియామక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. 14 డీఎస్సీలు ద్వారా ఉద్యోగాలు చేపట్టిన అనుభవం సీఎం చంద్రబాబు నాయుడుకి ఉందన్నారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టడంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని అన్నారు.

**సమాజంలో గురువుల పాత్ర ఎంతో కీలకం.**

ఏ రంగంలో ప్రతిభ చూపిన వ్యక్తి వెనుకనైనా గురువుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని మంత్రి అన్నారు. విద్యార్థులను కేవలం పరీక్షలకు సిద్ధం చేయడం కాకుండా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా విద్యకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తోందని, బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి స్వయం ఆధారితంగా ఎదగాలని ఆకాంక్షించారు.

**వైసీపీ పాలనలో విద్యార్థులకు నష్టం జరిగిందని విమర్శ.**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాల ప్రభావం విద్యార్థులపై పడిందని మంత్రి విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ఇటువంటి పరిస్థితులకు తావులేకుండా విద్యా సంస్థల్లో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**142 మంది విద్యార్థుల దత్తత.**

పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉన్నత ఆశయంతో 142 మంది విద్యార్థులను దత్తత తీసుకుని వారి విద్యకు అండగా నిలుస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ఆర్థిక పరిస్థితులు ప్రతిభావంతులైన విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదన్నదే తమ లక్ష్యమన్నారు.

**రామచంద్రపురంలో 50 జాబ్‌మేళాలు.**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రామచంద్రపురంలో ఇప్పటివరకు సుమారు 50 జాబ్‌మేళాలు నిర్వహించి, దాదాపు 4 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో కూడా పరిశ్రమలు, సంస్థలతో సమన్వయం చేసుకుని మరిన్ని ఉద్యోగ అవకాశాలు తీసుకువస్తామని చెప్పారు. యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వం కార్యాచరణ కొనసాగిస్తోందన్నారు.

**ప్రభుత్వ విద్యకు మరింత భరోసా.**

కూటమి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థకు మరింత భరోసా కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే కళాశాలలను సందర్శించి ముఖాముఖి నిర్వహిస్తున్నామని, వారి అభిప్రాయాలు, అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవెల్లి శివ, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, కూటమి పార్టీల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతపై విద్యార్థుల్లో చైతన్యమే లక్ష్యం

### -30న వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు -అక్టోబర్ 2న విజేతలకు బహుమతులు-అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించేందుకు హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లతో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రకాష్ పాల్గొని పోటీల నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యంపై పాఠశాలల నిర్వాహకులతో చర్చించారు. పట్టణంలోని ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొనేలా చర్యలు



తీసుకోవాలని సూచించారు. ముందుగా ఆయా పాఠశాలల్లోనే పాఠశాల స్థాయి పోటీలు నిర్వహించాలని అధికారులు సూచించారు. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేసి, పురపాలక కార్యాలయంలో నిర్వహించే పోటీల్లో పాల్గొనేలా చూడాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లకు సూచించారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. స్వచ్ఛతపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి సృజనాత్మకతను వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని క్రాంతి కుమార్ పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే ప్రతి విద్యార్థికి పురపాలక శాఖ తరపున పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు నగదు బహుమతులు అందించనున్నట్లు వెల్లడించారు. పోటీలను ఈ నెల 30వ తేదీన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అక్టోబర్ 2న జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు క్రాంతికుమార్ తెలిపారు. పాఠశాలలన్నీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పురపాలక శాఖకు సహకరించాలని కోరారు. స్వచ్ఛత అనేది కేవలం పారిశుధ్య సిబ్బంది బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నతనం నుంచే విద్యార్థుల్లో పరిశుభ్రత, పరిసరాల పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, విద్యాశాఖ, పురపాలక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# హిందూపురం అభివృద్ధికి రూ.30 కోట్లు

### -కుప్పం నుంచి సీఎం చంద్రబాబు వర్చువల్ గా శంకుస్థాపన ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.30 కోట్ల నిధులు మంజూరు చేసింది. రాష్ట్రంలోని పట్టణాల రూపురేఖలను మార్చే లక్ష్యంతో 26 జిల్లాల్లోని 123 మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న భారీ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ నిధులను కేటాయించారు. కుప్పం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్ విధానంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాభివృద్ధి పనులకు సుమారు రూ.11,359 కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపడుతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. హిందూపురం పట్టణంలో నిర్వహించిన వర్చువల్ కార్యక్రమానికి మున్సిపల్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు హాజరయ్యారు. పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుప్పం నుంచి ముఖ్యమంత్రి



పాల్గొన్న వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం హిందూపురం పట్టణ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల నాయకులు, అధికారులు పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీ, ఇతర పట్టణ మౌలిక వసతులకు సంబంధించి అవసరమైన పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడం ద్వారా ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో రహదారులు, తాగునీరు, మురుగునీటి వ్యవస్థ, పట్టణ మౌలిక వసతులు తదితర రంగాల్లో భారీ స్థాయిలో పనులు చేపడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. హిందూపురం వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న నివాస ప్రాంతాలకు అనుగుణంగా మౌలిక వసతులను విస్తరించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో మంజూరైన రూ.30 కోట్ల నిధులతో చేపట్టే పనులను నాణ్యతతో, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్‌కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పంట రుణాలను మాఫీ చేయాలి

### -కరువు జిల్లాగా ప్రకటించాలి -విన్నవించిన రైతు సంఘం నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా లో రైతులకు సంబంధించిన అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నేతలు ధనాపురం వెంకటరామిరెడ్డి, సిద్ధారెడ్డిలు మాట్లాడుతూ, ఎలినో ప్రభావంతో జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దీంతో రైతులు పంటలు సాగు చేసి లక్షలాది రూపాయలు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వెంటనే తగిన చర్యలు తీసుకొని శ్రీ సత్య సాయి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా లోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు నివారణ చర్యలను కోరారు. జిల్లాలో చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పంటలు ఎండిపోయి, పంట



లే వేయకుండా విత్తనం వేయడానికి వర్షం రాక నష్టపోయారని నష్టం పోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించాలని కోరారు. అలాగే పాడి రైతులు పశుగ్రాసం, నీరు లేక పశువులు అమ్ముకుంటున్నారని వెంటనే ప్రభుత్వం గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేసి పశుగ్రాసాన్ని రైతులకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ప్రతి రైతు కూలీకి ఉపాధి హామీ పథకం కింద 200 రోజులకు తక్కువ కాకుండా పని కల్పించాలని కోరారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజులు మాఫీ చేయాలని, ఉపాధి లేని చేతి వృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోము కుమార్, శ్రీనివాసులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడోరోజూ కొనసాగిన వినాయక నిమజ్జనం

### -మరో 15 విగ్రహాలు మిగిలాయి..

### -రేపటికీ కొనసాగే అవకాశం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో వినాయక నిమజ్జనోత్సవాలు మూడోరోజు కూడా కొనసాగాయి. నిమజ్జనం కోసం ఇంకా సుమారు 15 వినాయక విగ్రహాలు మిగిలి ఉండటంతో కార్యక్రమం మరోరోజు కూడా కొనసాగే పరిస్థితి నెలకొంది. మూడు రోజులుగా నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతుండటంతో పోలీసులు, మున్సిపల్ అధికారులు నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జన కార్యక్రమాలను సాయంత్రం 6 గంటల వరకే నిర్వహించనున్నట్లు అధికారులు నిర్వాహకులకు సూచిస్తున్నారు. ఆ తర్వాత నిమజ్జనాలను నిలిపివేసి మరుసటి రోజు తిరిగి ప్రారంభిస్తామని స్పష్టం చేస్తున్నారు. దీంతో మిగిలిన విగ్రహాల నిర్వాహకులు తమ వంతు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా కొంతమంది విగ్రహాల నిర్వాహకులు తమ గణపతిని చివరిగా నిమజ్జనం చేయాలనే ఉద్దేశంతో పరస్పరం వాదోపవాదాలకు దిగుతున్నారు. దీంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని నిర్వాహకులకు సర్దిచెబుతున్నారు. ఒక్కో విగ్రహాన్ని క్రమపద్ధతిలో నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన ప్రాంతంలో పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం మిగిలిన విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో నిమజ్జనోత్సవాలు రేపటి వరకు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీసు, మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది.



# నిషేధిత ప్లాస్టిక్ ను విక్రయిస్తే కఠిన చర్యలు

### -మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

### -రూ.32 వేలు జరిమానా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ ను విక్రయించినా, ఉపయోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్ హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆదేశాల



మేరకు మంగళవారం పట్టణంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 235 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని రూము 32వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లను విక్రయించడం జరుగుతోందని, అలాంటి వాటిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి విక్రయాలు నిర్వహిస్తే దుకాణాల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు కూడా అవగాహన పెంచుకొని నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్లు శంకర్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆదిలక్ష్మిని మంగళవారం ముద్దిరెడ్డిపల్లి దక్షిణ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో భావ వికాసం, భావవ్యక్తీకరణ కోసం ఆదిలక్ష్మి ఎంతో కృషి



చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆమె తీసుకొన చర్యలు ఎనలేని చెప్పారు. క్రమశిక్షణ, అంకితభావంతో ఆదిలక్ష్మి విధులు నిర్వహించడంతో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందాలని పేర్కొన్నారు. అనంతరం ఆదిలక్ష్మిని వికాసం కమిటీ ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి షీరోస్ పుస్తకాన్ని అందించగా ఉపాధ్యాయులు ఆదిలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధామణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

### - : ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు





త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని, ఏ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి శ్రీనివాసరావు, ఆమ్ ఆద్మీ ప్రతినిధి మసూద్ వలి, కాంగ్రెస్ ప్రతినిధి ఇమామ్, సిపిఐ(ఎం) ప్రతినిధి రామాంజనేయులు, బిజెపి శ్యామ్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరు మండల రైతులకు తరి భూముల నిబంధనలు సడలించాలి

### అనంతపురం బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామంజి యాదవ్

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో కాల్వల కింద సాగవుతున్న తరి భూముల రైతులకు ప్రభుత్వ నిబంధనలు సడలించాలని అనంతపురం బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని రైతులు కాల్వల కింద భూములను సాగు చేస్తున్నారని, అయితే గత కొంతకాలంగా కాల్వలకు సాగునీరు రావడం లేదని తెలిపారు. రెవెన్యూ రికార్డుల్లో మాత్రం ఆ భూములు ఇప్పటికీ తరి భూములుగానే ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసేటప్పుడు 3 ఎకరాలకు మించి తరి భూమి ఉంటే అనర్హులుగా , ప్రకటిస్తున్నారు, దీనివల్ల పేద, మధ్య తరగతి రైతులు నష్టపోతున్నారు, కాల్వలకు నీరు వస్తేనే తరి, లేకపోతే అది వర్షాధార భూమిలాంటిదేనని అన్నారు. కాబట్టి రైతుల కష్టాలను, వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, 3 ఎకరాల నిబంధనను సడలించి 5 ఎకరాల వరకు అర్హత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవందించండి

### -కే.బి.హళ్ళి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం ఆదేశించారు. మంగళవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని కె.బి. హళ్లి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పనితీరును పరిశీలించారు. అలాగే పీహెచ్‌సీలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులు, ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను పరిశీలించి, సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి "సేవా సంకల్ప అభియాన్" లక్ష్యాలు, ఉద్దేశాలు, ప్రజలకు అందించాల్సిన ఆరోగ్య సేవలపై పీహెచ్‌సీ సిబ్బందికి డీఎంహెచ్ఓ అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన, సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించేందుకు సేవాభావంతో, సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ పరిధిలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పనితీరు, ఆరోగ్య సూచికలు, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని ఆరోగ్య పరిమితులను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రికార్డుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని ఆరోగ్య సూచికలను మెరుగుపరిచేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డా. ఎస్. జయంత్ నాయక్, డా. ఎస్. షిఫా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు లో పసిపాపను బెదిరించి భారీ దోపిడీ

### పసికందు గొంతుపై కత్తి పెట్టి ఇల్లంతా కారం పొడి చల్లి భయభ్రాంతులకు గురిచేసి 40 తులాల బంగారం, నగదు అవహరణ

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో పట్టపగలే దారుణ దోపిడీ చోటుచేసుకుంది. పసికందు గొంతుపై కత్తి పెట్టి భయభ్రాంతులకు గురిచేసి భారీగా నగలు, నగదును దుండగులు దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళితే కసాపురం రోడ్డు పరిధిలోని కోయనగర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మనోజ్‌కుమార్, నివేదిత దంపతులు తమ ఏడాది కుమార్తె ఐశ్వర్యతో నివసిస్తున్నారు.



ఆదివారం మనోజ్‌కుమార్ హైదరాబాద్‌కు, ఆయన తండ్రి వ్యక్తిగత పనిపై వేరే ప్రాంతానికి వెళ్లారు. దీంతో కోడలికి తోడుగా ఉండేందుకు మనోజ్ తల్లి పద్మావతి తమ వద్ద ఉన్న బంగారంతో పాటు అక్కడికి వచ్చారు. సోమవారం సాయంత్రం సమయంలో ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించిన ముగ్గురు దుండగులు ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడ్డారు. నివేదితను టవల్‌తో బంధించి, ఏడాది వయసున్న చిన్నారి మెడపై కత్తి ఉంచి బెదిరింపులకు దిగారు. అడ్డుకోబోయిన అత్త పద్మావతిని బెడ్‌రూమ్‌లో బంధించి గడియ పెట్టారు. బాధితురాలిని గాయపరిచి, చిన్నారిని హతమారుస్తామని హెచ్చరించడంతో భయపడిన నివేదిత ఆభరణాలతో పాటు బీరువా తాళాలు అప్పగించారు. దుండగులు సుమారు 40 తులాల విలువైన బంగారు ఆభరణాలు, రూ. 2 లక్షల నగదును దోచుకున్నారు. అనంతరం పోలీసులు, జాగిలాలు ఆనవాళ్లు గుర్తించకుండా ఉండేందుకు ఇల్లంతా కారంపొడి చల్లి అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

# ఇది అమెరికా గ్రాండ్ కాన్యన్ కాదు.. మన గండికోట!

## పెన్నా నది చెక్కిన అద్భుత లోయ.. రాతికొండల మధ్య ప్రకృతి సృష్టించిన మహాద్భుతం

ప్రజాభూమి పోరుమామిళ్ల :
అమెరికాలోని గ్రాండ్ కాన్యన్‌ను తలపించే అద్భుతమైన లోయ మన ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది. అదే కడప జిల్లాలోని గండికోట. ఎర్రటి రాతి కొండల మధ్య నుంచి పెన్నా నది ప్రవహిస్తూ సృష్టించిన ఈ సహజ లోయను చూస్తే ప్రకృతి శిల్పకళకు అబ్బురపడాల్సిందే. అందుకే గండికోటను తరచూ "భారతదేశ గ్రాండ్ కాన్యన్"గా అభివర్ణిస్తారు. పెన్నా నది చెక్కిన లోయ: గండికోట ప్రాంతంలో కనిపించే లోయ ఒక్కరోజులో ఏర్పడింది కాదు. వేలాది, లక్షలాది సంవత్సరాలుగా పెన్నా నది ప్రవాహం, వరదలు, వాతావరణ ప్రభావం, రాళ్ల సహజ క్షయం వంటి భౌగోళిక ప్రక్రియలు కలిసి ఈ లోయ రూపుదిద్దుకోవడానికి దోహదపడ్డాయి. నదీ ప్రవాహం రాతి పొరలను క్రమంగా కోస్తూ, బలహీనమైన భాగాలను తొలగిస్తూ ముందుకు సాగింది. కాలక్రమేణా నది మార్గం చుట్టూ ఉన్న లోయ మరింత లోతుగా, విశాలంగా మారింది. ఒకప్పుడు సాధారణ రాతి భూభాగంగా ఉన్న ప్రదేశం.. ప్రకృతి శక్తుల నిరంతర కృషితో నేడు అద్భుతమైన గండికోటగా రూపాంతరం చెందింది. "చుక్క చుక్కగా సముద్రం.." అన్న సామెతకు ప్రకృతి చరిత్రే సాక్ష్యంగా నిలిచినట్టుగా, పెన్నా నది నిరంతర ప్రవాహం రాతిని సైతం మార్చివేసింది. రాళ్ల మధ్య ప్రకృతి రహస్యం గండికోటలోని ఎర్రటి ఇసుకరాయి, గట్టి రాతి పొరలు, లోతైన గార్జ్ వంటి భౌగోళిక నిర్మాణాలు ఈ ప్రాంతానికి ప్రత్యేక రూపాన్ని ఇచ్చాయి. ఒక వైపు ఎత్తైన కొండలు.. మరోవైపు లోతైన లోయ.. మధ్యలో వెండి తీగలా కనిపించే పెన్నా నది.. ఈ దృశ్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. "కాలం గొప్పది.. దాని ముందు ఎవరి బలం నిలవదు" అన్న మాటకు గండికోట భౌగోళిక చరిత్ర ఓ ఉదాహరణ. ప్రకృతి నెమ్మదిగా పనిచేసినా.. దాని ఫలితం మాత్రం శాశ్వతమైనదిగా నిలుస్తుంది. ప్రకృతి ఒడిలో చారిత్రక కోట: సహజ లోయకు తోడు గండికోటకు చారిత్రక ప్రాధాన్యమూ ఉంది. లోయ అంచున నిర్మించిన గండికోట కోట ఈ ప్రాంతానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. సహజ రాతి గోడలే కోటకు రక్షణగా నిలిచేలా ఉన్న భౌగోళిక నిర్మాణం అప్పటి పాలకులకు వ్యూహాత్మకంగా ఎంతో ఉపయోగపడింది. అందుకే "కొండంత అండ ఉంటే కొదవేముం ది" అన్న సామెత గండికోటకు అక్షరాలా



సరిపోతుంది. ప్రకృతి నిర్మించిన రాతి గోడలే ఈ కోటకు సహజ రక్షణ కవచంగా నిలిచాయి.

**చూసిన కొద్దీ కొత్త అందం:**
సూర్యోదయం సమయంలో రాళ్లపై పడే కాంతి, సాయంత్రం సూర్యాస్తమయంలో ఎర్రటి కొండలపై మెరుస్తున్న వెలుగులు గండికోటకు భిన్నమైన అందాన్ని ఇస్తాయి. లోయ అంచున నిలబడి పెన్నా నదిని చూస్తే ప్రకృతి ఎంత అద్భుతమైన శిల్పి అనిపిస్తుంది. "ప్రకృతి ముందు మనిషి ప్రతిభ చిన్నదే" అనే భావన కలిగించే ప్రదేశం గండికోట. ఇది కేవలం ఒక పర్యాటక ప్రాంతం కాదు.. భూమి తన చరిత్రను రాళ్లపై రాసుకున్న సహజ భౌగోళిక గ్రంథం.

**మన గండికోట.. మన గర్వకారణం :**
అమెరికా గ్రాండ్ కాన్యన్ ప్రపంచ ప్రసిద్ధి పొందితే.. మన గండికోట కూడా ప్రకృతి, చరిత్ర, భౌగోళిక వైవిధ్యాల సమ్మేళనంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. పెన్నా నది ప్రవాహం, రాతికొండల నిర్మాణం, లోయ అందం, కోట చరిత్ర---అన్ని కలసి గండికోటను ఆంధ్రప్రదేశ్‌లోని అరుదైన పర్యాటక గమ్యస్థానంగా నిలబెట్టాయి. "ఇంటి పంటకు విలువ తెలియదు" అన్న సామెతలా మన చుట్టూ ఉన్న ప్రకృతి అద్భుతాల విలువను మనమే గుర్తించాలి. గండికోటను సందర్శించడమే కాదు.. దాని సహజసౌందర్యాన్ని కాపాడుకోవడం కూడా మన బాధ్యత. ఇది అమెరికా గ్రాండ్ కాన్యన్ కాదు.. మన గండికోట! పెన్నా నది చెక్కిన రాతి కావ్యం.. ప్రకృతి రాసిన అద్భుత చరిత్ర!

వ్యాసరచన : బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల.

# అంగన్‌వాడీ ఉత్సవాల నిర్వహణపై ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మితో చర్చ

## పోరుమామిళ్లలో అంగన్‌వాడీ ఉత్సవాల షెడ్యూల్‌పై సమీక్ష



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా నిర్వహించనున్న అంగన్‌వాడీ ఉత్సవాల కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా బద్వేలు ఏఎంసీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి, కలసపాడు ఇన్‌చార్జి నరోజు రమణ చారి, అంగన్‌వాడీ ఉత్సవాల సమన్వయకర్త, బీజేవైఎం నాయకుడు మనోహర్ రెడ్డిలు ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మితో సమావేశమై కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాల్లో నిర్వహించనున్న అంగన్‌వాడీ ఉత్సవాల షెడ్యూల్, కార్యక్రమాల సమన్వయం, అంగన్‌వాడీ కేంద్రాల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరంగా చర్చించారు. ఈ సమావేశంలో పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హరిప్రియ, రత్న కుమారి , మాధవి , చంద్రకల పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్‌వాడీ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# పాలకొండ్రాయునిపల్లెలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

## - తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు..
## - స్వామి వారిని దర్శించుకున్న పలువురు టిడిపి నాయకులు



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని బొగ్గిడివారిపల్లె పంచాయతీ పరిధి పాలకొండ్రాయునిపల్లెలో గణనాథుడి 17వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు వేద పండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు అందుకున్న గణనాథుడికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్, మండల అధ్యక్షుడు రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జి రాజానాయుడు, నియోజకవర్గ రైతు విభాగం కన్వీనర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగమునిరెడ్డి తదితరులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య అతిథులను శాలువాతో సత్కరించి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా పాలకొండ్రాయునిపల్లెలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొంటున్నానని, గ్రామ ప్రజలు ఐకమత్యంతో వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోలీస్ శాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. అన్నప్రసాద వితరణలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో మండల, గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, భోగభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలి - సిపిఐ

## విభజన హామీలు అమలు సాధనకై ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలి - సిపిఐ



ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర విభజన హామీల సాధనకై ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పాలకు ప్రభుత్వాల తీరుపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, లు పోరుమామిళ్ల మండల ముఖ్య నాయకులు కలసి పట్టణ పురవీధుల్లో సిపిఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనం వెతికి తీయడం, జన్ దన్ యోజన కింద ప్రతి పేదవాడికి అకౌంట్లో డబ్బులు జమ చేస్తానని నమ్మబలికి, ఏడాదికి నిరుద్యోగ యువతకు కోటి ఉద్యోగాలు ఇస్తామని, ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, నిత్యవసర వస్తువుల ధరలు కట్టడి చేస్తామని, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని, పోలవరం పూర్తి చేసి రైతులకు హామీ ఇవ్వడం, ఎరువులు, పురుగుల మందుల రేట్లు ఎంతైనా పెంచుకోండి,మాకు రావలసిన వాటా మాకు పంపించండి, మహిళలకు పెద్దపీట వేస్తామని, నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఇలాంటి ఎన్నో హామీలు అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం మూడోసారి అందలమెక్కి, కార్మికుల 44 చట్టాలను 4 లేబర్ కోడ్లను మార్చి కార్మికుల గొంతుపై మరణ శాసనం చేయడం సిగ్గుచేటు అన్నారు. అరకొర నీళ్ళతో రైతు వరి పంట సాగు చేసుకుంటే యూరియా, ఫాస్ట్ పెట్టు, పురుగుల మందులు రేట్లు పెంచడమే కాకుండా వారికి కొరత రూపంలో అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అదేవిధంగా నిరుద్యోగ భృతి నెలకు 3000 ఎప్పుడు ఇస్తారు, విద్యార్థుల ఉద్యోగాలు మాట ఏమిటి, ప్రాజెక్టులకు నిధులు ఒక్క రూపాయి ఇవ్వకపోవడం ఏమి వలగపెట్టారని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏమి చేశారు, చెప్పాలని కోరారు. మూడు సంవత్సరాలకు ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోవడం, గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి జాగా బాత్రూం కు కూడా సరిపోదు, అధికారంలోకి వచ్చిన వెంబడి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు,, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం, నెరవేర్చగా పోవడమే కాకుండా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ నాయకుల మూడుముక్కలాటగా నీది గొప్ప నాది గొప్ప అని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు ఎలాంటి మేలు చేయకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం,, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలపై, ప్రజల అవసరాలు తీర్చడంలో నిమగ్నం అవ్వాలని లేనిపక్షంలో రేపు జరగబోయే స్థానిక సంస్థల్లో మీరు తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు పాలక ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కోడూరు కేశవ, సఫా, జాకొబ్, ప్రసాద్, చెన్నయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ముఖ్యమంత్రులిచ్చిన పులివెందులకే తాగునీరు ఇవ్వలేకపోయారు - బీటెక్ రవి

## -జడ్పీటీసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎర్రబల్లి చెరువుకు నీళ్లు తెచ్చి చూపించాం




ప్రజాభూమి, పులివెందుల
ఇద్దరు ముఖ్యమంత్రులు చేసిన పులివెందులకే తాగునీరు ఇవ్వలేకపో యారని, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాము వచ్చి చేసి చూపించామని పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, అన్ని మున్సిపాలిటీలతో పాటు పులివెందులను సమగ్రంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లలో మున్సిపాలిటీ నిధులు ప్రజా అవసరాలకు కాకుండా ఇతర ప్రయోజనాలకు మళ్లించారని ఆరోపించారు. వైఎస్సార్ విగ్రహాలు తొలగించి మళ్లీ ఏర్పాటు చేయడం, మున్సిపల్ బస్టాండ్‌ను కూల్చి కొత్తది కట్టడం, పాత మార్కెట్లో రూములు కూల్చి కొత్తవి కట్టడంతో ప్రజాధనం వృథా అయిందన్నారు. ఎర్రబల్లి చెరువుకు నీళ్లు ఇవ్వలేకపోయినా బోటింగ్ పేరుతో భారీగా ఖర్చు చేశారని, యూజీడీ పేరుతో రోడ్లు తవ్వి పనులు పెండింగ్‌లో పెట్టారని విమర్శించారు. రాణి తోపు, శ్రీరామ హాల్ రోడ్డు తదితర పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేస్తామని, అమృత్ పథకం ద్వారా తాగునీటి సమస్య పరిష్కారానికి కలెక్టర్, అధికారులు, మెగా సంస్థతో ప్రతి వారం సమీక్ష చేసి ప్రాజెక్టును పూర్తి చేసే దశకు తెచ్చామని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు అభివృద్ధికి నిధులు ఇస్తున్నారని, ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి పులివెందులను అందంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. పులివెందులలో 10 ఏళ్లుగా నివసిస్తున్న అర్హులైన కుటుంబాలకు యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. నగరిగుట్టలో 3,000 ఇళ్లు, రెండు జయమ్మ కాలనీలు, రాజారెడ్డి కాలనీల్లో హౌస్ నంబర్ ఉన్నా ఓనర్ పేరు లేకపోవడం, కరెంట్ బిల్లు కడుతున్నా రికార్డుల్లో పేరు లేకపోవడం వంటి సాంకేతిక సమస్యలను తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, సబ్ రిజిస్ట్రార్‌తో చర్చించి పరిష్కరించి రిజిస్ట్రేషన్ చేస్తామని, దీనివల్ల బ్యాంకు రుణాలు, ఆస్తి విక్రయానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

# కరువు సహాయ చర్యలు వెంటనే చేపట్టాలి

## కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి
## పంట రుణాల రీ షెడ్యూల్, చెల్లింపుల గడువు
## పొడిగించాలి-డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి



ప్రజాభూమి,కడప సిటీ :
ఎల్ నీనో, వర్షాబావ పరిస్థితులపై సమీక్షలకే పరిమితం కాకుండా తక్షణమే కరువు సహాయ చర్యలు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు.మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యలయం నుండి ఒక ప్రకటన విడుదలచేస్తూ,వైయస్సార్ కడప జిల్లాలో సరాసరి వర్ష పాతం 28.8 మిల్లీమీటర్లు కాగా, కలసపాడుమండలంలో అసలు వర్షమే కురవలేదని అన్నారు. కరువు మండలాల ప్రకటనను ఆలస్యం చేయకుండా వెంటనేప్రకటించి ప్రత్యేకప్యాకేజీ అమలు చేయాలని కోరారు.వర్షాభావంతో నష్టపోయిన ఆహార పం టలకు ఎకరాకు 25 వేలు, ఉద్యాన వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల చొప్పున పరిహారంఇవ్వాలనిడిమాండ్ చేశారు.కౌలు రైతులను గుర్తించి పంటల బీమా, ఇన్ పుట్సబ్సిడీ ఇవ్వాలని కోరారు. కరువు పరిస్థితుల్లో పంట రుణాల రీ షెడ్యూల్, చె ల్లింపుల గడువు, పొడిగిం పు వంటి చర్యలు ప్రభుత్వం బ్యాంకింగ్ వ్యవస్థలు చేపట్ట లని విజయ జ్యోతి డిమాం డ్ చేశారు.

# యూజీడీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

## వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంపై ఆందోళన - యర్రగుడిపల్లె, నాగులకట్టలో మనోహర్ రెడ్డి పర్యటన
## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత - మున్సిపల్ అధికారులతో సమన్వయం చేస్తాం: మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని ఎర్రగుడిపల్లె, నాగులకట్ట తదితర ప్రాంతాల్లో నెలకొన్న యూజీడీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని వైఎస్ మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు శ్రీనివాస హాల్ వెనుక కాలనీలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో మంగళవారం ఆయన స్థానిక నాయకులు పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్ లతో కలిసి పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. వర్షపు నీరు నిలవకుండా, ఇళ్లలోకి చేరకుండా డ్రైనేజీ, యూజీడీ వ్యవస్థను పరిశీలించి మున్సిపల్ అధికారులతో సమన్వయంతో శాశ్వత చర్యలు చేపడతామని, తాగునీటి సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ పర్యటనలో మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకులు కోళ్ల భాస్కర్, సాలవేముల బాబు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉత్సవాల నిర్వహణపై ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మితో చర్చ

పోరుమామిళ్లలో అంగన్‌వాడీఉత్సవాల షెడ్యూల్‌పై సమీక్ష



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా నిర్వహించనున్న అంగన్‌వాడీ ఉత్సవాల కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా బద్వేలు ఏఎంసీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి, కలసపాడు ఇన్‌చార్జి నరోజు రమణ చారి, అంగన్‌వాడీ ఉత్సవాల సమన్వయకర్త, బీజేవైఎం నాయకుడు మనోహర్ రెడ్డిలు ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మితో సమావేశమై కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాల్లో నిర్వహించనున్న అంగన్‌వాడీ ఉత్సవాల షెడ్యూల్, కార్యక్రమాల సమన్వయం, అంగన్‌వాడీ కేంద్రాల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరంగా చర్చించారు. ఈ సమావేశంలో పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హరిప్రియ, రత్న కుమారి , మాధవి , చంద్రకల పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్‌వాడీ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# గుంతలమయంగా రామస్వామిపల్లె రహదారి

## - చినుకు పడితే చెరువులను తలపిస్తున్న రహదారి..
## - రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామస్వామిపల్లెకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. వర్షం కురిస్తే గుంతల్లో నీరు చేరి రహదారి చెరువులను తలపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రావెల్, మట్టి తరలించే భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగించడం వల్లే రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని రైతులు తెలిపారు. ఈ మార్గం ద్వారా వేల ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులు తమ పొలాలకు వెళ్లడంతో పాటు, పండించిన ధాన్యాన్ని తరలించేందుకు కూడా ఇదే రహదారిని వినియోగిస్తున్నారు. రహదారి అధ్వానంగా మారడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయమై ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులును వివరణ కోరగా, మందపల్లి, రామస్వామిపల్లెకు వెళ్లే రహదారి భారీ వాహనాల రాకపోకలతో దెబ్బతిన్నట్లు రైతులు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. భారీ వాహనాలు రాకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.



తిరుపతి,చిత్తూరు 8
బుధవారం 23 సెప్టెంబరు 2026

## డ్రైవింగ్ లైసెన్స్‌కు మొబైల్ నంబర్ అనుసంధానంపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,



డ్రైవింగ్ లైసెన్స్‌కు మొబైల్ నంబర్‌ను సెప్టెంబర్ 25లోపు అప్‌డేట్ చేయకపోతే లైసెన్స్ రద్దవుతుందని, చెల్లుబాటు కోల్పోతుందని సోషల్ మీడియా, వాట్సాప్‌లలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని రవాణా శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు ఈ ప్రచారాన్ని నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అయితే రవాణా శాఖ సేవలు, చలానాలు, రెన్యువల్ తదితర సమాచారాన్ని సకాలంలో పొందేందుకు డ్రైవింగ్ లైసెన్స్‌కు ప్రస్తుత మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవడం ప్రయోజనకరమని తెలిపారు. ధ్రువీకరించని సందేశాలను ఇతరులకు ఫార్వర్డ్ చేయకుండా, రవాణా శాఖకు సంబంధించిన సమాచారాన్ని అధికారిక వర్గాల ద్వారా మాత్రమే నిర్ధారించుకోవాలని వాహనదారులకు సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణకు కమిటీ ఉండాలి

### -ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమవతి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు



గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు విందూరు సెక్టార్ పరిధిలోని నెల్లటూరు అంగన్‌వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషక మాసం కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో ఎస్‌కే మెహబూబీ ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ బి. హైమవతి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మెనూ బోర్డును ప్రదర్శించి, లబ్ధిదారుల హక్కులు, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పిల్లలకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూపర్‌వైజర్ సూచించారు. "మన అంగన్‌వాడీ--మన బాధ్యత" అనే అంశంపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం నాణ్యత, నిర్వహణ, పిల్లలకు అందుతున్న సేవలను కమిటీ పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నెయ్యి హైమవతి, సహాయకులు ఎన్. శోభారాణి, ఎన్. సిద్ధమ్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవల నాణ్యతపై కమిటీ సభ్యుల భాగస్వామ్యం అవసరం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు, అశోక్‌నగర్ సెక్టార్ పరిధిలోని పీఎస్‌ఆర్ పార్క్ అంగన్వాడి కేంద్రంలో "సమాజ భాగస్వామ్యం మరియు జవాబుదారితనం" థీమ్--3లో భాగంగా అంగన్వాడి నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రోజువారీ పిల్లల హాజరు, అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న సేవల నాణ్యత, పోషకాహారం, పరిశుభ్రత తదితర అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ సందర్భంగా సీడీపీఓ ఎస్‌కే మెహబూబీ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల అభివృద్ధిలో నిర్వహణ కమిటీ సభ్యుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారాన్ని కమిటీ సభ్యులు స్వయంగా రుచి చూసి, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన సేవలపై కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించాలని కోరారు.సూపర్‌వైజర్ ఆర్. సుజనా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో హాజరు నమోదైన పిల్లలందరూ ప్రతిరోజూ కేంద్రానికి వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల హాజరు పెంపొందించేందుకు నిర్వహణ కమిటీ సభ్యులు కూడా సహకరించాలని తెలిపారు. అలాగే అంగన్వాడి కేంద్ర పరిశుభ్రతతో పాటు పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన అలవాట్లపై పిల్లలు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.అంగన్వాడిశ్రీ కేంద్రంలో పిల్లలకు అందుతున్న సేవలను సమాజం, నిర్వహణ కమిటీ సభ్యులు కలిసి పర్యవేక్షించడం ద్వారా పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, హాజరు మరియు సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త సుభాషిణి, అంగన్వాడి సహాయకురాలు, ఆశా కార్యకర్త, అంగన్వాడి నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 30 కోట్లతో గూడూరు పట్టణ అభివృద్ధి ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గూడూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరిగాయని గత వైసిపి ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి లేదని పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హైబ్రిడ్ యూనిటీ మోడల్ నావీ ద్వారా వర్చువల్ గా మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని నాయకులు కార్యకర్తలు వీక్షించారు అభివృద్ధి పనుల శిలాఫలక బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గతంలో నేను మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు అనేక



వార్డుల్లో సిమెంట్ రోడ్లు కాలువలు నిర్మించడం జరిగిందని టిడిపి ప్రభుత్వంలోనే అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని గుర్తు చేశారు గతంలో నన్ను ఓడించి వైసిపి పార్టీని ప్రజలు గెలిపించారని అయితే ఐదు సంవత్సరాలలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నావీ ద్వారా మున్సిపాలిటీకి 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని పట్టణంలోని పార్కులు సిసి రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని అన్నారు జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు తెలుసుకోవాలని ప్రతిపక్ష పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పార్కులు పలు వార్డుల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈసమావేశంలో కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, భాస్కర్ రెడ్డి ,రహీం,పులిమి శ్రీనివాసులు, శివకుమార్ ,చంద్రమౌళి , శ్రీనివాసులు మునిగిరీష్, దయాకర్, ప్రణీత్ యాదవ్, బాలకృష్ణ నాయుడు,వెంకటేశ్వరరాజు,ఇజ్రాయిల్ ,పెంచలయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఔషధ ప్రతికూల ప్రతిచర్యలపై అవగాహన - చైతన్యం

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం వెంకట్రామాపురంలోని ఎన్ఎస్ఎస్ విభాగం- ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం, సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మరియు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజ్ సంయుక్తంగా 6వ జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాలను సెప్టెంబర్ 17 నుండి 23 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, తిరుపతిలోని మంగళంలో గల ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం (పి హెచ్ సి)లో ఏడిఆర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుమానిత ప్రతికూల ఔషధ ప్రతిచర్యలను గుర్తించడం, నమోదు చేయడం మరియు నివేదించడం గురించి ఆరోగ్య సిబ్బందికి మరియు సమాజానికి అవగాహన కల్పించడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది.శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ సురక్షితమైన ఆరోగ్య సంరక్షణ పద్ధతులను నిర్ధారించడంలో ఏ డి ఆర్ (ఔషధ ప్రతికూల ప్రతిచర్యలు) పై అవగాహన కల్పించడం మరియు ప్రజలలో చైతన్యం కలిగించడం యొక్క ప్రాముఖ్యతను మరియు ఫార్మకోవిజిలెన్స్ అనేది కేవలం ఆరోగ్య సంరక్షణ సంస్థలకే పరిమితం కాదని, ఇది వైద్యులు, ఫార్మసిస్టులు, నర్సులు, ఇతర ఆరోగ్య సంరక్షణ నిపుణులు, రోగులు మరియు సమాజంతో కూడిన సామూహిక బాధ్యత అని ఉద్ఘాటించారు. ఫార్మ్.డి విద్యార్థులు, ఔషధాల వల్ల కలిగే దుష్ప్రభావాల (ఏ డి ఆర్)పై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ విద్యార్థులు ప్రజలతో నేరుగా సంభాషించి, ఔషధాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి సంభావ్య సంకేతాలు మరియు లక్షణాలు, ఇంకా మందులు వాడిన తర్వాత అనుకోని ప్రతిచర్య సంభవించినప్పుడు సరైన వైద్య సలహా తీసుకోవలసిన ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఏ డి ఆర్ ల ప్రాముఖ్యత, ఫార్మాకోవిజిలెన్స్ యొక్క ఆవశ్యకత మరియు మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన అవసరాన్ని వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. హేతుబద్ధమైన ఔషధ వినియోగాన్ని ప్రోత్సహించడంలో మరియు ఏడిఆర్ రిపోర్టింగ్ సంస్కృతిని బలోపేతం చేయడంలో, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణ నిపుణులుగా ఫార్మ్ డి విద్యార్థుల ముఖ్యమైన పాత్రను కూడా ఈ వేడుకలు నొక్కిచెప్పాయి. సమాజంతో ప్రత్యక్ష సంభాషణల ద్వారా, అనుమానిత ప్రతికూల ఔషధ ప్రతిచర్యలను నివేదించడం అనేది రోగి భద్రతలో ఒక ముఖ్యమైన భాగమని మరియు ఔషధాలను వైద్య ఆచరణలోకి ప్రవేశపెట్టిన తర్వాత వాటి నిరంతర పర్యవేక్షణకు ఇది దోహదపడుతుందని విద్యార్థులు సందేశాన్ని అందించారు. ప్రిన్సిపాల్ డా. ఎం. నిరంజన్ బాబు, కరస్పాండెంట్ శ్రీమతి ఎం. సుమలత, జాతీయ ఫార్మకోవిజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించినందుకు విద్యార్థులను అభినందించారు. ఫార్మకోవిజిలెన్స్ అవగాహనను తరగతి గదులకే పరిమితం చేయకుండా సమాజంలోకి తీసుకువెళ్లడంలో విద్యాసంస్థల పాత్రను కూడా వారు ప్రశంసించారు.




## తిరుపతి జిల్లాలో రూ.206 కోట్ల విలువైన పనులను ప్రారంభించిన సీఎం

### హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ద్వారా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం-: జిల్లా కలెక్టర్ డా .ఎస్ వెంకటేశ్వర్లు

ప్రజా భూమి ప్రతినిధి -తిరుపతి





పట్టణాల రూపురేఖలు మార్చేలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లల్లో వివిధ అభివృద్ధి పనులను కుప్పం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా పట్టణ స్థానిక సంస్థలల్లో రూ.11,359 కోట్ల విలువైన పనులకు, 123 మున్సిపాలిటీల్లో రూ.7469 కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ , మున్సిపల్ కమిషనర్ జయకృష్ణ, తుడా చైర్మన్ డాలర్ దివాకర్, ఎస్ వి బి సి చైర్మన్ శ్రీధర్ వర్మ,, పనబాక లక్ష్మి, నరసింహ యాదవ్, రుద్రకోటి శివ, వివిధ బోర్డు నెంబర్లు చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పనులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సుమారు రూ.5,800 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో సుమారు రూ.206 కోట్ల విలువైన పనులు ప్రారంభమవుతున్నాయని, ఒక్క తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోనే రూ.106 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం, సెంట్రల్ మీడియాన్ల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్ తదితర మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, పారిశుద్ధ్యం, భద్రతతో పాటు మెరుగైన పట్టణ వాతావరణం అందించడమే ఈ పనుల ప్రధాన లక్ష్యమన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో అభివృద్ధి పనుల అంచనా వ్యయంలో 40 శాతం నిధులను ప్రభుత్వం ముందస్తుగా సమకూర్చగా, మిగిలిన 60 శాతం మొత్తాన్ని కాంట్రాక్టర్ పెట్టుబడిగా సమకూర్చుతారని కలెక్టర్ తెలిపారు.

కాంట్రాక్టర్ సమకూర్చిన మొత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు వడ్డీతో సహా విడతల వారీగా చెల్లించే విధానం అమల్లో ఉంటుందని పేర్కొన్నా రు. ఈ విధానం ద్వారా ప్రభుత్వంపై ఒకేసారి అధిక ఆర్థిక భారం పడకుండా, అవసరమైన పట్టణ మౌలిక వసతుల పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తద్వారా ప్రజలకు రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర సౌకర్యాలు త్వరితగతిన అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే పనుల అమలు, నిధుల చెల్లింపుల్లో నిర్దేశిత విధానాలను పాటిస్తూ పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు కూడా ఆర్థిక భరోసా కల్పించే విధంగా హెచ్ ఏ ఎం విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా అమలు చేస్తూనే, పట్టణ ప్రాంతాల్లో దీర్ఘకాలికంగా అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. హెచ్ ఏ ఎం వంటి వినూత్న విధానాల ద్వారా పట్టణాల అభివృద్ధిని వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య పందుల స్వైర విహారం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



గూడూరు రెండో పట్నం గాంధీ నగర్ లో జన నివాసాల వద్ద పందులు వదిలిన వాటి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నెల్లూరు జిల్లా గూడూరు రెండో పట్నం గాంధీ నగర్ లో గూడూరు రెండో పట్నానికి చెందిన పందులు పెంపకం దారులు గాంధీనగర్ నివాస గృహాల వద్ద వదిలి వేస్తున్నందున స్థానిక ప్రజలకు అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వర్షాలు కూడా మొదలయ్యాయని గాంధీనగర్ లోని పందులను తక్షణం ఊరు చివర ఉంచేలా చర్యలు తీసుకోవాలని గతంలో మున్సిపల్ కమిషనర్ గారు పందులు పెంపకం దారులకు కొంతభూమి కేటాయించి అక్కడ పెంచుకోమని ఆదేశాలు ఇచ్చారని కానీ పందులు పెంపకం దారులు అక్కడ పెంచకోకుండవాటినీ గాంధీనగర్ ఇళ్ల వద్ద వదిలి వేస్తున్నారు మున్సిపల్ అధికారులుతమ సిబ్బంది ద్వారా ఊరి చివరకి తరలించాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## పాత బస్టాండా.. ఆటో స్టాండా..?

### -బస్సులు తగ్గాయి -ఆటోలు పెరిగాయి!

### -ట్రాఫిక్ గందరగోళం.. అధికారుల మౌనం

### -ప్రయాణికులు, వాహనదారులకు తప్పని తిప్పలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణంలోని పాత బస్టాండు పరిసరాలు రోజురోజుకూ ఆటోల అడ్డాగా మారుతున్నాయి. బస్సులు రాకపోకలు సాగించే ప్రాంతంలోనే పెద్ద సంఖ్యలో ఆటోలు నిలిపివేయడంతో ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండు ప్రాంగణం, ప్రధాన రహదారులపై ఆటోలు ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. బస్సుల సంఖ్య తగ్గుతుండగా ఆటోల సంఖ్య పెరగడంతో పాత బస్టాండు పరిస్థితి ఆటో స్టాండ్‌ను తలపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ఆటోల పార్కింగ్‌పై ఆర్టీసీ, పోలీసు అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.



## గాజులమండ్యం గ్రామ పంచాయతీలో ఆరోగ్య ప్రచార కార్యక్రమాలపై సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట( రూరల్) గ్రామ పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు, రేణిగుంట మండలం గాజులమండ్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి భరత్ కుమార్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా కుష్టు వ్యాధి నిర్మూలన ,జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణపై ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు.సమావేశంలో పంచాయతీ కార్యదర్శి భరత్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం కింద శ్రీకాళహస్తి డివిజన్ వ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుండి 24 వరకు జరుగుతున్న మొదటి విడత సర్వేను గ్రామంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నవారిని ముందస్తుగా గుర్తించి నివేదిక అందించాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందేలా చూడాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఈ మాత్రలను పంపిణీ చేసి, పిల్లలలో రక్తహీనత నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములై ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గాజులమండ్యం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.




తిరుపతి జిల్లాలోని యువతలో సృజనాత్మకత, ప్రతిభ, సాంస్కృతిక నైపుణ్యాలను వెలికితీసే లక్ష్యంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ నందు జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్ ను సెట్విన్ సీ ఈ ఓ తో కలసి యశ్వంత్ కుమార్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈ నెల 23 న ఉదయం 9.00 గం.లకు శ్రీ వేంకటేశ్వర పశు వైద్య కళాశాల ఆడిటోరియం న ప్రారంభం అవుతుందని, జిల్లాలోని 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ యువజన ఉత్సవాల్లో పాల్గొనవచ్చని తెలిపారు. యువజన ఉత్సవాలలో భాగంగా జానపద నృత్యం, జానపద గీతం, పెయింటింగ్, వీధి నాటకం, కథ రచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను తదుపరి రాష్ట్ర స్థాయి, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపికయ్యే విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణం, భోజనం, వసతి తదితర సదుపాయాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన, ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# వైభవం..శ్రీకల్యాణ వెంకన్న రథోత్సవం..!

**-బ్రహ్మరథంపై ఊరేగిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు -అశ్వవాహనంపై కల్కి అవతారంలో స్వామి దర్శనం**





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు మంగళవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు బ్రహ్మరథంపై ఊరేగారు. గోవింద నామస్మరణలతో బ్రహ్మరథాన్ని భక్తులు ముందుకు లాగుతుండగా స్వామి, అమ్మవార్లు అభయ హస్తంతో దీవెనలను అందించారు. ఆలయం నుంచి బయలుదేరిన బ్రహ్మరథానికి ఉప్పు, మిరియాలు చల్లుతూ భక్తులు కర్పూర హారతులతో స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవారి రథోత్సవం ముందు వృషభాలు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా కళాకారులు, చెక్క భజనలు, కేరళ వాయిద్యాలు, కళాకారుల దేవతా రూపాలతో శోభాయమానంగా సాగింది. ప్రధాన ఆలయం నుంచి ఉదయం 7గంటలకు బయలుదేరిన స్వామి వారి బ్రహ్మరథం 11.30 గంటలకు తిరిగి ఆలయం వద్దకు చేరుకుంది. సుమారు 4.30 గంటల పాటు స్వామి వారి బ్రహ్మరథం గ్రామంలోని పురవీధుల్లో తిరుగుతూ భక్తుల నుంచి పూజలు అందుకుంది.

**అశ్వవాహనంపై కల్కి అవతారం**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు అశ్వవాహనంపై కల్కి అవతారంలో మంగళవారం రాత్రి భక్తులకు దర్శనమిచ్చారు. కలియుగంలో దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు స్వామి వారు కల్కి అవతారం ధరించి అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులను పాప విముక్తులను చేశారు. మనసుని పరవశింప చేసే గోవింద నామాలు.. ఆధ్యాత్మిక అనుభూతిని ఇనుమడింపజేసే వేద పండితుల మంత్రాలు.. శ్రవణానందకరంగా మంగళ వాయిద్యాలు.. కన్నుల పండువుగా కళాబృందాల నృత్య అభినాయలు.. ఠీవిగా ముందుకేగుతున్న అశ్వాలు.. అడుగడుగునా కర్పూర హారతుల నడుమ మలయప్ప స్వామి కల్కి అవతారంలో అశ్వ వాహనంపై భక్తులను కటాక్షించారు. ఈ వాహన సేవల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

**నేడు వేడుకగా చక్రస్నానం..**

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో తొమ్మిదవ రోజు బుధవారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల మధ్యన చక్రతాళ్వార్ కు పుష్కరిణిలో చక్రస్నానం చేయించనున్నారు. పుష్కరిణి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించిన తరువాత పుష్కరిణిలో చక్రతాళ్వార్ ను నీటి ముంచుతారు. బ్రహ్మోత్సవాలలో ఆఖరి ఘట్టంగా చక్రస్నానం నిర్వహించడం ఆనవాయి తీ. అదే రోజు సాయంత్రం జరిగే ధ్వజ అవరోహణంతో బ్రహ్మోత్సవాలకు ముగింపు పలుకుతుంది.

# ఎమ్మెల్యే చొరవతో కరెంట్ పోల్స్ ఏర్పాటు....

## నెమళ్లూరు బుజ్జి, 22వార్డు ఇంచార్జ్.



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
గత కొన్ని సంవత్సరాలుగా కరెంట్ పోల్స్ లేక స్థానిక 22వ వార్డు ఎన్టీఆర్ నగర్ లో కొండపైన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు సర్వీస్ లైన్ ఇంటికి తీసుకోవాలంటే కర్రలు నాటుకొని వాటి సహాయంతో చాలా దూరం సర్వీసులను తీసుకోవలసిన పరిస్థితి ఉండేది. వర్షాకాలంలో కరెంటు షాక్ కు గురవుతామని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యేవాళ్లు. వార్డులోని కరెంట్ పోల్స్ సమస్యను వార్డు ఇంచార్జ్ నెమళ్లూరు బుజ్జి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ కరెంటు అధికారులకు వెంటనే కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయమని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అవసరమైన ప్రతి చోట కరెంట్ పోల్స్ ను ఏర్పాటు చేశారు. కరెంటు ఏఈ చెంచు కృష్ణ పర్యవేక్షణలో కరెంటు పోల్స్ ను ఏర్పాటు చేశారు. గత 30 సంవత్సరాల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకి కరెంటు అధికారులకు వార్డు ప్రజలు ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేసి ఎమ్మెల్యే పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ నెమళ్లూరు బుజ్జి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు చెంబేటి బాలయ్య, శంకరయ్య, శేఖర్, లోకేష్, పవన్, తేజ, మరియు లైన్ ఇన్స్పెక్టర్ మునిరాజా, వాజిద్,జానకిరామ్, మరియు కాంట్రాక్టర్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు పెట్టినా స్పందనేదీ..?

- **తాగునీటి సమస్యపై అధికారుల తీరును ప్రశ్నించిన గూడూరు జడ్పీటీసీ యామిని**
- **మూడు నెలలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోరా..?**



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నారని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోతే ప్రజలకు సమాధానం ఎవరు చెప్పాలని గూడూరు జడ్పీటీసీ ఊటికూరి యామిని ప్రశ్నించారు.నెల్లూరులో మంగళవారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ గూడూరు మండలంలోని 19 పంచాయతీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మూడు నెలల క్రితమే సంబంధిత అధికారులకు తన అధికారిక లెటర్‌హెడ్‌పై వినతులు అందజేసినట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తీవ్రమయ్యే అవకాశం ఉందన్న ముందస్తు అంచనాతోనే బోరువెల్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఆరు గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు సంబంధిత అధికారులు కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యత అని, సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాడటమే తమకు తెలిసిన మార్గమని యామిని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను జడ్పీ సీఈఓ దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తే, సంబంధిత అధికారి సమావేశానికి హాజరుకాకపోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు.తన పదవీకాలం ముగిసేలోపు తనను నమ్మి గెలిపించిన ప్రజలకు సాధ్యమైనంత సేవ చేయాలన్నదే తన లక్ష్యమన్నారు.ముందస్తు జాగ్రత్తగా బోరువెల్స్,వాటర్ ప్లాంట్ల కోసం అధికారులను పలుమార్లు సంప్రదించినా ఫలితం లేకపోవడంతో ప్రజల తరఫున ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తన అధికారిక లెటర్‌హెడ్‌పై సమర్పించిన తాగునీటి సమస్యల వినతులను పరిశీలించి,గూడూరు మండలంలోని 19 పంచాయతీల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని యామిని కోరారు.

# ఆర్థిక వికాసమే లక్ష్యంగా గ్రామీణ బ్యాంక్ రుణాలు

## : ఏపీ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె. ప్రమోద్ కుమార్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ వర్గాల ప్రజలకు సకాలంలో రుణ సదుపాయాలు అందించి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రధాన లక్ష్యమని బ్యాంక్ ఛైర్మన్ కె. ప్రమోద్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.శ్రీకాళహస్తిలో నిర్వహించిన బ్యాంక్ క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలు ( ఎస్ హెచ్ జిఎస్ ),లఘు,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు ( ఎం.ఎస్ ఎం ఇ ),రిటైల్ రంగానికి చెందిన లబ్ధిదారులకు భారీ ఎత్తున రుణ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డిఎం) జె. రవి కుమార్,రీజనల్ మేనేజర్ ఎన్. కామేశ్వర రావులతో కలిసి ఛైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు రూ.70 కోట్ల ఎస్‌హెచ్‌జి రుణాలు,రూ.6 కోట్ల ఎంఎస్‌ఎంఈ రుణాలు,రూ.4.50 కోట్ల రిటైల్ రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.అలాగే వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ రూ.87 లక్షల హార్వెస్టర్ రుణాన్ని కూడా అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ పారిశ్రామికవేత్తలు, రైతులు,మహిళలు లభించిన రుణాలను ఉత్పాదక కార్యకలాపాలకు వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు,పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వైభవంగా అల్లి గంగమ్మకు ప్రత్యేక పూజలు

**అమ్మవారి సేవలో పాల్గొన్న టిడిపి నాయకులు. -అమ్మవారికి సారే సమర్పించిన బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి.**





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం
మండలంలోని అనుపల్లి ముసల్ రెడ్డి ఇండ్ల సమీపంలో ఉన్న అల్లి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అనుపల్లి పంచాయతీలోని 9 గ్రామాల ప్రజలు అమ్మవారికి ప్రతి యాట నిర్వహించే వార్షిక ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నెమలిగుంటపల్లి గ్రామంలో నుండి స్వర్గీయ బోడి రెడ్డి రూప సుందర్ రెడ్డి కుమారుడు బోడు రెడ్డి నిరంజన్ రెడ్డి ఇంటి నుండి అమ్మవారికి సారే తీసుకొచ్చారు. సాయంత్రం మూడు గంటలకు అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి. పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలనుండి ప్రజలు విశేషంగా పాల్గొని అమ్మవారికి దూపుదీప నైవేద్యాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అల్లి గంగమ్మకు అనుపల్లె, నెమ్మలగుంటపల్లె, గడ్డి కింద పల్లి, గడ్డికింద పల్లి ఆది ఆంధ్ర వాడ, అనుపల్లె హరిజనవాడ, గోకులాపురం, గోకులాపురం ఎస్టీ కాలనీ, ఉప్పులి వంక, రామిరెడ్డి ఇండ్లు, కనిపిరెడ్డి ఇండ్లు, ముసల్ రెడ్డి ఇండ్లు. రేకల చేను, చెరువు కాడ ఇండ్లకు సంబంధించిన ప్రజలందరూ అమ్మవారికి కోలాహలంగా, డప్పులు, టపాకాయలు పేలుస్తూ, ఓం శక్తి నామ స్మరణాల నడుమ ఊరేగింపుగా పొంగళ్లు తీసుకొచ్చి దేదీప్యమానంగా పూజలు నిర్వహించారు ఆకా దేవరాజులు, బండి విజయ్ కుమార్ రెడ్డి, కే కుమార్, కామసాని విజయ్ భాస్కర్ రెడ్డి, గుర్రం నరేష్, కామసాని మధుసూదన్ రెడ్డి, కొర్లగుంట నర్సింహారెడ్డిలు అమ్మవారికి సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను, అన్న ప్రసాదాలను పసుపు కుంకుమలను అందజేశారు. అందరికీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిపిరెడ్డి కృష్ణారెడ్డి, దేవరాజు రెడ్డి, కొర్లగుంట శివారెడ్డి, గురవారెడ్డి, భక్తులందరూ పాల్గొన్నారు.

# ఏయం పుత్తూరులో త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి పట్టణం 35 వ వార్డ్ ఏ ఎం పుత్తూరులో 3 రోజులుగా త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఏయం పుత్తూరు సంఘ సేవకులు టీ గిరి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం 35 వ వార్డ్ ఎయం పుత్తూరు 3 రోజులుగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీ త్రాగునీరు సరఫరా కావడం లేదు. పలు దపాలు మున్సిపాలిటీ అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. వెంటనే పై అధికారులు స్పందించి ఏం పుత్తూరు ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పవన్ కళ్యాణ్ దిశ నిర్దేశం



ప్రజా భూమి ప్రతినిధి
రేణిగుంట.
రాష్ట్రంలోని జనసేన పార్టీ సమన్వయ కమిటీలకు స్థానిక ఎన్నికలలో వ్యూహాల గురించి జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళవారం కాకినాడలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ నాయకుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కూటమి పార్టీ నాయకులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు. మున్సిపాలిటీ, సర్పంచ్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ విజయదుందుభి మోగించాలని అయిన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తిరుపతి పార్లమెంట్ కోర్డినేటర్స్ కిరణ్ రాయల్ ,కీర్తన ,విజయ్ కుమార్ మరియు కమిటీ సభ్యులు చినతోట నాగరాజు ,తడ శ్రీనివాసులు ,మనుబోలు గణపతి ,మాభాషా,నయీమ్ ,అనిల్ కుమార్. తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు

# వివిధ విభాగాల్లో విస్తృతమైన కొత్త ఉత్పత్తులతో ఆంధ్రప్రదేశ్‌పై తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తున్న ఎం.టి.ఆర్.







ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: శతాబ్దానికి పైగా వారసత్వంతో భారతదేశంలోని విశ్వసనీయ ఆహార బ్రాండ్లలో ఒకటైన ఎం.టి.ఆర్. వివిధ విభాగాలు మరియు విభిన్న సందర్భాలకు అనుగుణంగా విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఎన్నో సంవత్సరాలుగా మీ=కు కీలకమైన మార్కెట్‌గా కొనసాగుతోంది. ఎం.టి.ఆర్.సాంబార్ మసాలా, ఎం.టి.ఆర్.రసం మసాలా వంటి వినియోగదారుల అభిమాన ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా అనేక కుటుంబాల్లో విశ్వసనీయ స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఈ బలమైన వినియోగదారుల ఆదరణను మరింత ముందుకు తీసుకెళ్తూ, ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల అభిరుచులకు ప్రత్యేకంగా రూపొందించిన ఉత్పత్తుల శ్రేణిని ఎం.టి.ఆర్. అందిస్తోంది. ఇందులో ఎం.టి.ఆర్. మసాలా కారం, ఎం.టి.ఆర్.కారం గోల్డ్ పికిల్ చిల్లీ, అలాగే పునఃప్రవేశపెట్టిన ఆంధ్ర పొడి శ్రేణిలోని కరివేపాకు పొడి, ఇడ్లీ కారం పొడి, కంది పొడి ఉన్నాయి. పండుగల సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో, మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఎం.టి.ఆర్.తన స్వీట్స్ పోర్ట్‌ఫోలియోను కూడా మరింత విస్తరిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే ఆదరణ పొందిన మీ= గులాబ్ జామున్, మైసూర్ పాక్ ఉత్పత్తులకు కొనసాగింపుగా, వినియోగదారులకు మరింత విస్తృతమైన ఎంపికలను అందించేందుకు కాలా జామున్, డ్రై జామున్, కేసర్ బాదామ్ గులాబ్ జామున్ వంటి కొత్త రూపాలు, రుచులను పరిచయం చేసింది. అదేవిధంగా, బెల్లం మరియు నెయ్యితో తయారు చేసిన ప్రీమియం మైసూర్ పాక్ వేరియంట్లు, మైసూర్ పాక్ డేట్ బైట్స్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇవి పండుగల వేడుకలు, బహుమతుల అందజేత మరియు ప్రత్యేక సందర్భాల్లో ఆస్వాదించేందుకు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌పై ఎం.టి.ఆర్. నిబద్ధత గురించి ఎం.టి.ఆర్. సునయ్ భాసిన్ మాట్లాడుతూ, “ఆంధ్రప్రదేశ్ మీ=కు అత్యంత కీలకమైన మార్కెట్లలో ఒకటి. మా వృద్ధి ప్రయాణంలో రాష్ట్రం అంతర్భాగంగా ఉంది. ఎన్నో సంవత్సరాలుగా రాష్ట్రంలోని ఆహార సంస్కృతి, వినియోగదారుల అభిరుచులను అర్థం చేసుకుని, వాటికి అనుగుణంగా ఉత్పత్తులను అందించడం ద్వారా వినియోగదారులలో గాఢమైన విశ్వాసాన్ని సంపాదించుకున్నాం. వినియోగదారుల అవసరాలు నిరంతరం మారుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు వివిధ విభాగాలు మరియు సందర్భాలకు అనుగుణంగా ప్రాంతీయంగా ప్రత్యేకమైన ఉత్పత్తుల శ్రేణిని మరింత విస్తరిస్తాం. రాష్ట్రంపై మా నిబద్ధత కేవలం ఉత్పత్తులకే పరిమితం కాదు. ఆంధ్రప్రదేశ్ అంతటా వినియోగదారులు, సమాజాలతో దీర్ఘకాలికమైన, సుస్థిరమైన సంబంధాలను నిర్మించడంపైనే మా నిబద్ధత ఆధారపడి ఉంది” అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎం.టి.ఆర్. కార్యకలాపాలు కేవలం మార్కెట్‌కే పరిమితం కావు. రాష్ట్రంలో తన కార్యకలాపాల విస్తృతిని మరింత బలోపేతం చేస్తోంది. ఇందులో గుంటూరులోని తయారీ కేంద్రంలో సామర్థ్యాల విస్తరణతో పాటు, పట్టణ మరియు గ్రామీణ మార్కెట్లలో తన విస్తృతిని మరింత పెంచుతోంది. అదనంగా, అక్షయ పాత్ర ఫౌండేషన్‌తో కలిసి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాల అందుబాటును మెరుగుపరిచేందుకు ఎం.టి.ఆర్. భాగస్వామ్య కార్యక్రమాలను చేపట్టింది. అలాగే, రాష్ట్రంలో నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాల పునరుద్ధరణకు సంబంధించిన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలన్నీ కలిసి ఆంధ్రప్రదేశ్‌లో సమాజ సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధి పట్ల మీ= చూపుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి.

## పుట్టపర్తి విమానాశ్రయంలో

# ఐటీ శాఖ నారా లోకేష్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ప్రజా భూమి శింగనమల
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈరోజు ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో సహచర ప్రజా ప్రతినిధులు, ఇతర నాయకులతో కలిసి వారికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. అనంతరం నారా లోకేష్ తో కాసేపు పలు అంశాలపై చర్చించారు.

# పారిశ్రామికవేత్తలుగా పౌల్ట్రీ రైతులు

- వాతావరణ అనుకూల పౌల్ట్రీ షెడ్ల ఏర్పాటుకు కార్యాచరణ
- ఐబీ గ్రూప్‌తో కలిసి కుప్పంలో పైలట్ ప్రాజెక్టు
- రైతులు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేలా రియల్ టైమ్‌లో అనుమతులు
- కుప్పం పౌల్ట్రీ రైతులతో ముఖాముఖీలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం

కుప్పం నియోజకవర్గంలోని పౌల్ట్రీ రైతులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో వాతావరణ అనుకూల (ఎన్విరానమెంటల్లీ కంట్రోల్డ్) పౌల్ట్రీ షెడ్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడానికి కార్యాచరణ చేపట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కుప్పంలోని పౌల్ట్రీ రైతులతో సీఎం చంద్రబాబు మంగళవారం ముఖాముఖీ అయ్యారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధి, రైతులకు అందుతున్న అవకాశాలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై ఈ ముఖాముఖిలో చర్చించారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ఎన్విరానమెంటల్లీ కంట్రోల్డ్ పౌల్ట్రీ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. రైతులను కేవలం పౌల్ట్రీ సాగుదారులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయాలన్న లక్ష్యంతో ఐబీ గ్రూప్‌తో కలిసి ఈసీ పౌల్ట్రీ షెడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పౌల్ట్రీ రంగానికి ప్రత్యేక పాలసీ

రైతులు ఎంఎస్ఎంఈలుగా ఎదగాలన్న ఉద్దేశంతో కుప్పంలో పెద్ద ఎత్తున ఈ తరహా పౌల్ట్రీ షెడ్లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఇందుకు అవసరమైన అన్ని అనుమతులను రియల్ టైమ్‌లో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రత్యేకమైన పాలసీని తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. డైరీ, పౌల్ట్రీ, ఉద్యానవనం, సెరీకల్చర్ వంటి రంగాలను ప్రోత్సహిస్తూ రైతులకు మరిన్ని అవకాశాలు




కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల్లో ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రొటీన్ అధికంగా ఉండే కోడిమాంసం, గుడ్ల వినియోగం పెరుగుతోందని చంద్రబాబు తెలిపారు. దీంతో పౌల్ట్రీ రంగానికి భవిష్యత్‌లో మరింత డిమాండ్ ఉండే అవకాశం ఉందన్నారు. కుప్పంలో ఉత్పత్తి అయ్యే పౌల్ట్రీ ఉత్పత్తులను వేగంగా ఇతర ప్రాంతాలకు తరలించేలా రోడ్డు, రైలు కనెక్టివిటీని పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. పెరుగుతున్న కనెక్టివిటీతో కుప్పం బెంగళూరుకు శాటిలైట్ టౌన్‌షిప్‌గా మారిపోయిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని కుప్పం నియోజకవర్గాన్ని వ్యాపార, పారిశ్రామికవేత్తలకు చిరునామాగా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పౌల్ట్రీతో పాటు డైరీ, ఉద్యాన, సెరీకల్చర్ రంగాల్లోనూ అవకాశలను అందిపుచ్చుకుని రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు.

# కుప్పంలో 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్' దిశగా అడుగులు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- ఎమ్ ఎస్ ఎం ఈ ప్రోత్సాహానికి బహుళ ప్రాజెక్టులు, బ్యాంకర్ల గ్యారెంటీలతో భరోసా
- ఏబీఐఎస్ కంపెనీ ప్రాజెక్ట్ ద్వారా యువతకు, రైతులకు నూతన ఉపాధి అవకాశాలు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అధికారులు, ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం:

రాష్ట్రంలో 'వన్ ఫ్యామిలీ – వన్ ఎంటర్‌ప్రెన్యూర్' (ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త) అనే వినూత్న భావన భవిష్యత్తుకు మార్గదర్శకం కానుందని, రైతులతో పాటు ప్రతి ఒక్కరూ పారిశ్రామిక ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏబీఐఎస్ ప్రాజెక్ట్ వివరాలు, ఎమ్ ఎస్ ఎం ఈ ప్రోత్సాహకంపై అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులతో కలిసి ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కుప్పం సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములైన ఆబీస్ కంపెనీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పిడి వికాస్ మర్మత్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తదితర ముఖ్య అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. సమాజంలో మారుతున్న జీవనశైలి, ఆరోగ్య స్పృహ దృష్ట్యా కార్బోహైడ్రేట్ల వాడకం తగ్గి ప్రొటీన్ ఆధారిత ఆహారానికి ప్రాధాన్యత పెరుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు శ్రేయస్సు మరియు స్థానిక ఉపాధిని దృష్టిలో ఉంచుకొని పౌల్ట్రీ, డెయిరీ, హార్టికల్చర్ రంగాలలో నూతన ఎన్విరాన్మెంట్ కంట్రోల్డ్ షెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. గతంలో లాగా పరిశ్రమల ఏర్పాటులో ఆలస్యం కాకుండా, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ద్వారా రియల్ టైమ్‌లోనే అనుమతులు మంజూరు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అప్లికేషన్ సమర్పించిన 7 రోజుల్లోనే అధికారులు క్లియరెన్స్ ఇవ్వాలని ఆదేశించారు.



సబ్సిడీలను వేగవంతంగా లబ్ధిదారులకు చేర్చేందుకు రాబోయే రోజుల్లో ఎస్క్రో ఖాతాల ద్వారా నిధులు జమ చేసే ప్రక్రియను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెస్సార్మీ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం 70%, రాష్ట్ర ప్రభుత్వం 15% చొప్పున మొత్తం 85% లోన్ గ్యారెంటీని ఇస్తున్నాయని వెల్లడించారు. బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో పెట్టుబడిదారులకు, రైతులకు పూర్తి భరోసా కల్పిస్తామని తెలిపారు. హంద్రీనీవా నీరు, 4-లేన్ జాతీయ రహదారులు, బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే కనెక్టివిటీ, కేజీఎఫ్ ద్వారా హైస్పీడ్ రైలు మార్గాలు మరియు ప్రతిపాదిత కుప్పం ఎయిర్‌పోర్టు ప్రాజెక్టులతో కుప్పం త్వరలోనే ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా మారబోతోందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన 237 మంది లబ్ధిదారులతో పాటు పౌల్ట్రీ పరిశ్రమను మరింత ఆవిష్కరణలతో విస్తరించేందుకు నాంది పలికారు. వ్యాపారంలో నమ్మకం, క్రెడిబిలిటీ మరియు క్రియేటివిటీ అత్యంత కీలకమని, కుప్పం మోడల్‌ను రాష్ట్రమంతటా పైలట్ ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# రైతులుకు ఇబ్బంది జరగనివ్వం -మంత్రి పార్థ సారథి

ప్రజాభూమి ప్రతినిధి, బాపట్ల:

రాష్ట్రంలో ఎలినినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి, గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, 2025 -26 మొదటి త్రైమాసికంలో జీవిఏ లో 2127 కోట్లతో 11వ స్థానంలో ఉన్న బాపట్ల జిల్లా ప్రభుత్వం తీసుకున్న చర్యలకు 26 - 27 మొదటి త్రైమాసకంలో 291 8 కోట్లతో 8 వ స్థానంలో రావటం ఎంతో ఆనందంగా ఉందని, ఇందుకు గాను కలెక్టర్ మరియు వారి బృందాన్ని అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎలినినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు యంత్రాంగం అంత సిద్ధంగా ఉందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 44.7% తక్కువ వర్షపాతం నమోదు అయినట్లు ఆయన చెప్పారు. మొదటి నుండి ఎలినినో ప్రభావం పై రైతులను అప్రమత్తం చేశామని, రైతులు ఏ విధమైన పంటలు వేయాలి, ఏ విధంగా సాగు చేయాలని అధికారుల ద్వారా మరియు ప్రజాప్రతినిధుల ద్వారా తెలియజేసినట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 67% మేరా సాగు జరిగినట్లు ఆయన చెప్పారు. ఆ పంటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సి చర్యలపై అధికారులతో చర్చించినట్లు ఆయన చెప్పారు. పంటలను కాపాడుకోవడానికి అదనపు ఎరువులు కావాలని వేమూరు శాసనసభ్యులు కోరిన మీదట వ్యవసాయ శాఖ నిబంధనల మేరకు అదనపు ఎరువుల కొరకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి లేఖలు పంపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. 39,862 మంది రైతులకు పిఎండిఎస్ కిట్లు అందజేసినట్లు ఆయన చెప్పారు.




పి ఎమ్ డి ఎస్ ద్వారా పశుగ్రాస అభివృద్ధి లేక వాటిని దమ్ము చేయడం ద్వారా భూసారం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా 97,890 మంది రైతులకు 113 కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమచేసినట్లు ఆయన చెప్పారు. రైతు వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ లో నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. 2014 -19 లో పట్టిసీమ నిర్మాణం ద్వారా కృష్ణా డెల్టాను కొంతమేర కాపాడుకోగలిగామన్నారు. పోలవరం నీటి ప్రవాహం తగ్గుతున్నందున అధికారులు రైతులు వద్దకు వెళ్లి అప్రమత్తంగా ఉండాలని తెలియజేయాలని సూచన చేసినట్లు ఆయన చెప్పారు. జిల్లాలో 75% ఎస్ ఎస్ ట్యాంకుల్లో 90 రోజులు సరిపడా త్రాగునీరు నింపినట్లు ఆయన చెప్పారు. 20 ట్యాంకులలో కేవలం 30 రోజులు మాత్రమే నీరు సరిపడా ఉన్నాయని, వాటిని కెడబ్ల్యూడి కాలువ ద్వారా నింపుకోవాలని ఆయన చెప్పారు. కె డబ్ల్యూ డి కాలువ ద్వారా వచ్చే నీటిని రైతులు పొలాలకు వాడుకోకుండా అధికారులు తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన చెప్పారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్లను వేసి ట్యాంకులను నింపాలన్నారు. అన్ని ట్యాంకులో 90 రోజులు నీళ్ల వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపినట్లు ఆయన చెప్పారు. ఎలినినో ప్రభావంతో మత్స్య సంపదకు కొంతమేర నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని, రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తు అంతా ఉద్యానవన పంటలపై ఆధారపడి ఉందని జిల్లా ఇన్చార్జి, గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆరోగ్య సమస్యల దృష్ట్యా రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపినట్లు ఆయన చెప్పారు. ఆయిల్ ఫామ్ మరియు వక్కలు వంటి పంటలను ప్రోత్సహించాలని, వాటిపై ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో రైతులు పామాయిల్ పంటలపై అధిక లాభాలు సంపాదిస్తున్నారని, రైతులను ఆ ప్రాంతాలకు తీసుకువెళ్లి ఆ పంటలపై అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపినట్లు ఆయన చెప్పారు. జిల్లాలో 10 వేల పామ్ ఆయిల్ మొక్కలను రైతులు అందజేసి వారిచే పంట వేయించినట్లు ఆయన చెప్పారు. జిల్లాలో 550 ఎకరాలలో పంటల వేయుటకు నిర్దేశించినట్లు, రాబోవు రోజుల్లో మరిన్ని ఎకరాల్లో ఈ పంటలను విస్తరింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపినట్లు ఆయన చెప్పారు. వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ప్రభుత్వం మత్స్యకార భరోసా ను అందించినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి, గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 14,447 మంది మత్స్యకారులకు 28.8 కోట్లు అందించినట్లు ఆయన తెలిపారు. నిజాంపట్నంలో 450 కోట్లతో ఫిషింగ్ హార్బర్ ను ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి పూర్తి చేసి మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఆయన చెప్పారు. నిజాంపట్నం దిండి గ్రామంలో ఆక్వా పార్క్ పనులు 50 శాతం పూర్తయినాయని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. త్రాగునీటితో పాటు పశుగ్రాసం కు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని మంత్రి చెప్పారు. 75% సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను రైతులకు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. పాడి రైతులకు ఇచ్చే దాన, ఎలినినో పరిస్థితుల్లో ఈ సంవత్సరం 200 టన్నులు అదనంగా కావాలని శాసనసభ్యులు కోరిన మీదట ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. పాడి పశువులను ఎలినినో ప్రభావం నుండి కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఎలినినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ, ఎక్కడా కూడా విద్యుత్ కోతలు లేకుండా అత్యధిక ధరలతో విద్యుత్తును కొనుగోలు చేసి పరిశ్రమలకు, ఇళ్లకు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. రహదారుల మరమ్మతులకు ఒక ప్రణాళిక బద్ధంగా 100% పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. బాపట్ల, చీరాల బీచ్ లను గోవా తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి, వేమూరు,చీరాల శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు, ఎం ఎం కొండయ్య, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి-శింగనమల సీపీఐ మండల నాయకులు

ప్రజా భూమి శింగనమల

సీపీఐ అద్వర్యంలో రెండవ రోజు కరువు దీక్షలు శింగనమల తహశీల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అద్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈసంధర్బంగా సీపీఐ మండల కార్యదర్శి మధు యాదవ్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా రైతు పరిస్థితులపై ఎండిపోతున్నపంట పోలాలను బోరుబావులను చూసి రైతు లందరు కన్నిటి పర్యం,తమవుతున్నారు. వేసినపంటలు చేతికోచ్చే పరిస్థితి లేదు. ఉద్యాన పంటలు కూడ అనావృష్టికీ గురై బోరుబావుల్లో నీరు అడుగంటి పోవడంతో రైతులను అదుకోవాలి తక్షణమే శింగనమల మండలాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మండలాన్ని రైతంగాన్ని, ప్రజలను ఆదుకోవాలి. కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి గ్రామీణ ప్రాంతాల్లో అవసరం ఉన్న ప్రతి గ్రామంలోనూ ఉచిత




తాగునీటి సౌకర్యం కల్పించాలి. పశువులకు పశుగ్రాసం అందించేందుకు ప్రత్యేకంద్రాలను ఏర్పాటు చేయాలి కరువు రైతులకు అన్ని రకాల బ్యాంకు రుణాలను రద్దు చేయాలి గ్రామీణ ప్రాంత కూలీలకు ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ పనులను కల్పించాలి గ్రామీణ ప్రాంతాల్లో చిన్న సన్నగా రైతులకు కూలీలకు కరువు పెన్షన్లు ఇవ్వాలి పంట నష్టపరిహారం ఇవ్వడంతో పాటు పంటల బీమాను అమలు చేయాలి అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాలి రైతులను అన్ని వర్గాల వారిని ఆదుకోవాలి. ఈ కార్యక్రమములో సీపీఐ రైతు సంఘము నాయకులు కార్యదర్శి, నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునిస్వామి,రూప్లానాయక్ ,రామాంజినేయులు, కిష్టా,రవిరెడ్డి, గంగరాజు, అదెన్న,నాగరాజు,అచారి, నాగరాజు,రామాంజి, నల్లప్ప,దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం



ప్రజాభూమి,పులివెందుల

మున్సిపల్ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పులివెందుల మున్సిపల్ పరిధిలోని 40 వార్డులకు సంబంధించిన వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాను మంగళవారం ప్రచురించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం 40 వార్డులకు సంబంధించిన ఫొటో ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 22న ప్రజల సౌకర్యార్థం అందుబాటులో ఉంచినట్లు పులివెందుల మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ ఓటర్ల జాబితాలను పులివెందుల తహసీల్దార్ కార్యాలయం, పులివెందుల మున్సిపల్ కార్యాలయం, పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రజల పరిశీలన కోసం ప్రచురించినట్లు వెల్లడించారు.

## పరిటాల శ్రీరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శింగనమల మార్కెట్ యాడ్ చైర్మన్ దండు శ్రీనివాసులు

ప్రజా భూమి శింగనమల



ధర్మవరం ఇంచార్జ్, రాష్ట్ర యువ నాయకులు, పరిటాల పరిటాల శ్రీరామ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, టీ యన్ ఎస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్, శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి, గుమ్మేపల్లి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నంది అవార్డుల ప్రదానోత్సవం

### -సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి–అమరావతి

అమరావతి లేదా విజయవాడ వేదికగా నంది ఫిల్మ్, నేషనల్ అవార్డులు.. తిరుపతిలో టీవీ అవార్డుల ప్రదానం..2025తో పాటు పెండింగ్ అవార్డులు అందించేందుకు ప్రభుత్వం అంగీకారం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో తెలుగు సినిమాకు సముచిత తెర వెనుక శ్రమకు, తెరపై నటనకు పట్టం.




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: తెలుగు సినీ రంగంలో ప్రత్యేక స్థానం పొందిన నంది అవార్డులను ఈ డిసెంబర్ లో ఇవ్వనున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కళాకారులకు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేస్తూ తెలుగు చలనచిత్ర పరిశ్రమకు సముచిత గౌరవం కల్పిస్తూ..సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం మేరకు నంది అవార్డుల వేడుకలు వైభవంగా నిర్వహిస్తామని మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మేరకు సెప్టెంబర్ లో కమిటీ ఏర్పాటు చేసి అక్టోబర్ లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని, నవంబర్ లో అవార్డులను ప్రకటించి, డిసెంబర్ లో ప్రదానం చేస్తామని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళ్తే....2025 సంవత్సరానికి అన్ని కేటగిరీల్లో నంది ఫిల్మ్, టీవీ అవార్డులను ఇవ్వాలని, దానితో పాటు 2012 నుండి 2016 వరకు ఇది వరకే ప్రకటించిన 288 ఫిల్మ్ అవార్డ్స్, 330 టీవీ అవార్డ్స్ ఇవ్వనున్నామన్నారు. అదే విధంగా 2017 నుండి 2024 వరకు సంవత్సరానికి 4 అవార్డుల చొప్పున (2 ప్రొడక్షన్, 2 స్పెషల్ జ్యూరీ) ఫిల్మ్ అండ్ టీవీ అవార్డులను ప్రదానం చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. అమరావతి లేదా విజయవాడ వేదికగా నంది ఫిల్మ్, జాతీయ చలన చిత్ర (నేషనల్ ఫిల్మ్) అవార్డులను, తిరుపతి వేదికగా నంది టీవీ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. ఈ అవార్డులన్నీ కూడా డిసెంబర్ - 2026 లోగా ఇవ్వనున్నామన్నారు.

తెర వెనుక శ్రమించిన ప్రతిభకు, తెరపై రక్తికట్టించిన నటనకు ప్రభుత్వం తరపున సత్కరించేందుకు సన్నద్ధమవుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో చలనచిత్రాలు, జాతీయ సమైక్యతపై చలన చిత్రాలు, బాలల చిత్రాలు, డాక్యుమెంటరీ చిత్రాలు, విద్యా విషయక చిత్రాలు, తెలుగు సినిమాపై రచించిన ఉత్తమ రచనలు తదితర 46 అవార్డులను నంది ఫిల్మ్ అవార్డులుగా అందించనున్నామన్నారు. నంది ఫిల్మ్ అవార్డు గ్రహీతలకు బంగారు, వెండి, కాంస్య, తామ్ర నందులు, ప్రశంసాపత్రంతో పాటు నగదు పారితోషికం అందిస్తామన్నారు. అదే విధంగా వివిధ కేటగిరీల్లో 8 గోల్డ్ మెడల్స్ ఇస్తామన్నారు. జాతీయ చలన చిత్ర అవార్డుల విభాగంలో భాగంగా ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డులు(5 లక్షలు),బి.ఎన్. రెడ్డి నేషనల్ ఫిల్మ్ అవార్డులు(2 లక్షలు),నాగిరెడ్డి అండ్ చక్రపాణి నేషనల్ ఫిల్మ్ అవార్డులు(2 లక్షలు), రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డులు(2 లక్షలు) అందించనున్నామన్నారు. ఈ కేటగిరీలో అవార్డు గ్రహీతలకు జ్ఞాపిక, సన్మాన పత్రంతో పాటు నగదు పారితోషికం అందించబడుతుందన్నారు. నంది టీవీ అవార్డుల్లో భాగంగా టెలి చిత్రాలు, టి.వీ ఫీచర్స్, టి.వీ మెగా సీరియల్స్, టి.వీ డైలీ సీరియల్స్, టి.వీ బాలల చిత్రాలు, టి.వీ డాక్యుమెంటరీ చిత్రాలు, టి.వీ సామాజిక సంబంధిత చిత్రాలు, టి.వీ విద్యా విషయక చిత్రాలు తదితర విభాగాల్లో మొత్తం 48 అవార్డులను అందించనున్నామన్నారు. నంది టీవీ అవార్డు గ్రహీతలకు బంగారు, వెండి, కాంస్య, తామ్ర నందులు, ప్రశంసాపత్రంతో పాటు నగదు పారితోషికం అందిస్తామని వెల్లడించారు కూటమి ప్రభుత్వం వచ్చాక సింగిల్ విండో విధానంలో షూటింగ్ కు అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. త్వరలోనే ఫిల్మ్ పాలసీని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రకృతి సిద్ధమైన లొకేషన్లున్న ఏపీలో అధికంగా షూటింగ్ లు చేయాలని, డబ్బింగ్ థియేటర్లు, రికార్డింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని వెల్లడించారు. తెలుగు చలనచిత్ర రంగం కేవలం వినోదాన్ని పంచే మాధ్యమం మాత్రమే కాదు... మన సంస్కృతికి, ఆత్మగౌరవానికి ప్రతిరూపం. కళను, కళాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించడమే ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నాం..ఎన్నో అద్భుతమైన చిత్రాలు, దశాబ్దాల పాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే నటన, తెర వెనుక శ్రమించిన ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణుల సేవలను గుర్తించి సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాం అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

# జిల్లాలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నాం-జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి

### - వెలిదండ్ల గ్రామంలో అవకాడో పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

ప్రజాభూమి ప్రతినిధి,కడప:
పులివెందుల నియోజక వర్గం, లింగాల మండలం, వెలిదండ్ల గ్రామంలో రైతు కర్నా వరదారెడ్డి సాగు చేస్తున్న అవకాడో పంటను మంగళవారం జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా అవకాడో తోటను సందర్శించిన కలెక్టర్, పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, దిగుబడి, మార్కెట్ ధరలు, రైతుకు లభిస్తున్న ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు.అవకాడో వంటి అధిక పోషక విలువ కలిగిన ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. పంట ఎంపిక నుంచి సాగు, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, కోత అనంతర నిర్వహణ, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలను ఉద్యానశాఖ అధికారులు అందించాలని ఆదేశించారు.అలాగే అవకాడో సాగుకు అనుకూలమైన భూములు, నీటి వనరులు ఉన్న




ప్రాంతాలను గుర్తించి, ఆసక్తి ఉన్న రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అవకాడో సాగును విస్తరించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉద్యాన పంటల ప్రోత్సాహకాలు, రాయితీలు మరియు ఇతర పథకాలపై రైతులకు పూర్తి సమాచారం అందించి, అర్హులైన రైతులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వెలిదండ్ల గ్రామంలో అవకాడో సాగు చేస్తున్న రైతు అనుభవాలను ఇతర రైతులకు కూడా తెలియజేసి, జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరిచే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంటకు మార్కెటింగ్ సదుపాయాలు, గిట్టుబాటు ధరలు లభించేలా రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, పంట ఉత్పత్తిని నాణ్యతా ప్రమాణాలతో మార్కెట్‌కు తీసుకెళ్లే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుబ్రమన్నేశ్వర రావు, ఉద్యాన శాఖాధికారి హరి ప్రసాద్, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, ఎపిఎంఐపి పిడి శ్రీ రమణ, మాజీ శాసన మండలి సభ్యులు రవీంద్ర నాద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డినగర్‌లో వీధి కుక్కల స్వైర విహారం

### పాదచారులు, ద్విచక్ర వాహనదారుల బెంబేలు.. పట్టించుకోని అధికారులపై ప్రజల ఆగ్రహం

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల మండల పరిధిలోని రంగసముద్రం పంచాయతీ రెడ్డినగర్ మొదటి లైన్‌లో వీధి కుక్కల 20 నుండి 40 వరకు కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కల కారణంగా పాదచారులు, చిన్నపిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. రెడ్డినగర్ మొదటి లైన్‌లో రాత్రి, పగలు తేడా లేకుండా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాల వెంట కుక్కలు పరుగులు తీయడం, ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో వాహనదారులు అదుపుతప్పే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు ఒంటరిగా వీధుల్లోకి రావాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారని పేర్కొంటున్నారు. చీకటి వీధుల్లో మరింత భయం వీధి కుక్కల సమస్యకు తోడు వీధిలైట్లు సక్రమంగా వెలగకపోవడం కూడా స్థానికులకు మరో



సమస్యగా మారింది. రాత్రి వేళల్లో వీధులు చీకటిగా ఉండటంతో కుక్కలు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొంటోందని ప్రజలు అంటున్నారు. వీధిలైట్లను వెంటనే పరిశీలించి పనిచేయని లైట్లను మరమ్మతు చేయాలని కోరుతున్నారు. చెత్త సేకరణపై కూడా అసంతృప్తి అదేవిధంగా రెడ్డినగర్‌లో చెత్త సేకరణ వాహనాలు నిర్ణీత సమయానికి రావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇళ్ల వద్ద చెత్త పేరుకుపోవడం, వీధుల్లో చెత్త కనిపించడం వల్ల పరిసరాల పరిశుభ్రత దెబ్బతింటోందని అంటున్నారు. చెత్తను సక్రమంగా తొలగించకపోవడం వల్ల వీధి కుక్కలు చెత్త కుప్పల వద్ద గుమిగూడుతున్నాయని, దీంతో కుక్కల బెడద మరింత పెరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి**

వీధి కుక్కల నియంత్రణ, వీధిలైట్ల నిర్వహణ, చెత్త సేకరణ వంటి ప్రాథమిక సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యలను పలుమార్లు తెలియజేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడద కారణంగా ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి కాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు, పాదచారులు, ద్విచక్ర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే రెడ్డినగర్ మొదటి లైన్‌లో పనిచేయని వీధిలైట్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు, చెత్త సేకరణ వాహనాలు క్రమం తప్పకుండా నిర్ణీత సమయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల భద్రత, పారిశుద్ధ్యం విషయంలో అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు చేపట్టాలని రెడ్డినగర్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము

ప్రజా భూమి కడప సిటీ
జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము సందర్భ శీగా వై .ఎస్.ఆర్.జిల్లా కలెక్టర్ఆదేశాల మేరకు డిఆర్ఓ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగినది.జాతీయ నులి పురుగుల నిర్మ లన దినము సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 01 నుండీ 02 సంవత్సరాలలోపు పిల్లలకు 200 మిగ్రా. 03 నుండీ 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఆల్బెండజోల్ 400 మిగ్రా. మాత్రలు పాఠశాలలు, కళ శాలలు, అంగన్వాడి కేంద్ర ములలో మధ్యాహ్న భోజన తరువాత మింగిస్తారు. పాఠ శాలలకు వెళ్ళని పిల్లలు అ గన్ వాడి కేంద్రములలో మి గించడం జరుగుతుంది .ఈ సందర్భంగా అన్ని పాఠశాల లు,అంగన్వాడి కేంద్రాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత,గోర్లు కత్తిరిం చుకోవడం,భోజనానికి ము శీదు,మల విసర్జన తరువా త చేతులు సబ్బుతో కడు క్కోవడం కాళ్ళకు చెప్పులు ధరించడం,బహిరంగ ప్రదేశా లలో మలవిసర్జన చేయకుం డా మరుగు దొడ్లను వాడట ావంటి అంశాలపై ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పిస్తారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల లు,ప్రభుత్వ, ప్రైవేటు కళ్ళా శాలలు,అంగన్ వాడి కేంద్రాలలో 1 నుండి 19 సంవత్స రాలలోపు పిల్లలకు 25.శ9. 2026తేదీన, 05.10.2026 తేదిన నులి పురుగుల నివా రణ మందు మింగిస్తారు.వై ద్య ఆరోగ్య సిబ్బంది, ఉపా ధ్యాయులు,తల్లి దండ్రులు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి కార్యకర్తలు, స్వయం సహాయక బృందాలు, కలసి ఈ కార్యక్రమాన్ని విజయవ శీతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యశాఖదికారి, ప్రాజె క్ట్ డైరెక్టర్ ఐసీడీస్,జడ్పీ సీఈఓ ,జాయింట్ డైరెక్టర్ ,సో షల్వెల్ఫేర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, మెడికల్ సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, కడప, డి సి హెచ్ ఎస్,డాక్టర్ హిమ దేవి, ఏపీ వి వి పి, డాక్టర్ ఎస్ అరిపుల్ల,పాల్గొని జాతీ య నులుపురుగుల నిర్మూ లన దినము ప్రాముఖ్యత గల గోడ పత్రాలు విడుదల చేయడం జరిగినది.




## స్మార్ట్ కిచెన్లతో మధ్యాహ్న భోజన పథకంలో నూతన అధ్యాయం-జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి,పులివెందుల
ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పరిశుభ్రమైన, వేడివేడి భోజనం అందించడమే లక్ష్యంగా గతంలో వంట ఏజెన్సీల నిర్వహణలో ఎదురైన లోపాలను అధిగమిస్తూ జిల్లాలో అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ మధ్యాహ్న భోజన పథకంలో గుణాత్మక మార్పుకు నాంది పలుకుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. మంగళవారం పులివెందుల మున్సిపల్ పాఠశాలలో నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ నిర్వహణ, అమలు తీరును జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అత్యాధునిక సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో మధ్యాహ్న భోజన పథకం చిన్నచిన్న వంట ఏజెన్సీల నిర్వహణలో ఉండడంతో పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిమాణం, సమయానికి సరఫరా వంటి అంశాల్లో కొన్ని సమస్యలు ఎదురయ్యేవని అన్నారు. ఆ పరిస్థితులకు పూర్తిగా స్వస్తి పలికేలా జిల్లాలో వినూత్నంగా సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు.జిల్లా కలెక్టర్ వెంట విద్యా శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై దాడులు గర్హనీయం

### - డీఎస్సీ-2025 ఆరోపణలపై న్యాయ విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి

### - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై వైకాపా నేతలు దాడులకు పాల్పడటం గర్హనీయమని ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ.. విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద సోమవారం స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు, వైకాపా శ్రేణుల మధ్య రెండున్నర గంటలపాటు ఉద్రిక్తత చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. కర్రలు, రాడ్లు, కోడిగుడ్లతో దాడులకు పాల్పడటం సరికాదన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో, అహింసా మార్గంలో నిరసనలు చేపట్టాలని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచించారు. డీఎస్సీ-2025 నియామకాలపై వచ్చిన ఆరోపణలపై న్యాయ విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో కరువు,తాగునీరు, సాగునీరు, నిత్యావసర ధరల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి అధికార, ప్రతిపక్ష పార్టీలుపరస్పర ఆరోపణలకు పరిమితంకావడం శోచనీయమన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు.



## చంద్రబాబుకు పులివెందులపై చిత్తశుద్ధి లేదు

### - హైబ్రిడ్ మోడల్ ఎన్నికల స్టంట్: వైసీపీ నేతలు

### గత అభివృద్ధిని తొలగించడం తప్ప కొత్తగా చేసిందేమీ లేదు

ప్రజాభూమి,
పులివెందుల
పులివెందులపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదని, గతంలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను తొలగించడం తప్ప కొత్తగా చేసిందేమీ లేదని వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, నూరుల్లా, షబ్బీర్, బాబావలి, సుదర్శన్ విమర్శించారు.మంగళవారం బాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి హెచ్ ఏ ఎమ్ కింద రూ.20 కోట్లతో పనులు చేపడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనని ఆరోపించారు.ప్రైవేట్ పెట్టుబడులు తెచ్చే చిత్తశుద్ధి ఉంటే పెట్టుబడి పెట్టే సంస్థలు కార్యక్రమంలో ఎందుకు కనిపించలేదని ప్రశ్నించారు. మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కేంద్ర జల్ జీవన్ మిషన్ కింద వైఎస్ జగన్ హయాంలో ప్రారంభమైందని, దీని అంచనా రూ.480 కోట్లు కాగా 2026 ఆగస్టు నాటికి 96% పనులు పూర్తయ్యాయని తెలిపారు.వైఎస్ కుటుంబ హయాంలోనే పులివెందులను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని, గత రెండున్నరేళ్లుగా కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నా ఎంపీ నిధులతో ఎంపీ అవినాష్ రెడ్డి అభివృద్ధి పనులు చేస్తున్నారని చెప్పారు. మెడికల్ కాలేజీ సీట్ల విషయంలో తీసుకున్న నిర్ణయాలు కూటమి వైఖరికి నిదర్శనమని, రెండున్నరేళ్లుగా ఒక్క రూపాయి ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు రూ.20 కోట్లు అంటే ప్రజలు నమ్మరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు వైఎస్ కుటుంబం వైపే ఉంటారని పేర్కొన్నారు.



## ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం, వైకాపాను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు

### పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం - బీటెక్ రవి

### ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుండే సైనికుల్లా పనిచేయాలని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి పిలుపునిచ్చారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. సమస్యలను సావధానంగా విని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని అన్నారు. వైకాపాను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మినిమం టైమ్ స్కేల్ అందరికీ వర్తింపజేయాలి

### - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌కు సీఐటీయూ వినతి

ప్రజాభూమి, వేంపల్లె
ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా జనరల్ సెక్రటరీ బి. మనోహర్ కోరారు. మంగళవారం ట్రిపుల్ ఐటీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్‌ను కలిసి పీఆర్సీ, మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని మనోహర్ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ, శానిటేషన్, హౌస్ కీపింగ్, ల్యాబ్ అటెండర్లు, ప్లంబర్లు, గార్డియన్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, అటెండర్లతో పాటు ఆయా శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని కోరినట్లు పేర్కొన్నారు. 2022-23కు సంబంధించిన పీఆర్సీ, పెండింగ్‌లో ఉన్న అరియర్స్‌ను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై డైరెక్టర్‌తో చర్చించినట్లు పేర్కొన్నారు. వినతిపై స్పందించిన ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



## నేడు మండల స్థాయి వైసీపీ సన్నాహకసమావేశం

### పుట్లూరు మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు
స్థానిక సంస్థల ఎన్నికలు ఇతర ప్రాధాన్యత అంశాలపై పుట్లూరు మండల స్థాయి సన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్లూరు మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రిడాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పుట్లూరు మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం ఎన్నికల కార్యాచరణతో పాటు మండలంలో చేపట్టాల్సిన ఇతర ప్రాధాన్యత అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి పుట్లూరు మండలానికి చెందిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు, మండల కమిటీ నాయకులు, మండల అనుబంధ విభాగ ప్రతినిధుల గ్రామ కమిటీ నాయకులు, గ్రామ అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.



## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ - మెస్, డార్మెట్రీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన విజిలెన్స్ కమిటీ సభ్యురాలు

### విద్యార్థులతో మాట్లాడి క్రమశిక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన

ప్రజాభూమి, పులివెందుల
కడప రోడ్డులోని బెస్తవారిపల్లె సమీపం లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలను ఏపీ స్టేట్ కన్స్యూమర్ విజిలెన్స్ కమిటీ సభ్యురాలు ఎస్. పరిదా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని మెస్, డార్మెట్రీని పరిశీలించి నిర్వహణ, పరిశుభ్రత బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, చదువుతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.పాఠశాల ఆవరణ, వసతులను పరిశీలించి వాతావరణం బాగుందని ప్రిన్సిపాల్ సి. నరసింహులు, కేర్ టేకర్ మల్లారెడ్డి, పీడీ బి. రామిరెడ్డి, పీఈటీని అభినందించారు.



ప్రజాభూమి

జనరల్

బుధవారం, సెప్టెంబర్ 23, 2026 12

# భారీ వర్షాలపై కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ కేంద్రం

**9154970454 నంబరుతో ఏర్పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అధికారుల క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా జిల్లాలోనూ వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగులు, కాలువల పరిసరాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి 24 గంటలూ పనిచేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో రెవెన్యూ, వ్యవసా యం, విద్యుత్తు, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు తదితర శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. వర్షాలు, వరదలు, నీట ముంపు లేదా ఇతర అత్యవసర పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు 91549 70454 కంట్రోల్ రూమ్‌కు తెలియజేయవచ్చన్నారు. సహాయం కోసం సంప్రదించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్తు, ఆర్ అండ్ బీ తదితర



శాఖల అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచే యాలని ఆదేశించారు.

# ఎనిమిదో రోజుకు చేరిన వీఆర్ఏల సహాయ నిరాకరణ సమ్మె

**న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి సమ్మెకు వివిధ ప్రజా, రాజకీయ సంఘాల మద్దతు**



కోడూరు,అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి
కోడూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమం ఎనిమిదో రోజుకు చేరుకుంది. తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు సమ్మెను కొనసాగిస్తున్నారు.వీఆర్ఏలు చేపట్టిన ఆందోళనకు వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కోడూరు మండల తహశీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు సమ్మె శిబిరాన్ని సందర్శించి వీఆర్ఏలకు సంఘీభావం తెలిపారు.వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. తమ సమస్యల సాధన కోసం వీఆర్ఏలు ఐక్యంగా ముందుకు సాగాలని, సహాయ నిరాకరణ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించాలని వారు సూచించారు.కార్యక్రమంలో వీఆర్ఏలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24తో ముగియనున్న జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక పదవీకాలం

**ఐదేళ్ల పదవీకాలంలో రూ.400 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు నిధులు: ఉప్పాల హారిక**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక పదవీకాలం ఈ నెల 24వ తేదీతో ముగియనుంది. ఈ సందర్భంగా ఆమె తన ఐదేళ్ల పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌గా ఐదేళ్లపాటు పనిచేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందని ఉప్పాల హారిక తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఆశీస్సులతో జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యానని పేర్కొన్నారు.తన పదవీకాలంలో జిల్లా అభివృద్ధికి సుమారు రూ.400 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు ఆమె తెలిపారు. జిల్లా పరిషత్‌కు సొంత ఆదాయ వనరులను సమకూర్చే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు, జడ్పీ సభ్యుల సహకారంతో పలు కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ పరిధిలోని ప్రస్తుత కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో జడ్పీ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు హారిక వివరించారు. జిల్లా పరిషత్‌కు నిరంతర ఆదాయం సమకూరేలా పెట్రోల్ బంకులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, కన్వెన్షన్ హాల్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జిల్లా అభివృద్ధికి సహకారం లభించిందని, అనంతరం ప్రభు త్వం మారిన తర్వాత కొన్ని అంశాల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని ఉప్పాల హారిక పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా పరిషత్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని ఆమె తెలిపారు. ఐదేళ్ల పదవీకాలంలో సహకరించిన అధికారులు, జడ్పీ సభ్యులు, సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో జిల్లా పరిషత్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉప్పాల హారిక పేర్కొన్నారు.

# ఎల్ఏ సాగరం ఎస్టీ కాలనీ వాసుల కల నెరవేరింది

**డోర్ టు డోర్‌లో కోరిన వెంటనే విద్యుత్ స్తంభాల ఏర్పాటు స్పందించిన 786 రఫీ, విద్యుత్ శాఖ అధికారులు ఎల్ఏ సాగరం కాలనీలో విద్యుత్ వెలుగులు**

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట
నాయుడుపేట పట్టణంలోని ఎల్ఏ సాగరం ఎస్టీ కాలనీలో విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం లభించింది.ఇంటింటికీ కూటమి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్ర మంలో కాలనీ వాసులు రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ విషయాన్ని వార్డు ఇన్‌చార్జి సయ్యద్ షరీఫ్, బూత్ కన్వీనర్లు ఇమానీ భాష, నాయుడుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు 786 రఫీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన 786 రఫీ నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈని కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు.దీంతో విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం సాయంత్రం ఎల్ఏ సాగరం ఎస్టీ కాలనీలో నూతనంగా రెండు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. స్తంభాల ఏర్పాటుతో కాలనీ వాసుల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది.తాము సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కరించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, 786 రఫీకి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.



# తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి : మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం అభివృద్ధికి రూ.51 కోట్ల నిధులురాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
మచిలీపట్నం పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగా ఒకేసారి రూ.51 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం సంతోషకరమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, మౌలిక వసతులతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.మంగళవారం కుప్పం నియోజకవర్గం కడపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.51 కోట్ల విలువైన పనులకు మచిలీపట్నం రైల్వే స్టేషన్ సమీపంలోని ట్రావెలర్స్ బంగ్లా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నం పట్టణంలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పట్టణ అభివృద్ధికి మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకుని పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను కోరారు.పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని, సుమారు 160 డ్రైనేజీ గ్యాప్‌లను పూడ్చేందుకు రూ.15 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. మరిన్ని డ్రైనేజీ అభివృద్ధి పనులకు అదనపు నిధులు సమకూర్చనున్నట్లు తెలిపారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ సమీపంలో రెండు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (ఎస్‌టీపీ) నిర్మాణానికి రూ.53 కోట్ల నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు.మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి రూ.7.50 కోట్ల నిధులు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. ఆధునిక సదుపాయాలతో కార్యాలయాన్ని నిర్మించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.పట్టణంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి, రోడ్ల వెడల్పు, మెడికల్ కాలేజీకి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రహదారి అనుసంధాన పనులను చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ద్వారా మెడికల్ కాలేజీ వైపు రాకపోకలు సులభతరం చేయనున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులను కూడా దశలవారీగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.పట్టణంలో పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులను పూర్తి చేసేందుకు రూ.27 కోట్లతో చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. పార్కులు, బరియల్ గ్రౌండ్లు, శ్మశాన వాటికలు తదితర ప్రజా మౌలిక వసతులను కూడా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

మచిలీపట్నంలోని ప్రధాన శ్మశాన వాటిక అభివృద్ధికి ఒక ప్రైవేటు సంస్థ సుమారు రూ.2 కోట్లతో పనులు చేపడుతోందని తెలిపారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి గతంలో శంకుస్థాపన జరిగినప్పటికీ వివిధ కారణాలతో పనులు ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనులకు అవసరమైన నిధులు మంజూరు కావడంతో నిర్మాణ ప్రక్రియ వేగం పుంజుకుందని తెలిపారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో, మంత్రి కొల్లు రవీంద్ర మంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని మచిలీపట్నం అభివృద్ధికి పలు నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు.మచిలీపట్నం–విజయవాడ రైల్వే మార్గం డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్, మచిలీపట్నం రైల్వే స్టేషన్ అభివృద్ధి, జాతీయ రహదారి విస్తరణ తదితర పనులు పట్టణ రవాణా, కనెక్టివిటీకి ఉపయోగపడతాయని కొనకళ్ల నారాయణరావు తెలిపారు. మచిలీపట్నం–విజయవాడ జాతీయ రహదారి విస్తరణతో పాటు భవిష్యత్తులో ఆరు లేన్ల రహదారిగా అభివృద్ధి చేసే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

కత్తిపూడి–ఒంగోలు కోస్టల్ హైవేతో అనుసంధానం ద్వారా తీర ప్రాంత రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు.మచిలీపట్నం పోర్టు పనులు పూర్తయి కార్యకలాపాలు ప్రారంభమైతే స్థానికంగా పారిశ్రామిక, వాణిజ్య, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ ప్రాంతాన్ని పట్టణంలోని ప్రధాన రహదారులతో అనుసంధానించేలా రహదారి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులపై ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. తద్వారా తీర ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కార్యక్రమంలో మచిలీపట్నం నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్ బేగ్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణి కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం, గడ్డం రాజు, పంతం గజేంద్ర రావు, సుధాకర్, సుశీల, కుంభ రవి కిరణ్, కీర్తి, అనిల్ తదితర నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# సామినేని ఉదయభానుని కలిసిన బుల్లెట్ ధర్మారావు

**రాధా-రంగా మిత్రమండలికి మద్దతు కోరిన బుల్లెట్ ధర్మా రావు**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
విజయవాడలో గాంధీనగర్ సెంటర్‌లో హోటల్ ఐలాపురం ఎదురుగా మా మిత్రమండలి, మా ఆర్ట్స్ అధ్యక్షులు చింతల రామారావు (బాబి), చింతల రవికుమార్ (చంటి) ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.బాబి, చంటి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, రాధా–రంగా మిత్రమండలి ఆంధ్ర–తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు బాబి, చంటి, వారి మిత్రబృందం ముఖ్య అతిథు లను దుశ్శాలువాలతో ఘనంగా సత్క రించి, స్వామివారి చిత్రపటాలు, తీర్థప్ర సా దాలను అందజేశారు. అనంతరం నిర్వ హించిన భరతనాట్యం, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ముఖ్య అతిథులు తిలకించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను సామినేని ఉదయభాను, బుల్లెట్ ధర్మారావు అభినందించారు.ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు, సామినేని ఉదయభానును



ప్రత్యేకంగా కలిసి రాబోయే విజయవాడ మేయర్ ఎన్నికల నేపథ్యంలో రాధా–రంగా మిత్రమండలికి ప్రాతినిధ్యం కల్పించేందుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. మిత్రమండలి కమిటీ సభ్యులకు 10 కార్పొరేటర్ స్థానాలు కేటాయించేలా మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.రాధా–రంగా మిత్రమండలికి బుల్లెట్ ధర్మారావు నాయకత్వం వహిస్తున్న నేపథ్యంలో ఆయనకు తమ మద్దతు ఉంటుందని సామినేని ఉదయభాను, బాబి, చంటి తదితరులు పేర్కొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మిత్రమండలి సభ్యులు, అభిమానులు కూడా ధర్మారావుకు మద్దతు ప్రకటించారు.వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# వినాయక మందిరాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు ప్రారంభించిన విక్కుర్తి

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామంలో వినాయక మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో విక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు



అన్నప్రసాదాన్ని అందించారు.అదేవిధంగా ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న విక్కుర్తి, ఘంటసాల గ్రామంలోని జగదీశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలోనూ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఘంటసాల జగదీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు విక్కుర్తి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు విక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# ఎన్డీఏ కూటమి హయాంలో పట్టణాలకు మహర్దశ

- మంత్రి సుభాష్...!
- రామచంద్రపురం అభివృద్ధికి రూ.17 కోట్ల నిధులతో పనులు.
- కోటిపల్లి-ముక్తేశ్వరం బ్రిడ్జి సాధించి తీరుతా.
- స్థానిక సమరానికి శ్రేణులు సన్నద్ధం కావాలి.





ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి మహర్దశ ఏర్పడిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలలో రూ.11,360 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం మున్సిపాలిటీ నుంచి ప్రారంభించిన కార్యక్రమానికి అనుసంధానంగా రామచంద్రపురంలోని చందమామ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్. రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ మాట్లాడారు.

**రూ.17 కోట్లతో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి**

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ద్వారా రామచంద్రపురం పట్టణంలో సుమారు రూ.17 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. కొత్త పార్కులు, సీసీ రోడ్లు, డ్రైన్లు, సెంట్రల్ డివైడర్లు, ఎల్ఈడీ లైట్లు తదితర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా రూ.3 కోట్ల సాఫ్ట్ లోన్ నిధులు, రూ.2 కోట్ల రుడా ప్రత్యేక నిధులు, రూ.1.50 కోట్ల బీపీఎస్ నిధులతో కూడా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు.

**అమృత్ 2.0తో ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు.**

అమృత్ 2.0 పథకం కింద రూ.15.70 కోట్లతో చేపడుతున్న మంచినీటి పైపులైన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మంత్రి సుభాష్ తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత పట్టణ ప్రజలకు మెరుగైన రక్షిత మంచినీరు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మున్సిపల్ డంప్‌యార్డులో సుమారు రూ.2.50 కోట్లతో డ్రై వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసి అక్టోబర్ 2 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

**అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ఎజెండా.**

అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు సమన్వయంతో సిద్ధం కావాలని, ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు చూపించి వారి ఆశీస్సులు కోరుతామని మంత్రి సుభాష్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగుతుందని అన్నారు.

**నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా.**

గత ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 27 వేల ఓట్ల మెజారిటీతో తనను గెలిపించిన రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు నిరంతరం పనిచేస్తానని మంత్రి సుభాష్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రామచంద్రపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి సువర్ణ రామచంద్రపురంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

**కోటిపల్లి-ముక్తేశ్వరం బ్రిడ్జి సాధించి తీరుతా.**

కోటిపల్లి-ముక్తేశ్వరం బ్రిడ్జి వంతెన రామచంద్రపురం ప్రాంత అభివృద్ధికి ఎంతో కీలకమైన ప్రాజెక్టు అని మంత్రి సుభాష్ అన్నారు. ఈ వంతెన సాధన కోసం ప్రభుత్వ స్థాయిలో తన వంతు కృషి కొనసాగిస్తానని, బ్రిడ్జి సాధనకు కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.

**స్థానిక సమరానికి సమాయత్తం కావాలి:సత్యం**

కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు సమగ్రంగా వివరించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కూటమి శ్రేణులకు సూచించారు.పట్టణంలోని 32 వార్డుల్లో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు.

**పశు కబేళా తరలింపుపై మంత్రి కృషికి అభినందనలు**

ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న పశు కబేళా తరలింపు విషయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషిని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజు, డిఈ శ్రీకాంత్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, గరికపాటి సూర్యనారాయణ, జాస్తి విజయలక్ష్మి, బళ్ల లక్ష్మి, దంగేటి గౌరీశంకర్, కవల నానాజీ తదితరులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం

- కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.
- టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్



ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.

పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం చేసేది కూటమి ప్రభుత్వమేనని, నిర్వాసితుల కళ్ళల్లో ఆనందాన్ని చూడాలన్న దృఢ నిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారని తెలుగుదేశం మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ పేర్కొన్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం పునరావాస కాలనీలో నిర్వాసితులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పునరావాస కాలనీలో ఏ విధమైన అసౌకర్యం లేకుండా సంతృప్తిగా గృహాలను అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, గత ప్రభుత్వ తప్పిదాలు పక్షపాత వైఖరి వంటి కారణాలతో ఎంతోమంది నిర్వాసితుల్లో సందిగ్ధం నెలకొందని అశోక్ పేర్కొన్నారు. మంగళవారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులకు అన్ని మౌలిక వసతు లతో కాలనీల నిర్మాణం పెద్ద ఎత్తున సాగుతుందని, ప్రతి నిర్వాసితులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కాలనీలకు వచ్చిన వారు కొన్ని కొన్ని సమస్యలను విన్నవించగా అశోక్ అక్కడి నుంచే ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కి విన్నవించగా సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ద్వారా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు అందించారు. ఇదేవిధంగా మున్ముందు పునరావాస కాలనీలో ఏ విధమైన చిన్న సమస్య లేకుండా సంపూర్ణ వసతులతో అప్పగించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరి ఎంతోమంది నాన్ రెసిడెన్స్ డెత్ లకు సంబంధించిన ప్యాకేజీలు అందకపోవుటకు గత ప్రభుత్వ తప్పిదాలే కారణమని, వారందరికీ కూడా న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సాధ్యమైనంత త్వరలోనే ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగనివ్వకుండా చూడగలమని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మిరియాల పుల్లారావు ని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా బుడిపిటి శంకరయ్య ను, కార్యదర్శిగా ఆకుల పోసి బాబును ఎన్నుకోవడం జరిగింది. కోయిదా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చింతపల్లి బ్రహ్మం వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పసుపు కండువా కప్పి అశోక్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కురిమెళ్ళ కృష్ణ, కార్యదర్శి కట్టం రాంబాబు, నూపా శ్రీరాములు, కరటూరి రాధాకృష్ణ, గొంది నాగేశ్వరరావు, చాపర్ల శ్రీను, కుక్కునూరు రాంబాబు, కోటిపల్లి ముత్యాలరావు, పోసి సలీం సత్తిబాబు, ఆర్ అండ్ ఆర్ కాలనీకి సంబంధించిన టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వారి పవిత్రోత్సవములు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీ అష్టభుజలక్ష్మీనారాయణస్వామి దేవస్థానం లో స్వామి వారి పవిత్రోత్సవములు వైభవముగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మూడవ రోజు ఉదయకాలంలో ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి శ్రీస్వామి వారికి స్నపన తిరుమంజనం చేసి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించు కున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరు దుకోట శంకర్ మరియు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను ధర్మకర్తల మండలిసభ్యులు, పవిత్రోత్సవకమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## దగ్గులూరు ఎంపీపీ పాఠశాలల విద్యార్థుల కుకాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో దగ్గులూరులోని మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చిన్నారుల్లో సాధారణంగా కనిపించే దంత సమస్యలు, చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలను గుర్తించి, వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచించేందుకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. పిల్లలు ప్రతిరోజూ పరిశుభ్రతను పాటించడంతో పాటు, తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్య నిపుణులు సూచించారు. దంతాలను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం, చెవి-ముక్కు-గొంతు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం వంటి అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు.వైద్య శిబిరంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ కావలి మౌని, డాక్టర్ పెనుమాక భార్గవి సాయిశ్రీ, ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డాక్టర్ యాళ్ల ప్రియాంక రమేష్ తమ విశిష్ట సేవలను ఉచితంగా అందించారు. చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో పెనుమాక రామ్మోహన్ రావు, మంగీన అరుణ, దేవరపు కాంచనమాల, సిద్ధారెడ్డి శైలజారాణి, తోట గాయత్రి,మోర్తా కుసుమతో పాటు క్లబ్ సభ్యులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన దగ్గులూరు మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రిన్సిపాల్ వేగేశిన శ్రీనివాసరాజు, ఉపాధ్యాయ బృందానికి యునైటెడ్ కాపు వనిత క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.

# రూ.82.25 లక్షలతో నారినమెరక, లక్ష్మీపాలెంలో అభివృద్ధి పనుల ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెట్టే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి మండలంలోని నారినమెరక, లక్ష్మీపాలెం గ్రామాల్లో రూ.82.25 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు కూటమి నాయకులు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నిధులు మంజూరు చేయడంతో ఈ పనులు కార్యరూపం దాల్చాయి. నారినమెరక గ్రామంలో రూ.41.75 లక్షలతో, లక్ష్మీపాలెం గ్రామంలో రూ.40.50 లక్షలతో సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, వాలు వంటి కాలువల నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులు పూర్తిగా అవడంతో గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది.

ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా మంత్రి రామానాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు. కూటమి నాయకులు రుద్రాజు సత్య నారాయణ రాజు,పి రంభద్ర రాజు,బోనం నాని, ఎం పెద్దిరాజు, కడలి గోపి,రామ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాములు నాయక్.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోటరామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ అన్నారు. ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ మంగళవారం పులిరాముడుగూడెంలో జిటిడబ్ల్యు ఆశ్రమ పాఠశాల (బాలురు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దొరమామిడి, తెల్లవారిగూడెంలలో ఆశ్రమ పాఠశాలలను సందర్శించి, ఆయా సంస్థల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా పాఠశాలలలో విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, తరగతి బోధన, వసతి, భోజనం, పరిశుభ్రత మరియు క్రమశిక్షణ అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు మరియు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బోధనా సిబ్బందితో సమావేశం నిర్వహించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి అవసరమైన చర్యలపై సూచనలు అందించారు.పి.ఆర్. గూడెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ప్రత్యేకంగా ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు అవసరమైన సమయంలో వైద్య పరీక్షలు, ఆరోగ్య పరిరక్షణ, సకాలంలో చికిత్స మరియు ఆరోగ్య అవగాహన కల్పించే విధంగా సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సందర్శించిన అన్ని పాఠశాలలలో విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్యం, క్రమశిక్షణ, పరిశుభ్రత మరియు సమగ్ర సంక్షేమం కోసం నిరంతర పర్యవేక్షణతో పాటు అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక అశోక్‌నగర్‌లోని భాష్యం హైస్కూల్‌లో విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్,మహిళా ఎస్ఐ నాగ కళ్యాణి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.గుడ్ టచ్-బ్యాడ్ టచ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ భద్రత, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, పోక్సో చట్టం,బాలనేరాలు, ఒత్తిడి నివారణ తదితర అంశాలను సులభంగా వివరించారు.ఆపద సమయంలో 112 ఎమర్జెన్సీ,1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పోలీసుల సూచనలను శ్రద్ధగా ఆలకించారు.

### అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో

## నూతన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్.

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు



కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వి జి టి ఉడా మాజీ చైర్మన్ డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన రావు మంగళవారం ఉదయం ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన్నవీడులో గల అభయాంజనేయ స్వామి వారి దేవస్థా నంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.అనంతరం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివచ్చి దాసరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విజయా డైరీ మాజీ చైర్మన్ చలసాని ఆంజనే యులు నిలువెత్తు పూల దండాను దాసరి మెడలో వేశారు. విజయవాడలో జరిగేబోర్డు మీటింగ్ కు వెళుతూ స్వామి వారిని దర్శించుకున్న దాసరిని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సేవా సంకల్ప అభియాన్‌లో ఉచిత వైద్య సేవలు

సేవా సంకల్ప అభియాన్‌లో మెగా వైద్య శిబిరం

161 మందికి ఉచిత వైద్యం.. 40 మందికి స్కానింగ్ సేవలు




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 161 మందికి ఉచిత వైద్యం, మందులు అందించడంతో పాటు గర్భిణులు, మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. మహిళా వైద్య నిపుణుల ఆధ్వర్యంలో 40 మందికి స్కానింగ్, 16 మందికి ఎక్స్‌రే, 16 మందికి గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. దంత వైద్యులు 32 మందికి, కంటి వైద్యులు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మానసిక వైద్య నిపుణులు రోగులకు కౌన్సెలింగ్ అందించారు. వీటితో పాటు సాధారణ వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఈదర గ్రామానికి చెందిన గ్రామ నాయకుడు జీఆర్‌కే రంగారావు, మాజీ సర్పంచ్ బిక్కం వెంకట నరసింహారావు హాజరయ్యారు. వైద్యాధికారులు డాక్టర్ నరేంద్రకృష్ణ, డాక్టర్ జ్ఞానసందీప్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ విఆర్ఎల అర్ధనగ్న ప్రదర్శన



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వి ఆర్ ఎ లు సహాయనిరాకరణ ఉద్యమంలో భాగంగా 7వ రోజు అర్ధనగ్న ప్రదర్శన చేస్తూస్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.తమ ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలి అని, గవురవ వేతనం తక్షణ మే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాలకొల్లు మండల వి .ఆ ర్ .ఎ లసంఘు మండల అధ్యక్షులు – రాపాక నరేష్ ,ఉప అధ్యక్షులు – దాసరి దుర్గాభవాని, సెక్రటరీ – బూర్గపు రాజు, ట్రెజరర్ – బుడితి కనకరాజు, నిడదవోలు తాతారావు, దాకరపు శివకుమార్, తాడిపర్తి వెంకటేశ్వరావు ఇంకా అనేక మంది విఆర్ఎ లు పాల్గొన్నారు.

## రూ.122 కోట్ల హెచ్ఏఎం నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

జిల్లాలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థ పరిధిలో రూ.122 కోట్ల హెచ్ఏఎం నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు.ఏలూరు నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) శంకుస్థాపన చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 121 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.జిల్లాలో ఏలూరు నగరపాలక సంస్థకు రూ.50 కోట్లు,జంగారెడ్డిగూడెంకు రూ.19 కోట్లు,నూజివీడుకు రూ.35 కోట్లు, చింతలపూడికి రూ.18 కోట్లు కేటాయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ రూ.50 కోట్లతో ఏలూరులో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టడం శుభపరిణామమన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ,కమిషనర్ ఏ. భానుప్రతాప్,ఏలూరు ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఏలూరులో 'సోలార్ సఖి' కార్యక్రమానికి శ్రీకారం




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

మహిళలను సౌర విద్యుత్ రంగంలో భాగస్వామ్యం చేసేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో "సోలార్ సఖి – నారీ శక్తి సోలార్ శక్తి అనుసంధాన్ అభియాన్" కార్యక్రమాన్ని చేపడుతోంది.ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల ఏర్పాటు,నిర్వహణ,గ్రిడ్ కనెక్షన్,మానిటరింగ్, భద్రతా అంశాలపై శిక్షణ, అవగాహన కల్పించనున్నారు.సౌర విద్యుత్ రంగంలో మహిళలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించి,ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.కేంద్ర నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, ఆసియా అభివృద్ధి బ్యాంకు ఆధ్వర్యంలో సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల నిర్వహణపై మహిళలకు శిక్షణ అందించేందుకు మార్గదర్శిని రూపొందించారు.మహిళలను సౌర విద్యుత్ రంగంలో భాగస్వాములను చేయడంతో పాటు, స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం,సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తరించడం కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

## వైఎస్సార్‌సీపీ గుర్తింపు కార్డుల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి గ్రామంలో పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టేలా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొలిశెట్టి నాగేశ్వరరావు, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, జడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసిబాబు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి గూడా విజయరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి యాళ్ల బాబురావు, కొమ్మిరెడ్డి పరశురామారావు, మాజీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, కొవ్వూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దమయంతి, మండల మహిళా అధ్యక్షురాలు పెండ్యాల మమత, మాజీ ఎంపీపీ కొమ్మిరెడ్డి వీర రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పిట్టా శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## మీర్జాపురం అభివృద్ధికి రూ.7 కోట్లు.. మరో రూ.50 లక్షల పనులకు హామీ

### మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో ఇప్పటివరకు సుమారు రూ.7 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, మరో రూ.50 లక్షలతో త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గ్రామంలో సుమారు రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మీర్జాపురం గ్రామంలో కూడా ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సుమారు రూ.7 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, గ్రామ అవసరాలకు అనుగుణంగా మరో రూ.50 లక్షలతో త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని మంత్రి విమర్శించారు. మీర్జాపురం గ్రామంలో సరైన రహదారులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మీర్జాపురంలో కోటికి పైగా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తవడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలపై మంత్రి మాట్లాడుతూ, పేద పిల్లల చదువుకు డబ్బు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అంతమందికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలు, పేద కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని మంత్రి పేర్కొన్నారు. పేద ప్రజలు నగరాలకు వెళ్లి వైద్యం చేయించుకునే సందర్భాల్లో ఈ పథకం ద్వారా ప్రయాణ సౌకర్యం ఉపయోగపడుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను మహిళలకు ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్నామని తెలిపారు. పేదలు ఆకలితో ఇబ్బందులు పడకుండా అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ, డీఎస్సీ విషయంలో ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని కించపరిచే విధంగా, రౌడీయిజాన్ని తలపించేలా ఇటీవల ధర్నా నిర్వహించారని విమర్శించారు. గతంలో గ్రామాల్లో మంచి చెడులను చూసే పెద్దలకు గౌరవం ఉండేదని, అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో రౌడీయిజాన్ని పెంచి పోషించిన వారే పెద్దమనుషులుగా చలామణి అయ్యారని అన్నారు.గత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రానికి పరిశ్రమలు రాలేదని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తద్వారా సుమారు 9 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రజలు దీనిని ఖండించాలని కోరారు.

త్వరలో అర్హులైన అందరికీ కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని, నెల రోజుల్లో అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రహదారుల అభివృద్ధితో గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యాపార, పారిశ్రామిక రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా వేగంగా ముందుకు సాగుతోంది

- పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత
- 1.22 కోట్లతో నిర్మించిన సీసీ రహదారుల ప్రారంభోత్సవానికి శ్రీకారం
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో మంగళవారం రూ.1.22 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామ ప్రజలు మంత్రి కొలుసు పార్థసారథి కి ఘనస్వాగతం పలికారు. గ్రామ ప్రజలను పేరుపేరునా పలకరించి గ్రామ సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి, మంత్రి కొలుసు పార్థసారథి గారికి నుదుటన కుంకుమ తిలకం దిద్దారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమగ్ర వికాసం, మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.గ్రామాల్లో ప్రజలు రవాణా, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన అంతర్గత రహదారులను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ ఎక్కడా రాజీపడకుండా పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పట్టణ, గ్రామ స్వరూపాలను మార్చే అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, దశలవారీగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలను మరింత విస్తృతం చేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి గారు తెలిపారు.గత ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేని గొడ్డలి పార్టీ నాయకులు అబద్ధాలు, అసత్యాలతో రౌడీలుగా, గుండాలుగా చలామణి అవుతున్నారని మంత్రి గారు అన్నారు. అటువంటి వారు రాజకీయాల్లో అవసరమా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో, నియోజకవర్గాల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలోనూ అప్పటి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఎన్నికల సమయంలో అన్ని వర్గాల ప్రజలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని, తరువాత వారి సమస్యలను గాలికి వదిలేశారని మంత్రి గారు అన్నారు. ప్రజల మధ్య తిరిగి సమస్యలను పరిష్కరించలేని వారు ఇప్పుడు అబద్ధాలు, అసత్యాలు, విష ప్రచారాలతో రాజకీయ మనుగడ కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు.ప్రజల తీర్పుతో తిరస్కరించబడిన వారు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి అహంకారంతో వ్యవహరిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకోవడం, అసత్య ప్రచారం చేయడం తప్ప ప్రజలకు చెప్పుకోదగ్గ పని వారి ఖాతాలో ఏమీలేదన్నారు. నూజివీడు అభివృద్ధి రథాన్ని ఎవరు అడ్డుకున్నా ఆగదని, ప్రజల ఆశయాలే తమ ప్రధాన అజెండా అని, అభివృద్ధే తమ లక్ష్యమ ని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

## విద్యార్థికి ఏరియా ఆసుపత్రిలో మూడు గంటల పాటు ఆపరేషన్

- చేతి నరాల తెగిపోవడంతో వెంటనే స్పందించిన వైద్యులు.
- పలువురు అభినందనలు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

చేతిలో నరాలన్నీ తెగిపోయి అపస్మారక స్థితిలో ఉన్న ఒక క్షతగాత్రునికి సకాలంలో ఆసుపత్రి వైద్య బృందం తెగిన నరాలన్నీ అతికించి యధాస్థితికి తీసుకొచ్చిన సంఘటన రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఈ మేరకు మంగళవారం రామచంద్రపురం వి ఎస్ ఎం డిగ్రీ కాలేజిలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న మణికంఠ అనే విద్యార్థి రామచంద్రపురం లోనే నివాసం ఉంటున్న ఆయువకుడు వాళ్ళ అమ్మమ్మ పై కోపంతో డైనింగ్ టేబుల్ను గట్టిగా గుద్దడంతో అతని కుడి చేతిలోని నరాలన్ని తెగిపోయాయి . దీంతో అతనికి అధిక రక్తం రక్తస్రావం జరిగడంతో వెంటనే స్థానిక ఏరియా హాస్పిటల్ తీసుకురావడంతో అప్పటికే అతను పరిస్థితి ప్రాణాపాయంలో ఉండటం గమనించిన ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్ వెంటనే స్పందించారు. దీంతో హుటా హుటిన డాక్టర్లు బృందం క్షతగాత్రుడు మణికంఠకు రక్తం ఎక్కించి అతని కుడి చేతికి నరాలు అతికించే ప్రయత్నంలో సుమారు మూడు గంటల సమయం పట్టిందని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్ తెలియజేశారు.దీంతో ఎట్టకేలకు క్షతగాత్రుని నరాలన్నీ యదాస్థితి తీసుకొచ్చి ఆపరేషన్ చేశారు. ఈ ఆపరేషన్ లో డాక్టర్ ఎస్. ప్రవీణ్, డాక్టర్ బి. కళ్యాణ్ బాబు ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ నర్స్ వీ రోజామణి ,వరలక్ష్మి థియేటర్ సిబ్బంది సహకరించారారని సూపర్డెంట్ ప్రవీణ్ పేర్కొన్నారు.

## అభివృద్ధి-సంక్షేమమే కూటమి ప్రభుత్వ అజెండా

- వరుస సమీక్షలతో నాయకుల్లో నూతనోత్సాహం నింపిన మంత్రి సుభాష్
- అభివృద్ధి విషయంలో రాజీ ప్రసక్తే లేదు.
- అధికారుల అలసత్వాన్ని ఉపేక్షించేది లేదు.
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని, విధుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ద్రాక్షారామంలోని కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో మంత్రి సుభాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.గత మూడు రోజులుగా గంగవరం, కాజులూరు,



రామచంద్రపురం మండలాల అధికారులతో వరుసగా సమీక్షలు నిర్వహించిన మంత్రి.. నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, పురోగతిలో ఉన్న పనులు, చేపట్టాల్సిన కొత్త పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. రామచంద్రపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే తన తక్షణ కర్తవ్యమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సత్యం మాట్లాడుతూ మంత్రి సుభాష్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెరిగిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను సువర్ణ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను ప్రజలకు వివరించేందుకు అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## పుష్కర యాత్రికులకు లోటులేని ఏర్పాట్లు చేయాలి

### – పుష్కర ప్రత్యేకాధికారి వీర రాఘవులు




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని పుష్కర యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని పుష్కర ప్రత్యేకాధికారి కిషోర్ కుమార్ ఆదేశించారు. తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలం పరిధిలో చేపట్టాల్సిన పనులు, అవసరమైన మౌలిక వసతులపై ప్రతి శాఖాధికారి పూర్తి వివరాలతో కూడిన 'యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని సూచించారు. ఘాట్లు, తాత్కాలిక బస్టాండ్ల వద్ద యాత్రికుల తిరిగే ప్రాంతాలను బట్టి గ్రామాల వారీగా అవసరమైన తాత్కాలిక టాయిలెట్స్, స్నానపు గదులు, స్వచ్ఛమైన మంచినీటి వసతుల అంచనాలు తక్షణమే రూపొందించాలన్నారు. పుష్కర ఘాట్ల నిర్మాణాలు వేగవంతం చేయడంతో పాటు ఘాట్ల వద్ద అవసరమైన భద్రతా లైటింగ్, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలి.పుష్కర విధుల నిమిత్తం వచ్చే వివిధ శాఖల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి, పుష్కరాల ప్రత్యేక అధికారి వీర రాఘవులు, తాళ్లపూడి డిప్యూటీ ఎంపీడీఓ అమ్మిరాజు మరియు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.